

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 40 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, మే. 26, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఉద్యోగం కాపాడేందుకు మాయల మరాఠీ..

# మంతనాలు..!?




12లో..




- సహ ఉద్యోగులు కలిస్తే తప్పులు ఒప్పులేనా ? - వరుస కథనాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మాంత్రికుడు..?
- జిల్లా నాయకులతో ఉన్నత స్థాయి అధికారులు కలిసిన వైనం - పాపం పండితే గాని సదరు ఉద్యోగపై వేటపడదా !
- కాపాడేందుకు ఉన్నతస్థాయి అధికారులు ఉన్నారంటూ ధీమానా..!?

## కర్ణాటకలో సైబర్ మోసం..

# ట్రంప్ పేరుతో భారీ స్కామ్..!



వాషింగ్టన్: సైబర్ నేరగాళ్లు టెక్నాలజీని వాడుకొని ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరుతో కర్ణాటక లో దాదాపు 150 మందిని నమ్మించి రూ.కోటికి పైగా దోచుకొన్నారు. సైబర్ మోసగాళ్ల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతున్నట్లు వీడియోలను సృష్టించారు. తాను ట్రంప్ పేరుతో యాప్‌ను రూపొందించానని, పెట్టుబడులు పెట్టాలని తద్వారా అధిక లాభాలు గడించవచ్చని అమెరికా అధ్యక్షుడు సూచిస్తున్నట్లు ఉన్న పలు వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దాంతో కర్ణాటకలోని తుమకూరు, బెంగళూరు, హవేరి ప్రాంతాలలోని దాదాపు 150 మంది ఆ వీడియోలను నమ్మి, అందులో ఉన్న ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి, యాప్‌లో పెట్టుబడులు పెట్టారు. వారికి నేరగాళ్లు యూఎస్ ప్రభుత్వానివే అని నమ్మించేలా ధ్రువీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. వారు పెట్టిన పెట్టుబడులకు లాభాలు వచ్చినట్లు కొద్ది నెలలపాటు చూపిస్తూ.. డబ్బు, ఇతర బహుమతులు అందించారు. కొద్ది రోజులకు యాప్ నిర్వాహకులు తమ కాల్స్‌కు సమాధానం ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. సైబర్ మోసగాళ్ల వలలో పడి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 మంది కోటి రూపాయలకు పైగా విలువైన డబ్బు పోగొట్టుకున్నట్లు గుర్తించామని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.



## మా తెలంగాణలో మీకు చేదు అనుభవం ఎదురైనందుకు

# చింతిస్తున్నాం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక : హైదరాబాద్ లో జరుగుతున్న ప్రపంచ సుందరి పోటీల్లో కంటెస్టెంట్‌లను వేశ్యల్లా చూస్తున్నారని, ఇది తనకు నచ్చలేదని, అందుకే పోటీల నుంచి తాను తప్పుకుంటు న్నానని మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ స్పందించారు. ఆమెకు చేదు అనుభవం ఎదురైనందుకు చింతి స్తున్నానని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొ న్నారు. 'మిస్ వరల్డ్ లాంటి అంతర్జాతీయ వేదిక లపై మహిళల పట్ల వివక్షాపూరిత ఆలోచనలు ఉన్న మెంటాలిటీని ఎదిరించడానికి చాలా ధైర్యం కావాలి. మిల్లా మ్యాగీ గారు మీరు ఒక బలమైన మహిళ. మా తెలంగాణలో మీరు ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కొన్నందుకు మేం చింతిస్తు న్నాం. తెలంగాణలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉంది. ఇక్కడ మహిళలను పూజిస్తాం, గౌరవిస్తాం వారి అభివృద్ధికి సమాన అవకాశాలను కల్పిస్తాం. రాణి రుద్రమ, చిట్యాల ఐలమ్మ వంటి గొప్ప నాయకులు మా తెలంగాణ మట్టిలో పుట్టిన వారే' అని కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో రాసు కొచ్చారు. అంతేగాక 'దురదృష్ట వశాత్తు మీరు ఎదుర్కొన్న ఈ చేదు అనుభవం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేదికాదు. బాధితురాలిని విమర్శిం చడం, ఆమెను తప్పుగా చూపిం చడాన్ని ఖండి స్తున్నా. అలాగే మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేస్తున్నా' అని కేటీఆర్ పేర్కొన్నారు.



## సీనియర్ జర్నలిస్టు మునీర్ మృతిపట్ల

# కేసీఆర్ సంతాపం

హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక : సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ జర్నలిస్టుల సంఘం నేత ఎండీ మునీర్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. సింగరేణి కార్మికుల నడుమ జీవిస్తూ, వారి సమస్యలను వెలుగులోకి తెస్తూ, నిబద్ధత కలిగిన పాత్రికేయుడిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ము నీర్ కృషి గొప్పదన్నారు. టీజేఎఫ్ నేతగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరాటంలో సింగరేణి ప్రాంత ప్రజా సంఘాలను, ఉద్యమ శక్తులను సమన్వయం చేయడంలో, వారిని చైతన్యపరచడంలో జర్నలిస్టుగా ఆయన సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. మునీర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




## ఢిల్లీలో భారీ వర్షాలకు

# కూలిన పోలీస్ స్టేషన్..

## ఎస్సై దుర్మరణం

ఢిల్లీభారీ వర్షాలకు ఢిల్లీ అతలాకుతలమైంది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఘజియాబాద్ లోని పోలీస్ స్టేషన్ కూలిపోయింది. శిథిలాల కింద చిక్కుకుని ఎస్సై దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఏసీపీ అంకుర్ విహార్ ఆఫీస్ లో వీరేంద్ర మిశ్రా(58) ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి భారీ వర్షం, పెనుగాలులకు స్టేషన్ పైకప్పు కుప్పకూలింది. వర్షం కారణంగా స్టేషన్ లోనే ఉండిపోయిన మిశ్రా ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. శిథిలాలు మీదపడడంతో తీవ్ర గాయాలపాలై మిశ్రా మరణించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఢిల్లీలో శనివారం రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5.30 వరకు 81.2 మిల్లీ మీటర్ల భారీ వర్షం కురిసింది. దీంతో మోతీ బాగ్, మింటో రోడ్, దీన్ దయాల్ ఉపాధ్యాయ్ మార్గ్, ఢిల్లీ కంటోన్మెంట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి.



- ఆ లేఖతో బీఆర్ఎస్‌కే నష్టం, బీజేపీకి లాభం అని విశ్లేషణ
- కేసీఆర్ వల్లే కేటీఆర్, హరీశ్, కవితకు గుర్తింపు అని స్పష్టీకరణ
- కవిత తన కొమ్మను తానే నరుక్కుంటోందని వ్యాఖ్యలు..

## కవిత లేఖ బీజేపీకి

# మేలు చేసేలా ఉంది

హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీ యాంశంగా మారింది. ఈ లేఖపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. కవిత చర్యలు సొంత పార్టీకి నష్టం చేకూర్చి, బీజేపీకి మేలు చేసేలా ఉన్నాయని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం కేసీఆర్ కుటుంబంలోని అంతర్గత కలహాలను సూచిస్తోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో తాజాగా మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కవిత లేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్ప టినుంచో బలంగా ఉందని, భవిష్యత్తులో కూడా అదే పటిష్టతతో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ మొదటి స్థానంలో, బీఆర్ఎస్ రెండో స్థానంలో,బీజేపీ మూడో స్థానంలో ఉన్నాయని విశ్లేషించారు. కమ్యూనిస్టు పార్టీలు ఉన్నప్పటికీ, అధికారంలోకి వచ్చేంత బలం వాటికి లేదని అభిప్రాయపడ్డారు. "కవిత లేఖ ద్వారా నష్టం జరుగుతుందనేది వారి కుటుంబ వ్యక్తిగత అంశం. ఈ లేఖతో కేసీఆర్ కుటుంబంలో విభేదాలున్నాయనే భావన ఆ పార్టీ శ్రేణుల్లో కలుగుతుంది. దీనివల్ల బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ వైపు చూసే ప్రమాదం ఉంది" అని జగ్గారెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, హరీశ్ రావు, కవిత నాయకులుగా గుర్తింపు పొందారని, కేసీఆర్ వల్లే బీఆర్ఎస్‌కు ఉనికి ఉందని ఆయన గుర్తుచేశారు. కవిత తీరు ను తప్పుబడుతూ, "తండ్రిని దేవుడు అంటూనే, ఆయన్ను రాజకీయంగా సమాధి చేసేలా కవిత వ్యవహారం ఉంది. ఇది తన కొమ్మను తానే నరుక్కున్నట్లుగా ఉంది. కవిత డిప్రెషన్‌లో ఉండి ఈ లేఖ విడుదల చేశారేమో అనిపిస్తోంది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఉనికిని దెబ్బతీస్తూ, బీజేపీని పెంచి పోషించేలా ఆ పార్టీ నేతల వ్యవహారశైలి ఉందని విమర్శించారు. అవి పార్టీ మనుగడను దెబ్బతీస్తాయన్న నిజాన్ని గ్రహించాలని హితవు పలికారు. తెలంగాణలో నాయకత్వం లేని బీజేపీకి బీఆర్ఎస్ నేతలే పరోక్షంగా బలాన్ని చేకూరుస్తున్నారనిజగ్గారెడ్డి ఆరోపించారు. "కేసీఆర్ లోతైన ఆలోచనాపరుడు. బహుశా తనపిల్లలు దారి తప్పుతున్నారని ఆయన భావిస్తున్నట్లుంది. తండ్రి గురించి కవితకు పూర్తి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. సాధారణంగా కుటుంబానికి కొడుకే వారసుడవుతాడు, కొడుకు లేని పక్షంలో కూతురు వారసురాలు అవుతుంది" అని వ్యాఖ్యానించారు.



## తెలంగాణ ఈసెట్ ఫలితాలు

# విడుదల

## - టీజీ ఈసెట్ ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి

హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక: తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో టీజీ ఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలక్రిష్ణరెడ్డి విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతుగంటి కార్తిక్, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఫార్మసీలో ఐలి చందన, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కట్లే రేవతి, బీఎస్సీ మ్యాథ్స్‌లో సంతోష్ కుమార్,మెటలర్జికల్ ఇంజినీరిం గ్‌లో తోట సుబ్రహ్మణ్యం, కెమికల్ ఇంజినీరింగ్‌లో లెంక తేజ సాయి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మైనింగ్ ఇంజినీరింగ్‌లో కుర్మ అక్షయ మొదటి ర్యాంకు సాధించారు.



## తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో

# భారీ వర్షాలు..!

హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక : గత నాలుగైదు రోజుల నుంచి తెలం గాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నా యి. అకాల వర్షాలతో అన్నదాతలు ఆగమవుతున్నారు. వరి ధాన్యం తడిసి ముద్దైపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చ రించింది. ఈ నెల 26న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## షర్మిల, కవితలను కాంగ్రెస్ పావులుగా

# వాడుకుంటోంది

## కేసీఆర్, వైఎస్ఆర్ కుటుంబాలపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు



హైదరాబాద్, మే,25, తెలంగాణ పత్రిక : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబాలపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆయా కుటుంబాల పెద్దలు అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా ఆస్తులు సంపాదించుకున్నారని, ఇప్పుడు అధికారం కోల్పోవడంతో ఆస్తులు, పదవుల పంపకాల్లో తేడాలు రావడంతో కుటుంబాల్లో వివాదాలు తలెత్తాయని ఆయన ఆరోపించారు. ఈ వివాదాల కారణంగానే ఆ కుటుంబ సభ్యులు ఇప్పుడు రోడ్డున పడుతున్నారని విమర్శించారు.డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "ఒకప్పుడు అన్నల కోసం, వదినల కోసం బాణాలుగా మారిన చెల్లెళ్లు, ఇప్పుడు అధికారం, ఆస్తుల కోసం అన్నల మీదే బాణాలు గురిపెట్టే పరిస్థితి వచ్చింది. ప్రజల అవసరాల కంటే తమ కుటుంబ అవసరాలు, వారసత్వమే ముఖ్యమన్నట్లుగా ఈ రెండు కుటుంబాలు తెలుగు రాష్ట్రాల్లో వ్యవహరిస్తున్నాయి. నిన్న వైఎస్ఆర్ కుటుంబం, నేడు కేసీఆర్ కుటుంబం వీధుల్లో పడి రచ్చకెక్కుతున్నాయి" అని వ్యాఖ్యానించారు.

# భూపాలపల్లిలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**- పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..- హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలల్లో సాగిన పాదయాత్ర..- భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే..**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,25(తెలంగాణ పత్రిక): భూపాలపల్లి మున్సిపాలిటీలోని 20, 21, 22 వార్డులు హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న నాయకులతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్



షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. అదేవిధంగా, హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీపూర్ కాలనీలల్లో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ ఏఈ మానస కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ పాలన ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్


డోర్నకల్ మే25(తెలంగాణ పత్రిక ) నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మహబూబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో ఐదు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు అరుణ ప్రతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన ప్రారంభమైన సభకు సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సౌరభామ అధికారాన్ని నియంతృతంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉధృత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసింజమును అడ్డం పెట్టుకొని ఎన్నికలు, పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. పాకిస్తాన్. యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన , చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ చెప్పినంకనే మోడీ యుద్ధం ఆపారన్నారు . 370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు. పహేల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూత కూస్తున్న నరేంద్ర మోడీ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న కార్పొరేట్ మీడియా ఎక్కడ కూడా ప్రచారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార సాధనాలను తన గుప్పెట్లో పెట్టుకొని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు,



ఈ దేశ హెూం శాఖామంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడి దారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు, ఆర్ గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షోమంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని, ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా సాదుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితువు పలికారు. ఇంకా ఈ సభలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గుణగంటి రాజన్న, అలవాల వీరయ్య, ఆకుల రాజు,కుంట ఉపేందర్, మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, దొంతు మమత, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అంతా మాఇష్టం...

**- అభివృద్ధి కి అడ్డుగా మారిన అనువంశిక ధర్మకర్తలు - మేము చెప్పిందే వేదం -అనువంశిక ధర్మకర్తల తీరుతో ఆగమాగం-ముక్కూరి దేవాలయల అభివృద్ధి కి అనువంశిక సోదరుల సహకారం -అనువంశిక ధర్మకర్తలను తొలగించాలి:స్వామి వారి భక్తుల డిమాండ్**





మఠంపల్లి, మే 25(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రము లో ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం అనువంశిక ధర్మ కర్తల వల్ల అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని స్వామి వారి భక్తులు ఆరోపించారు.గురువారం పలువురు భక్తులు మాట్లాడుతూ నరసింహస్వామి మాలదారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో దేవాలయపాలకవర్గం పూర్తిగా విఫలం ఐనదని అన్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులను ముక్కూరి నరసింహ వారి దేవాలయానికి వెళ్లాలని భక్తులసూచిస్తున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా స్వామి వారి సన్నిధిలో ఉన్న అన్నదాన సత్రాలలో ఆయా కులాలకు చెందిన స్వామి వార్ల ప్రతిమలు ఉండడంతో భక్తులు కానుకలు కూడా అక్కడే వేస్తున్నారనివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెన్నై కి చెందిన ముక్కురి దేవాలయం వారితో అనువంశిక ధర్మకర్తలు కుమ్మక్కు అయ్యారానే అనుమానాలు స్వామి వారి భక్తులు వెలిబుచ్చుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి అనువంశిక ధర్మకర్తలను తొలగించి కొత్త పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని స్వామి భక్తులు కోరుతున్నారు.

# అక్రమ ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

**-మొగుళ్ళపల్లి తహసిల్దార్ జాలీ సునీత రెడ్డి -అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న రెవెన్యూ అధికారులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి , మే,25 (తెలంగాణ పత్రిక): ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మొగుళ్లపల్లి తహసీల్దార్ జాలీ సునీత రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో మండలంలోని వేములపల్లి గ్రామ శివారులో గల పెద్దవాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను తహసిల్దార్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ బి చంద్రకాంత్, చైన్ మెన్ నెల్లి రాజులు పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్ ను విచారించగా..నడికూడ మండలంలోని వరికోల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సాంబశివరావుకు చెందిన ట్రాక్టర్ అని తెలిపాడన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సునీత రెడ్డి మాట్లాడారు. మొగుళ్లపల్లి మండలం చుట్టూ ఉన్న వాగుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పేరుతో..మండలంలోని కొందరు వ్యక్తులు ఇసుకను డంపు చేసి..రాత్రిపూట



పట్టణాలకు తరలిస్తూ..సొమ్ము చేసుకుంటున్నారని, ముఖ్యంగా మొగుళ్ళపల్లి, వేములపల్లి, కొర్కిశాల, పోతుగల్లు, బద్దంపల్లి, బంగ్లాపల్లి, గుడిపహాడ్ సమీప గ్రామాల వాగుల నుండి రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అక్రమంగా ఇసుకను తరలించే వ్యక్తులపై నిఘా పెట్టామని తహసిల్దార్ తెలిపారు.

## దేశ సంపదను బడా బాబులకు
# దోచిపెట్టడమే మోడీ సర్కార్ లక్ష్యం

### బికే ఏంయు రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య



సదాశివపేట, మే 25, (తెలంగాణ పత్రిక ) మోడీ సర్కార్ పాలనలో దేశంలో సంక్లిష్ట పరిస్థితి నెలకొందని మావోయిస్టుల పేరుతో గిరిజనుల ప్రాణాలను చూస్తున్నారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య అన్నారు. ఆదివారం సదాశివపేట లో భారతీయ ఖేత్ ఐజూర్ యూనియన్ సంగారెడ్డి జిల్లా నాలుగో సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు జిల్లా కార్యదర్శి తాజుద్దీన్ అధ్యక్షతన జరిగింది జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బికేఎంయు రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య మాట్లాడుతూ మావోయిస్టు లు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మోడీ సర్కార్ ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు.బిజెపి ప్రభుత్వ పెద్దలు రాజ్యాంగ భద్రతకు కోసం మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు . పేద ప్రజలను కార్మికులను కూలీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేసేయాని, పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ద్వాజమేత్తారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ మోడీ సర్కార్ కార్పొరేట్ సంస్థలకు అంటగడుతో దేశాన్ని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ దేశంగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు . పేద ప్రజలను కూలీలను గాలికి వదిలేసిన మోడీ సర్కార్ పెత్తందారులకు, బడా బాబులకు రెడ్ కార్పెట్ వేస్తుందని విమర్శించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శంకరప్ప, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్, పాడి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, బుజమ్మ, పాండు, ముస్తఫా, రమేష్, అనుసుజా, సాధిక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయాన్ని శ్లాఘిస్తూ ఇచ్చోడ లో తిరంగా యాత్ర

## దేశ రక్షాణ ప్రతి భారతీయుని బాధ్యత... ఎంపిపి గోడం నగేష్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 25 :–బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండల కేంద్రంలో...బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కదం బాబా రావు పటేల్ ఆధ్వర్యంలో....ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా... తిరంగా ర్యాలీ నిర్వహించారు..మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ సాయి ఆలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు నినాదాలు చేస్తూ పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.. ఎంపీ గొడం నగేష్ మాట్లాడుతూ...మన అఖండ భారతావని పై దుచర్యకు పాల్పడిన పాకిస్థాన్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో... 3 రోజులలోనే కాళ్ళ బేరానికి వచ్చేలా చేయడం జరిగింది.. ఎల్లవేళలాదేశం పై దృష్టి పెట్టే తీవ్రవాదులను అరికట్టే భాధ్యత ప్రతి భారతీయుని పై ఉందని ఈ సందర్భంగా అన్నారు...ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్, ఉపాధ్యక్షులు గుమ్మడి భీమ్ రెడ్డి, మాధవరావు ఆప్టే, బిజెపి రాష్ట్ర నాయకుడు ముస్తాపూరి అశోక్,



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదే మానాజి,జిల్లా కార్యదర్శి కొల్లూరు చంద్రశేఖర్,బీజేపీ జిల్లా మహిళా నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుదాం

### సిపిఐ శ్రేణులకు గన్నా చంద్రశేఖర్ పిలుపు





మఠంపల్లి, మే25(తెలంగాణ పత్రిక):సమ సమాజ నిర్మాణమైన లక్ష్యంగా ముందుకు కొనసాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు ఆదివారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల సిపిఐ మహాసభ వర్ధాపురం గ్రామంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడుతూ స్వార్థం లేని నూతన సమాజాన్ని నిర్మించాలని, అన్నార్తుల ఆక్రందనలు లేని దోపిడీ లేని నవసమాజ నిర్మాణం చేపట్టాలని రైతన్నకి గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని, నిరుద్యోగ యువత భృతి కొరకు ఉద్యమించాలని ముఖ్యంగా హరిజన,గిరిజన, ముస్లిం మైనార్టీ హక్కులకై ప్రతి కార్యకర్త ఉద్యమించాలని ఆయన కోరారు. మండలంలో గత నాలుగు దశాబ్దాలుగా తిష్ట వేసుకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారం కొరకు పాలకులు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని కొత్త పెన్షన్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సందర్భంగా ప్రజాపాలనలో అనేక దరఖాస్తులు తీసుకున్నారని వాటి పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని మఠంపల్లి మండలంలో ఉన్న పోడు భూముల రైతులకు పట్టాలిచ్చివారికి కూడా రైతు భరోసా అందించాలని అలాగే చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేస్తామని, మండల వ్యాప్తంగా ని పిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని, భవిష్యత్తులో కూడా కార్మిక హక్కుల కై రైతన్నల హక్కులకై విద్యార్థి యువజన హక్కులకై ఆయా వర్గ ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని ముఖ్యంగా జనాభాలో 56% బీసీల హక్కుల సాధనకై, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో సమాన వాటాకై ఉద్యమిస్తామని ఆయన తెలిపారు మహాసభకు అమరారపు మట్టయ్య అధ్యక్షత వహించారు. మహాసభలో మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,వల్లపు దాసు రామయ్య,జలాలుద్దీన్,ఆలీబాబా,చలువాది సుబ్బారావు, అమరారపు వెంకటయ్య,చిన్నజాను, జానీ భాష,అమరారపు పెద్ద సైదులు, మీరావలి, సతీష్,సైదా , బూర రామకృష్ణ పాల్గొన్నారు.

# టీజేఎఫ్ 25 వ వసంతాల సంబుర రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కోదాడ:మే 25 ( తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కీలక పాత్ర పోషించిందని టియుడబ్ల్యూజె 143 జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ రావు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు పేర్కొన్నారు ఆదివారం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 31న హైదరాబాదులో నిర్వహించనున్న టీజేఎఫ్ 25వ రజితోత్సవ సంబురం వేడుకలను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పోస్టర్ విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం బలహీనమైన ప్రతి సందర్భంలోనూ టీజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సజీవంగా ఉంచేందుకు సముచిత పాత్ర పోషించింది అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత టీజేఎఫ్ కు దక్కుతుందన్నారు. రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంక వెంకటరత్నం, యూనియన్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపాటి సురేష్ ,రూరల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జూలూరి వీరభద్రం అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, తునగర్ సైదులు, వేజెండ్ల శివనాగు, శివదాసు శ్రీహరి, నాయిని మల్లయ్య, ఆలూరి చరణ్, నేలమరి శ్రీకాంత్, చలిగంటి రంగా, శ్రీరామ్ రవికుమార్ ,గంగిరెడ్డి అశోక్ రెడ్డి, గడ్డం అంజి అమరబోయిన వీరబాబు ఉన్నారు.

# సంపాదకీయం

## జనాభా పెరుగుదలతో వనరుల కొరత..!

జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణఅన్నది ఉండరాదు. దీనికి తోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రా ష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగా మారింది. నిరుద్యోగం పెరిగుతోంది. వనరు లు రోజురోజుకూ హరించుకుపోతున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యన మితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోం ది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారం దరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభా ను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదన డం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా.. శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది. ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టంవాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌ భాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠినచర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

## పేద ప్రజలకు అన్యాయం జరుగుతుంటే

# ఊరుకునేది లేదు బండి రమేష్

### పాల్గొన్న టిపిసిసి సెక్రటరీ దండుగుల యాదగిరి





సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే25 తెలంగాణ పత్రిక :హైడ్రా చేపట్టే చెరువులు,కుంటలు, నాళాల పరిరక్షణ ఫలితాలు భవిష్యత్తరాలకు తప్పకుండా ఉపయోగపడతాయని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ అన్నారు.ప్రభుత్వం చేపట్టే ఏ పథకమైనా పేదవాడికి లబ్ధి చేకూరేలా ఉంటుందన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆదివారం రోజున కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి 119డివిజన్లో కట్ట మైసమ్మ నగర్,అంజయ్య నగర్ తదితర ప్రాంతాల్లో బండి రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగాపర్యటించారు.ఇక్కడి బోయన్ చెరువు కట్ట సుందరీకరణ పనులు జరుగుతున్నాయి.సుందరీకరణ కు మేము వ్యతిరేకం కాదు,అయితే ఈ పేరుతో స్థానికులకు రహదారి లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు బండి రమేష్ కి మొరపెట్టుకున్నారు.దీంతో ఆయన ఇక్కడ పాదయాత్ర నిర్వహించారు. ఇక్కడ జరుగుతున్న చెరువు కట్ట అభివృద్ధి పనులను పరిశీలించారు.దీనిపై అక్కడే సంబంధిత ఉన్నత అధికారులతో బండి రమేష్ ఫోన్లో మాట్లాడారు.చెరువు కట్ట సుందరీకరణ పనులను పూర్తిగా స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఎప్పటి నుంచో రహదారిగా ఉపయోగిస్తున్న ప్రాంతాన్ని మూసివేయవద్దని అలా చేయడంవల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అధికారులకు తెలియ చెప్పారు.ఈ సందర్భంగా బండి రమేష్ పత్రికా విలేకర్లుతో మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ సమయంలో మేము ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమే అని బండి రమేష్ అన్నారు.అభివృద్ధి పనులు జరిగేటప్పుడు పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించబోదన్నారు.హైడ్రా తీసుకుంటున్న చర్యల వల్ల నిజంగా పేదవారికి ఎలాంటి నష్టం జరగ లేదన్నారు.రాజధాని నగరంలో చెరువులు, కుంటలు,నాలాల పరిరక్షణ ధ్యేయంగా హైడ్రా పనిచేస్తుందని దీని ఫలితాలు భవిష్యత్తులో తెలిసి వస్తాయన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు,దీనితో పాటు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలాల్లో ముందుగానే పూడికతీత పనులు చేపట్టి,వరద నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు బండి రమేష్ సూచించారు.నియోజకవర్గ ప్రజలకు తను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసు కువస్తే పరిష్కరిస్తామని బండి రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టిపిసిసి సెక్రటరీ దండగుల యాదగిరి,119 డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ యాదవ్, లక్ష్మయ్య, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు నల్లోల రాజేందర్,అస్లాం,కనకరాజు యాదవ్,మక్కల సత్యనారాయణ,షహేన్షా, అంజద్, ఆనంద్,మురళి గౌడ్,అశోక్,గౌస్, అక్రమ్,అంజి,సందీప్,అంకమ్మరావు, రాములు,రమేష్,గోపాల్,స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలల్లోని సబ్ డీలార్లు నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే...పీడీ యాక్ట్ నమోదు చేయాలి

### రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 25 :– ఇచ్చోడ మండల కేంద్రంలో రైతులతో కలిసి మారుమూల గ్రామాలల్లో అమాయక రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలు అంటగట్టిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటన చేయడం జరిగింది. సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయం రంగాన్ని ప్రోత్సహించకుండా, మండల కేంద్రాలల్లోని మార్కెటింగ్ చేస్తున్నా గ్రామీణ ప్రాంతంలో ఉన్న సబ్ డీలార్లు కలిసి రైతులకి అప్పురూపేణా కొంత వరకు ఆర్థిక సహాయం చేస్తు చాటు మాటున మారుమూల గ్రామీణ అమాయక రైతులను ఆసరాగా చేసుకొని నకిలీ పత్తి విత్తనాలు అంటగడుతున్న దృశ్యాలు జిల్లాలో ఒక్కొక్కరిగా ఉన్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలల్లోని సబ్ డీలార్లపైనా నిఘ పెట్టవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రదానంగా వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్లో విచ్చాల విడిగా అమ్ముడు అవుతున్నాయని ఆయన అన్నారు. నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నా వారిపై నిఘాపెట్టి విజిలెన్స్ అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారుల పర్యవేక్షన లోపం కనిపిస్తుందని, ఇక నుండి నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ ని నమోదు చేసి, మిగితావారు అమ్మకుండా చూడవలసిన అవసరం ఉందని అయన అన్నారు. ఇందులో పాల్గొన్న రైతులు అనిల్, మోహన్, మాణిక్ రావ్ ఎస్.కె సలీమ్, తదితరులు ఉన్నారు.

## కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో భక్తుల పూజలు



రెబ్బెన మే 25 కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి దేవస్థానంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న అనంతరం మేకలు, కోళ్లు కోసుకొని సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.ప్రతి ఆదివారం ఆలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం

## శ్రీ తిరుమల హాస్పిటల్

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింతరాలు మృతి


**- తల్లి ఉగ్గిపాలు కూడా నోచుకోని పసికందు -వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి ప్రేమకు దూరమైన ఇద్దరు చిన్నారులు -**



కోదాడ : మే 25 ( తెలంగాణ పత్రిక ):వైద్యుల నిర్లక్ష్యం వల్ల బాలింతరాలు మృతి చెందిన ఘటన శనివారం కోదాడ పట్టణంలోని శ్రీ తిరుమల హాస్పిటల్ లో చోటు చేసుకుంది. కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ కుమార్తె అయిన హిమబిందు (31) అత్తగారిల్లు నల్గొండ అయిన ఆమెకు మొదటి సంతానంలో ఒక కుమారుడు ఉన్నాడు. పురిటి నొప్పులతో రెండవ డెలివరీ కొరకు తల్లిదండ్రుల స్వగ్రామమైన కోదాడలో శ్రీ తిరుమల హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా మొదటి సంతానం నార్మల్ డెలివరీ అవ్వడంతో రెండవ డెలివరీ నార్మల్ చెయ్యాలనే వైద్యుల ప్రయత్నంలో హిమబిందు మగ బిడ్డకు జన్మనివ్వగా నార్మల్ డెలివరీ చేయడం వల్ల వైద్యుల నిర్లక్ష్యంతో వైద్యం వికటించి మహిళ బాలింతరాలు మృతి చెందినదని స్థానికులు తెలిపారు.

## దళితులకు ఎన్నికల ముందు

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి' కెవిపిఎస్'




సంగారెడ్డి మే 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... ప్రభుత్వం ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కేవలం కిషన్ భవన్లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు సమావేశంలో ప్రతి ఆదివారం సమావేశమైన మేం మాట్లాడిన స్పందించని ప్రభుత్వానికి ఎలాంటి హామీలపై స్పష్టత లేదని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు అన్ని జరగకుండా అడ్డుపడుతున్నటువంటి ప్రభుత్వాన్ని గద్దరించాలని ఆయన కోరారు. దళితులపై దాడులు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని జిల్లాలో కొన్ని కొన్ని ఊర్లలో మేము స్వయంగా వెళ్లి దాడి జరిగిన వారి దళితులను కూడా పరామర్శించడం జరిగింది కాబట్టి ఈ సమావేశంలో ఇచ్చిన హామీలను మర్చిపోవడం సరికాదని ఆయన ఆరోపించారు. మీటింగ్లు పెట్టి చెప్పడం కాకుండా ఇచ్చినటువంటి హామీలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అశోక్ నాయకులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన వేములవాడ పట్టణ బిజెపి నేతలు



వేములవాడ, మే,25, తెలంగాణ పత్రిక :వేములవాడ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో 122వ మన్ కీ బాత్ ప్రోగ్రాం లో పాల్గొని మోడీ ప్రసంగం వింటున్న పట్టణ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై యువత కూడా పెద్ద ఎత్తున పాల్గొని తిరంగా యాత్రలు నిర్వహించడం శుభసూచకంగా మాట్లాడుతూ స్వయం శాఖ సంఘాలు మరియు చేతివృత్తులను ప్రోత్సహించడం గురించి అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేస్తూ వ్యవసాయ వినియోగంలో డ్రోన్లను ఉపయోగించడం సమర్థిస్తూ సంగారెడ్డి మహిళలు వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించడం కొనియాడారు అలాగే యోగా దినోత్సవం భారత ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ , రేగుల శ్రీకాంత్, అన్నం నరసయ్య, బిజెపి సీనియర్ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి 5116 రూ అందజేసిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ రాజకుమార్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,25): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా 5116 రూపాయలు విరాళాన్ని నేరెళ్ల రాజకుమార్,తండ్రి పోచయ్య,తడగొండ విలేజ్ పోలీస్ ఆఫీసర్, అందజేశారు.ఈ సందర్భంగా తడగొండ గ్రామస్తులు నేరెళ్ల రాజకుమార్, (విలేజ్ పోలీస్ ఆఫీసర్) కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లవేళలా ఉండాలని గ్రామస్థులు కోరుకున్నారు

## 17 సంవత్సరాలతర్వాత కలిసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 25):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో కలిసి చదువుకున్న విద్యార్థులు 17 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత 2007– 2008 బ్యాచ్ 54 మంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ బోయినిపల్లి లో ఘనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల యొక్క ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ కరస్పాండెంట్ బిల్ల ఆనందం, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు యాద అంజయ్య, తెలుగు భాషా ఉపాధ్యాయులు బిల్ల చంద్రమౌళి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీపతి కృష్ణ హరి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు దూస సంతోష్, స్వర్గం రాంప్రసాద్, ఉపాధ్యాయులు మరియు 2007– 08 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడమే గోపా లక్ష్యం

**-గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్-**

**10, ఇంటర్ విద్యలో రాణించిన నిరుపేద గౌడ విద్యార్థులకు జూన్ 1న పురస్కారాలు**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,26 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10, ఇంటర్ విద్యలో రాణించిన నిరుపేద గౌడ విద్యార్థులను సమాజ సేవకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా..వారిని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టేందుకు గోపా కృషి చేస్తుందని హన్మకొండ గోపా జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన హన్మకొండలోని హంటర్ రోడ్డులో గల గౌడ హాస్టల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఆశయాలతో..కష్టపడి చదువుకుంటూ..10, ఇంటర్ విద్యలో రాణించి..ఆర్థిక స్తోమత లేక..పై చదువులను చదువుకోవడానికి ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న నిరుపేద గౌడ విద్యార్థులను గుర్తించి..10వ తరగతిలో 600 మార్కులకు గాను 550 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 950 పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను గుర్తించి జూన్ 1న గౌడ హాస్టల్ లో నిర్వహించే గోపా పురస్కారాలలో..వారికి నగదు బహుమతితో పాటు శాలువాలను కప్పి.. మెమొంటోను అందజేసి..విద్యార్థుల పై చదువులను ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని విద్యార్థుల చదువుల కోసం గోపా నిరంతరం కృషి చేస్తుందన్నారు.









## ప్రభుత్వం ఏర్పాటుతోనే అవినీతిపై ఉక్కుపాదం..

# కొద్దిపాటి స్థలంలో బహుళ అంతస్తులు ఎలా??

**- చోద్యం చూస్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు సిబ్బంది చర్యలుహా తీసుకోరు..- కోర్ట్ ఆర్డర్ రావాలంటూ కాలం వెళ్లదీస్తు అక్రమ నిర్మాణలకు పరోక్షంగా సహకరిస్తున్నారూ..- కచ్చితంగా జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, అధికారుల నిర్లక్ష్యం వల్లే..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మే 25, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ఏర్పాటుతోనే అవినీతిపై ఉక్కుపాదం మోపుతామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలనుహా కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులు తుంగలో తొక్కేస్తున్నారు శేరిలింగంపల్లి జోనల్ లోని జంట సర్కిళ్లయిన శేరిలింగంపల్లి సర్కిల్ 20 చందనగర్ సర్కిల్ 21 లల్లో వెలుస్తున్న నిబంధనలకు విరుద్ధంగాహా అనుమతులు ఒకలా తీసుకొని మరోలా నిర్మిస్తున్న నిర్మాణాల తో పాటుహా భారీ భారీ అక్రమ నిర్మాణాలే దానికి నిదర్శనం మరోవైపు అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గాహా శేరిలింగంపల్లి జోనల్ లోని జంట సర్కిళ్లు మారిపోయాయిహా ఇక్కడ వెలిసే బహుళ అంతస్తులతో పాటు అక్రమ నిర్మాణాలు సైతం అదే స్థాయిలో కొనసాగుతున్నాయి స్టిల్ ప్లస్ 2 లేదా 3 కు అనుమతులు తీసుకొని నిర్మాణాలు మాత్రం 6 నుండి 7 అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు జిహెచ్ఎంసి ఇచ్చే పర్మిషన్ కు కట్టే కట్టడానికి ఎక్కడ సంబంధం ఉండదు అయినా కూడా ఇబ్బడి ముబ్బడిగానే అక్రమ నిర్మాణ భవనాలు వెలుస్తూనే ఉంటాయి కొద్దిపాటి స్థలంలో బహుళ అంతస్తుల ఎలా నిర్మించాలి అనేది శేరిలింగంపల్లి జోనల్ లో నిర్మిస్తున్న నిర్మాణాలను చూస్తే ఇట్టే అర్థం అవుతుంది ఇంత జరుగుతున్న జంట సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులు సిబ్బంది చర్యలుహా తీసుకోరు అదిగో నోటీసులు ఇచ్చాంహా ఇదిగో కోర్ట్ ఆర్డర్ రావాలంటూ కాలం వెళ్లదీస్తు అక్రమ నిర్మాణలకు పరోక్షంగా సహకరిస్తున్నారని అంటున్నారు వాస్తవం లో మాత్రం ఎక్కడ చిత్తా శుద్ధితోహా పని చేస్తున్న దాఖలాలు మచ్చుకైనా కనిపిస్తలేవు ఆధారాలు చూపించిన అవేమి పట్టించుకోకుండా తమ సర్కిళ్లలో ఏం జరిగినా ఉలుకూ పలుకులు ఏమీ ఉండవు కింది స్థాయి అధికారులనుండి మొదలు ఉన్నతస్థాయి అధికారులవరకు ఇదే తంతుహా జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు పనితీరుపైహా రోజుకో ఆరోపణ వస్తున్నా పూటకో పత్రికలో వార్తలు వస్తున్నహా అయితే ఏంటి అంటున్నారే తప్ప ఎక్కడ కూడా ఎలాంటి చర్యలకు ఉపక్రమించరుహా అయితే శేరిలింగంపల్లి సర్కిల్ 20 విషయానికి వస్తేహా ప్రతి కాలనీల్లో చాలావరకు పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి అందులో చాలావాటికి అనుమతులు లేవనే చెప్పాలి నిర్మాణానికి అనుమతులకోసం దరఖాస్తు చేసుకున్న దానికి నిర్మిస్తున్న కట్టడానికి ఎక్కడ పొంతన ఉండదు స్టిల్ ప్లస్ రెండు లేదా మూడు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఉంటే కట్టడాలు మాత్రం ఐదు ఆరు లేదంటే ఏకంగా ఏడు అంతస్తులు దాటుతున్న కూడా ఇదేమని అడగరు ఎవరైనా సదరు అక్రమ నిర్మాణలపై ఆధారాలతో సహా పిర్యాదులు చేస్తే నోటీసులు ఇచ్చి కుల్చాల్సిన అధికారులు అదే పిర్యాదు ను చూపించి అధికారులే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నరన్న ఆరోపణలు ఉన్నాయి ఒక వైపు అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదంటూనే అధికారులు అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారు సర్కిల్ 20 పరిధి శ్రీరామ్ నగర్ ఏ,బి,సి బ్లాకుల్లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అడిగే నాథుడే లేరన్నట్లు రెచ్చిపోతున్న అక్రమనీర్మాణదారులు ఇంతకు తెగించారో నిర్మాణాలను చూస్తే ఇట్టే అర్థం అయిపోతుంది ఇంకో వైపు చందానగర్ సర్కిల్ 21 పరిధిలోని మియాపూర్ సర్వే నంబర్ 44,100,101 తోపాటు మాదాపూర్ డివిజన్ చందనాయక్ తండా,సర్వే ఆఫ్ ఇండియా కాలనీ సొసైటీ,అయ్యప్ప సొసైటీ ,అగర్వాల్ లే అవుట్,ఖానమేట్ లల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దంటూ కోర్టు ఆదేశాలు ఉన్నకూడా అక్రమ నిర్మాణాలు కోనసాగుతుంటే వీటిని అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని తెలుస్తుంది అయితే ఇక్కడ కింది స్థాయి సిబ్బంది ఉన్నత అధికారులు అక్రమధారులనుండి ముడుపులు పుచ్చుకోవడం లో ఒకరికి ఒకరు గట్టిగానే పోటీపడుతున్నారన్న విమర్శలుహా వినిపిస్తున్నాయి అక్రమ నిర్మాణాలపై తరచుగా పిర్యాదులు వచ్చిన నేపథ్యం లో ఈమధ్య కాలంలో కొందరు బిల్డర్లకు ఇంటి యజమానులకు నోటీసులు జారీచేసిన చందానగర్ సర్కిల్ 21, కానీ ఇప్పటికీ ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు అయ్యప్ప సొసైటీలోని ప్లాట్ నంబర్ 1063 మరియు 1064 ఓ బడా బిల్డర్ కు సంబంధించిన నిర్మాణానికి ఫైనల్ నోటీసులు జారీచేశారుహా అక్కడనుండి ఎలాంటి ఎలాంటి సమాధానం రాకున్నా మిన్నకుండి పోయారంటే ఏ స్థాయిలో అధికారుల మెనేజ్ కొనసాగుతుందో ఇట్టే అర్థం అవుతోంది అంటూ స్థానికులు జిహెచ్ఎంసి అధికారులపై బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారుహా మరి ప్రస్తుతం ఓ ఐఏఎస్ అధికారి హేమంత్ సహదేవ్ భోరా?డే శేరి లింగంపల్లి జోనల్ కమీషనర్ గా రావడం తోహా ఈ అక్రమ నిర్మాణాల పరిస్థి తులు ఏ విధంగా కొనసాగుతాయో వేచి చూడాల్సిందే అంటున్న స్థానిక శేరిలింగంపల్లి ప్రజలు.

అంతేకాకుండా గత మూడు వారాల క్రితం జాతీయ రహదారి 65,కి కేవలం 20 మీటర్ల దూరంలో ఉన్న సెంట్రో మాల్ అనే చెప్పుల షాపు భవనానికి అగ్నిప్రమాదం సంభవించి ఆ మంటలు ఈ భవనానికి ఆనుకుని ఉన్న మరో వస్త్ర దుకాణ భవనం ఎటువంటి సెట్ బ్యాక్లు లేకుండా ఒకదానికి ఒకటి అంటుకున్నట్టుగా ఉండడంతో మంటలు వ్యాపించి రెండు భవనాలు మంటల దాటికి పూర్తిగా దగ్ధం అయిపోయాయి నిత్యం జనసాంద్రతతో ఉ ండే ప్రాంతమైనప్పటికీ అదృష్టవశాత్తు ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు, కానీ స్థానికులు స్థానిక నాయకులు మాత్రం ఇది కచ్చితంగా జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని చెబుతూ కమర్షియల్ భవనాలను నిర్మాణ సమయంలోనే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు సెట్ బ్యాకులు విడిపించి కఠినంగా వ్యవహరించి ఉండి ఉంటే





ఇలా ఒక భవనం నుండి ఇంకో భవనానికిహా మంటలు వ్యాపించేవి కాదేమో, ఒకవేళ గతంలో పనిచేసిన అధికారుల తప్పిదం వల్లే అనుకున్న ప్రస్తుతాధికారుల వైఖరి కూడా అలాగే ఉంది దానికి నిదర్శనం అగ్ని ప్రమాదనికి గురైన భవనాలకు పక్కనే ఉన్న ఆరావ భవనం ఇదేవిధంగా ఏమాత్రం సెట్ బ్యాక్ లేకుండా పాత భవనంపై అంతస్తులు నిర్మిస్తుంటే చోద్యం చూస్తున్న ప్రస్తుత జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, టౌన్ ప్లానింగ్ అధికారులు అంటూ మునుముందు ఇంకా ఎన్నిఅగ్ని ప్రమాదాలు ఇలాంటివి చూడల్సి వస్తుందోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## జోరుగా సాగుతున్న వ్యవసాయ పనులు..



తల్లాడ,(తెలంగాణ పత్రిక) మే25:తల్లాడ మండలం లో పలు గ్రామాల్లో రైతులు తమ పంట పొలాల్లో విత్తనాలు నాటడం జరిగింది పంటసమయం రాకముందే రైతులు గత రెండు రోజులు గా వాతావరణం లో మార్పులు చూసి రైతులు ముందుగా పత్తి విత్తనాలు నాటారు ఇలా చేయడం వలన వర్షం రాకపోతే గింజలు దెబ్బతినే పరిస్థితి ఉంది రైతులు గమనించి సరైన వర్షపాతం నమోదైనప్పుడు మాత్రమే గింజలు విత్తలని వ్యవసాయ సంబంధిత అధికారులు చెప్పడం జరిగింది.సరైన తేమశాతం లేకపోవడం వల్ల విత్తనాలు కుళ్ళిపోవడం జరుగుతుంది మార్కెట్లో విత్తనాలు ధరలు అధిక ధరలు ఉ ండడం వల్ల రైతులు గమనించి సరైన సమయానికి విత్తనాలు విత్తుకోవాలి. గింజలు మరియు మొలకెత్తిన మొక్కలకు తెగులు రాకుండా పంట పొలాల్లో ట్రైకోడెర్మా సుడోమోనస్ కొలియబెట్టిన ఎరువులను చల్లుకొని భూమిని సారవంతంగా చేసుకోవాలని అధికారులు తెలియజేస్తున్నారు

## సోనాలా లో లైసెన్స్ లేకుండా హోటల్ నిర్వహణ



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 25 :–ఆదిలాబాద్ జిల్లా లోని సొనాల మండల కేంద్రంలో ఓ దాబా హొటల్లో తినే భోజనంలో బొద్దింక రావడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించారు. ఆదివారం ఆ హొటల్ ని తనిఖీ చేశారు. ఫుడ్ సేఫ్టీ, జీఎస్టీ, గ్రామ పంచాయతీ లైసెన్స్ లేకుండానే హొటల్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీధర్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేశామని, వారం రోజుల్లో స్పందించక పోతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామనిజిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీధర్ అన్నారు.

## అమెరికాలోని డల్లాస్ నగరంలో జూన్ 1వ తేదీన జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ది సుదర్శన్ రెడ్డి ..



నర్సంపేట మే 25 (తెలంగాణపత్రిక) చరిత్రలో నిలిచిపోయే విధంగా వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో నిర్వహించిన రజతోత్సవ సభ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పెద్ది సుదర్శన్ రెడ్డి .తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు మన్ననలు పొందిన పెద్ది సుదర్శన్ రెడ్డి , అమెరికా డల్లాస్ నగరం లో నిర్వహించినున్న పార్టీ రజతోత్సవ సభ వేడుకలలో పాల్గొననున్నారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి ఉద్యమకారుడిగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా,నాయకునిగా కెసిఆర్ సైనికుడిగా 25 సంవత్సరాలు పార్టీలో పని చేయడం తెలంగాణ రాష్ట్రసాధనలో భాగస్వామిగా గర్వంగా ఉంది అన్నారు, నేడు అమెరికాలో జరిగే రజతోత్సవ సభలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉంది అన్నారు....

# మనుషుల ప్రాణాలను తీసే ఉగ్రవాద చర్యలను వ్యతిరేకించాలి

**- పౌరుల ప్రాణాలకు రక్షణ కల్పించకుండా ఉగ్రవాద చర్యలను స్వార్థ రాజకీయాలకు ముడి పెట్టడం దారుణం- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టీఎస్ డిఎఫ్) రాష్ట్ర బాధ్యులు నైనాల గోవర్ధన్ గుర్రం విజయ్ కుమార్-టీఎస్ డీఎఫ్ ఆధ్వర్యంలో ఎంసిపిఐ(యు), న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్), చంద్రన్న న్యూ డెమోక్రసీ, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం**

నర్సంపేట మే 25 (తెలంగాణపత్రిక):అకారణంగా దేశ పౌరుల ప్రాణాలను తీసే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఎదుర్కోవాలని ఉగ్రవాద చర్యలను, ఉగ్రవాద చర్యల్లో ప్రాణాలు కోల్పోయిన పౌరుల జీవితాలను తమ స్వార్థ రాజకీయాల కోసం ఉపయోగించుకునే పాలకుల కుట్రలను బట్టబయలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక (టి ఎస్ డి ఎఫ్) రాష్ట్ర బాధ్యులు నైనాల గోవర్ధన్ గుర్రం విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఓంకార్ భవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక (టిఎస్డిఎఫ్) ఆధ్వర్యంలో ఎంసిపిఐ(యు), న్యూ డెమోక్రసీ, సిపిఐ(ఎంఎల్), న్యూ డెమోక్రసీ (చంద్రన్న వర్గం) రైతు ప్రజాసంఘాల సంయుక్త సమావేశం ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పహెల్గాంలో పర్యటకులపై విచక్షణారహితంగా ఉగ్రవాదులు జరిపిన దాడి హేయనీయమైనదని ఉగ్రవాదుల దాడులను పాకిస్తాన్ కుట్రలను అడ్డుకోవలసిన కేంద్ర ప్రభుత్వం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా భారత పౌరులను చీల్చే విధంగా చర్యలు చేపట్టడం సిగ్గుమాలిన చర్య అన్నారు. పర్యాటకులకు తగిన భద్రత కల్పించడంలో విఫలమైన కేంద్రం పాకిస్తాన్ పై దాడి చేసి ఎంతో సాధించామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పౌరుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని మనిషిని మనిషి చంపుకుని దోచుకునే విధానాలకు స్వస్తి చెప్పి మనుషుల మధ్య మానవత్వాన్ని సామరస్యతను మేల్కొల్పే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ క్రమంలో ప్రజల్లో చైతన్యాన్ని నింపేందుకు పాలకులను మేల్కొల్పేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగా



జూన్ 14వ తేదీన వరంగల్ నగరంలో భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశాన్ని రక్షించుకునేందుకు సమానత్వాన్ని పొందేందుకు ప్రజలు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నుంచి గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసారెడ్డి మంద రవి నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్, సిపిఐ ఎంఎల్ నుంచి మోడం మల్లేశం, న్యూ డెమోక్రసీ నుంచి రాచర్ల బాలరాజు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్, చంద్రన్న వర్గం నుంచి నున్న అప్పారావు మొగిలి ప్రతాపరెడ్డి, ఇనాం నుంచి జుబేర్ మహమ్మద్, కాజా అస్లం, ఎంయుడిఎం నుంచి అబ్దుల్ సుభాన్ రైతు సంఘం నుంచి సోమిడి శ్రీనివాస్, ఊరటి హంసల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంతం : జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక) : గ్రామపాలన అధికారి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో ఏర్పాట్లు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామ పాలన అధికారి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు తెలియజేశారు.ఈ పరీక్షకు 151 మంది కి గాను 12మంది ఆబ్సెంట్ కాగా,139 మంది పరీక్షకు హాజరయ్యారయినట్లు పేర్కొన్నారు.అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు కలెక్టర్



వివరించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో కృష్ణారెడ్డి,వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎంఎస్ జిల్లా అధ్యక్షురాలుగా బోయపోతుల వనిత శ్రీశైలం నియామకం



గొల్లపల్లి మే 25 (తెలంగాణా పత్రిక) తెలంగాణ రాష్ట్ర ముదిరాజు మత్స్యకారుల సంక్షేమ సంఘం టిఆర్ఎంఎస్ జగిత్యాల జిల్లా సోషల్ మీడియా అధ్యక్షురాలిగా మరియు ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షురాలి గా గొల్లపల్లి మండలం తిరుమలపూర్ (పి.డి)గ్రామానికి చెందిన బోయ పోతుల వనిత శ్రీ శైలం ముదిరాజ్ ను? నియమిస్తూ టి ఆర్ ఏమ్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోచమ్మల వెంకటేష్ ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శీలం సరస్వతి ముదిరాజ్ ?నియామక ఉత్తర్వులను అమలు చేశారు సం దర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపికచేసిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞ తలు తెలుపుతూ ?జిల్లా ముదిరాజ్ సంఘాల అభివృద్ధి ఐక్యత కోసం అంకిత భావం తో కృషి చేస్తానని తెలిపారు.

## కులాంతరాలు లేని

# సమాజానికై ముందుకు సాగుదాం

నల్గొండ :మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది.ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు. వివాహ బంధాలను కు..లంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు.మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కుల వ్యవస్థ ఈ దేశంలో పెద్ద జబ్బును సృష్టించిందన్నారు.ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు. కులాంతర వివాహాలు చేసుకు న్న జంటలపై ఆధిపత్య వర్గాల వారి దాడులు పెరిగిపోతున్నాయని అలాంటి వారికి రక్షణ కల్పించడంలో పాలనా వ్యవస్థలు వైఫల్యం



చెందుతున్నాయన్నారు. ఈ సమాజంలో ఉన్న కులం, అంతరాలను, చాదస్థాలను చంపడానికి ఆదర్శ వివాహం చేసుకున్న జంట తమ ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు. ఈ దేశంలో ఎంతోమంది ఆదర్శమూర్తులు తమ పిల్లలకు కులాంతర వివాహాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. శాస్త్రీయమైన ఆలోచన విధానాల ద్వారానే సమాజంలో మార్పు తధ్యమన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణ గురు లాంటి మహనీయులు అంతరాలు లేని సమాజాన్ని ఆకాంక్షించారని ఆ వైపుగా నడుచుకోవాలని వారన్నారు.ప్రభుత్వం కూడా ఇలాంటి ఆదర్శ వివాహాలు చేయడానికి వేదికలు ఏర్పాటు చేయాలని వారి విజ్ఞప్తి చేశారు.యువత కూడా నిరాడంబర పెళ్లీలు చేసుకోవాలని అంగు ఆర్బాటాలకు పోవద్దని సూచించారు. తల్లిదండ్రులు పరువు హత్యలు చేయకుండా పిల్లల ఇష్టాలను పరిశీలించి కులాంతర వివాహాలు చేయాలన్నారు.యువత ప్రేమ ఆకర్షణలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ఆదర్శంగా ఉండేవిధంగా వివాహాలు చేసుకోవాలన్నారు.

## గంభీరావుపేటలో షిఫా హెర్బల్ ఆయిల్స్ మార్కెట్ ప్రారంభోత్సవం:ముఖ్య అతిథిగా డాక్టర్ చింతాజీ శంకర్ హాజరు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ వీధిలో షీఫా హెర్బల్ ఆయిల్ దుకాణం ను ఆదివారం రోజున ముస్తాబాద్ వైద్యులు చింతోజు శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం డాక్టర్ శంకర్ మాట్లాడుతూ గంభీరావుపేటలో షిఫా హెర్బల్ ఆయిల్ దుకాణం ప్రారంభించడం మంచి శుభ పరిణయం ఎవరికి ఏలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ఈ ఆయుర్వేదిక్ మందులు వాడితే నయమవుతుందని ఎవరికి ఎలాంటి అపోహాలు సందేహాలు అవసరం లేదని అన్నారు ఈ ఆయుర్వేదిక్ వాడితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని తెలిపారు దుకాణ నిర్వాహకులు అక్బర్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభోత్సవం చేసిన మా షిఫా హెర్బల్ ఆయిల్ దుకాణంకు సహకరించాలని ప్రతి ఒక్కరు మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు



## అందుబాటులో 2ఎ గేట్‌తో పాటు జనరల్ టికెట్ల కౌంటర్




సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే25 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కొత్త ఏర్పాటు చేసిన 2ఏ గేట్ తో పాటు జనరల్ టికెట్ల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.నిత్యం ఈ స్టేషన్ నుంచి 2 లక్షల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వం రూ.720 కోట్లతో స్టేషన్ ఆధునికీకరణ చేపడుతోంది. ప్రస్తుతం పాత భవనంలోని ప్రధాన ముఖ ద్వారం వైపు 3, 3ఏ గేట్లు,5వ నంబరు, రేతిఫైల్ బస్‌స్టేషన్ వద్ద 1 వ నంబరు,గణపతి ఆలయం సమీపంలో పార్కింగ్ కోసం నిర్మించిన భవనంలో 2వ నంబరు గేటు నుంచి, 10వ నంబరు ప్లాట్‌ఫాం వైపు రాకపోకలు సాగుతున్నాయి.ప్రధాన ప్రవేశద్వారం వైపు మిగిలిన కూల్చివేత పనులు చేపడితే అక్కడున్న 3, 3 ఏ గేట్లనూ మూసివేయాలి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రవేశ ద్వారం సమీపంలో కొత్తగా నిర్మించిన భవనంలో 2ఏ గేటును ఏర్పాటు చేశారు.

## ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన డా: హైమావతి రాంచంద్



నర్సంపేట మే 26 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నర్సంపేట పట్టణంలోని సాయిశ్రీ హాస్పిటల్ వారు ఏర్పాటుచేసిన మెగా డయాబెటిక్ క్యాంపును ఆదివారం రోజున డాక్టర్ ధరావత్ రాంచంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత క్యాంపు ను నర్సంపేట నియోజకవర్గం లోని పలు గ్రామాల నుండి 300 మంది పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ దారావత్ రాం చంద్ మాట్లాడుతూ... నిరుపేదల కుటుంబాలకు తమ వంతు కృషిగా సహాయం చేయాలని ఆలోచనతోనే తమ సతీమణి హైమావతి జనరల్%ు% లాప్రోస్కోపిక్ సర్జన్..సమక్షంలో ఈ క్యాంపు ను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో పాడి గేదే మృతి





మామిడా మండల్ రిపోర్టర్ మే 25( తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా మామడ మండలం కొరటికల్ గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ వైర్ తగిలి పాడి గేద మృతి చెందింది కోర్టికల్ గ్రామానికి చెందిన రైతు రమేష్ యాదవ్ కి చెందిన పాడి గేదే ఉదయం మేతకు వెళ్లిన గేదె పొలాల పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న ఎర్త్ వైర్ తగిలి అక్కడికి అక్కడే గేదె మృతి చెందింది రైతు చెబుతూ ఆ గేద విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని రైతు ఆవేదన చెందుతూ ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు రమేష్ విజ్ఞప్తి చేశారు

## కాంగ్రెస్ పై ప్రతి పక్షాల విమర్శలు సరికాదు

### ఆత్మ కమిటీ డైరెక్టర్ మామిడి కృష్ణ

గజ్వేల్ టౌన్, మే25, (తెలంగాణ పత్రిక): ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి రైతులకు డబ్బులు అందజేసినప్పటికి ప్రతి పక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ మామిడి కృష్ణ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు కావాలని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలకు దిగుతున్నాయన్నారు. గజ్వేల్ మండల పరిధిలో రైతులకు సంబంధించి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తున్నామన్నారు.తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, మద్దతు ధర చెల్లిస్తున్నామన్నారు. అయినప్పటికీ బిజేపి, బిఆర్ఎస్, నాయకులు విమర్శలకు దిగడం సరికాదన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

సారంగాపూర్ : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు అధైర్యపడవద్దని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. ఎన్నడు లేని విధంగా ఈ రబీ సీజన్లో వరి ధాన్యం అధిక మొత్తంలో ఉత్పత్తి అయ్యిందని, 2023 సంవత్సరంలో రబీలో 36 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, 2025 సంవత్సరంలో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఐరా నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ముక్తార్, కాంగ్రెస్ నాయకులు ఓలాద్రి నారాయణరెడ్డి, ముత్యం రెడ్డి, కండెల భోజన్న, నక్క రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వసతులు ఉన్నప్పటికీ నియోజకవర్గ రైతులను హరిగోస పెడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు

### - మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట మే 25 (తెలంగాణపత్రిక):నర్సంపేట నియోజకవర్గంలో రైతులను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం అన్ని మండలలలో మండలానికి ఒక్కంటికి 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను ముఖ్యమంత్రి ని మెప్పించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీసుకురావడం జరిగింది. వినియోగంలో ఉ న్నప్పటికిని ఇప్పటి ప్రభుత్వం అధికారులు రైతుల పాలిట శాపంగా మా రిన పరిస్థితి నిన్నటి వరకు గోదాములలో ఒక్క బస్తా దిగలేదు ఒక్క గోదామును కూడా అలాట్ చెయ్యలేదు. నియోజకవర్గంలోప్రైవేటు గోదామాలు 60,000 మెట్రిక్ టన్నులు SWC 20,000 మెట్రిక్ టన్నులుప్రభుత్వ గోదాములు 49000 మెట్రిక్ టన్నులు మొత్తంలక్ష ఇరవై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు నియోజకవర్గంలో ఉన్నాయి వసతులు లేవు కాంటలు కాక కాంటాలు అయినవి గోదామాలు అలాట్మెంట్ చేయక రైతు లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతుల గోస డిఎం సివిల్ సప్లై, డి సి ఓ, డి ఎస్ సి ఓ, డీఎంవో మార్కెటింగ్ శాఖ, జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్యే కు కనబడుట లేదా సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో మార్కెట్ కమిటీ గోదామాలలో డిస్పోజల్ ఓల్డ్ గన్ని, ఎస్ డబ్ల్యు సి కి చెందిన బియ్యం మార్కెట్ కమిటీ గోదామలలలో 5000 మెట్రిక్ టన్నులు 2500 మెట్రిక్ టన్నులు దానిలో బేల్స్ & గన్నీసు ఉంచడం జరిగింది.ఎస్ డబ్ల్యూ సి వాళు ్ళ నల్లబెల్లి గోదాంలో మూడు బ్లాక్స్ దుగ్గొండి గోదాంలో రెండు బ్లాక్స్ నర్సంపేట్ గోదాంలో మూడు బ్లాక్స్ లో ఉన్న బియ్యం నిల్వలు మా ర్కెట్లో ఉన్న నిల్వలను వెంటనే ఖాళీ చేసి రైతులకు అందుబాటు లోకి తీసుకు రావాలని మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసినారు

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### 198మంది గాను 187 మంది అభ్యర్థులకు హాజరు

వరంగల్ జిల్లా మే 25 (తెలంగాణపత్రిక) గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ నగరంలోని ఇస్లామియా కళాశాల లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 198 అభ్యర్థులకు గాను 187 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 12 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన ఇస్లామియా కళాశాల జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు. కలెక్టర్ వెంట ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సత్య ప్రసాద్, తహసీల్దార్ ఇక్బాల్, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన వరి ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### రైతులెవరూ ఆందోళన చెందొద్దని సూచించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,25 (తెలంగాణ పత్రిక) భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్, గొల్లపల్లి, బస్వరాజుపల్లి గ్రామాలల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్.. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై, పోలీస్, మిల్లర్ల యజమానులు, లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని సెంటర్లకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ యజమానులకు ఎమ్మెల్యే సూచన.. మిల్లర్లు సన్న వడ్లను దింపుకునేలా అధికారులు మానిటరింగ్ చేయాలని మాయిశ్చర్(తేమ)తో సంబంధం లేకుండా



మిల్లర్లను వడ్లను దింపుకోవాలని హన్మకొండ, పెద్దపల్లి జిల్లాల పరిధిలోని మిల్లర్లు ఇక్కడి(భూపాలపల్లి)వడ్లను దిగుమతి చేసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని రెండు జిల్లాల కలెక్టర్లను ఫోన్ లైన్లో కోరారు.

## ముచ్చర్ల గ్రామానికి బస్సు రవాణా పుణ ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి బస్సులు లేకపోవడంతో గ్రామస్థులు ఎదురుకొంటున్న సమస్యలను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు రవాణా శాఖ అధికారులకు ఇట్టి సమస్యను వారి దృష్టికి తీసుకవేళ్లారు,దీంతో సానుకాలంగా స్పందించిన సిరిసిల్ల డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సును ఆదివారం ప్రారంభించారు ఈ యొక్క బస్సు వేములవాడ నుండి సిరిసిల్ల లింగన్నపేట ముచ్చర్ల పోతారం మీదుగా దుబ్బాక వరకు చేరుకుంటుంది కరోన తో దూరమైన బస్సులను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించడంతో గ్రామస్థులు అనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి ప్రజా రవాణా కోసం బస్సులు లేక ప్రజలు త్రీవ ఇబ్బందులు గురవుతున్నారు.దీంతో బస్సుల పున ప్రారంభం కోసం కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వంగ రాఘవేందర్ రెడ్డి, మాజీ ఏంపీటీసీ అవునూరి లక్ష్మయ్య, కార్యకర్తలు గుమ్ముల రాజాం, యదారాపు పోషయ్య, కుంట రాజా మల్లయ్య, అవునూరి రమేష్,మెతుకు నర్సింలు, సుధాకర్ రెడ్డి, నర్సయ్య,శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎం సి పి ఐ, ఓంకార్ పేర్లను హెచ్చరించే హక్కు మోర్తాల చంద్రావుకు లేదు

### - ఎం సి పి ఐ పేరుతో జరిపే మహాసభలను బహిష్కరించండి

### - ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్



నర్సంపేట మే 25 (తెలంగాణపత్రిక) ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో, సిపిఎం పార్టీలోనూ అశేష త్యాగాలు చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించిన తీరు పాలక, భూస్వామ్య, అసాంఘిక శక్తుల గుండెల్లో గుబులు పుట్టించి, ఐదుసార్లు హత్య ప్రయత్నాలను ఎదుర్కొని మృత్యుంజయుడుగా నిలిచిన అమరజీవి మద్దికాయల ఓంకార్ చరిత్ర అమోఘమైనదని, వీరి చరిత్రకు మచ్చ తెచ్చే చర్యలను చేపట్టడం పార్టీ నుండి బహిష్కృతులైన మోర్తాల చందర్ రావు కు తన ముతాకు తగదని, ఎం సి పి ఐ, ఓంకార్ పేర్లను ఉ చ్చరించే నైతిక హక్కు వారికి లేదని ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు.ఆదివారం రోజు దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో ఎం సి పి ఐ ప్రథమ రాష్ట్ర మహాసభల పేరుతో మోర్తాల చంద్రావు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టండి అని పిలుపునిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.డి. రాజా సాహెబ్ మాట్లాడుతూ 1984 ఫిబ్రవరి 18న సిపిఎం పార్టీ నుండి విడిపోయి అనివార్య పరిస్థితులలో ఎం సి పి పార్టీని స్థాపించడం జరిగిందని, అనతి కాలంలోనే మిగతా రాష్ట్రాల నుండి వచ్చిన ఆదరణతో ఎం సి పి ఐ గా ఏర్పడడం జరిగిందని, ఎం సి పి ఐ గా ఏర్పడిన కొద్ది వ్యవధిలోనే పీపుల్స్ వార్ చేసిన హత్యాకాండలో పార్టీకి పట్టుకొమ్మలుగా నిలిచిన ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయారని, 2006లో దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేయాలనే తలంపుతో పార్టీకి చివరగా యునైటెడ్(యు)అనే పదాన్ని జోడించారని, ఈ పదాన్ని జోడించిన సమయంలో ముహార్తాల చంద్రావు కూడా భాగస్వామ్యులుగా ఉన్నారని, కానీ ప్రస్తుతం తనకేమి తెలియనట్టు పార్టీ క్రమశిక్షణ చర్యలకు గురై తిరిగి ఎం సిపిఐ పేరుతో కార్యక్రమాలు చేయడానికి పూనుకోవడం అమరజీవి మద్దికాయల ఓంకార్ చరిత్రకు విఘాతం కలిగించడమే అవుతుందని, ఇట్టి దుశ్చర్యలను విడనాడాలని, రేపటినుండి ఎం సి పి ఐ పేరుతో జరప తలపెట్టిన రాష్ట్ర ప్రథమ మహాసభలను వెంటనే రద్దు చేసుకోవాలని,లేని యెడల పార్టీ కార్యకర్తల కోపాగ్నికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, మాజీ సర్పంచ్ ఎండి హుస్సేన్, ఏఐసిటియు బాధ్యులు సిరి బొమ్మల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు పేరబోయిన చేరాలు, పకిడే చంద్రావు, మేరుగు సుధాకర్, లాల్ మహమ్మద్, లాసాని బాబూరావు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కొలువుల గ్రంథాలయం



సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉ ద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదు లతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహి ళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదు వుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి చేసి 2017లో డీఎస్సీ పరీక్ష రాశాను. కొన్ని మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాను. రోజూ పది గంటలు సూర్యాపేట గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగం సాధిం చాను. సూర్యాపేట మండలం సోలిపేట విధుల్లో చేరాను. మా అక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆమె స్ఫూర్తితో ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్నా. ఇక్కడ మాకు కావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా చదవడంతో ఉద్యోగం వచ్చేందుకు దోహదపడింది. కోదాడ మండలం గణపవరం ఎంపీపీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాను.

## జీవితాలకు, జీవనోపాధులకు ముప్పుగా వాతావరణ మార్పులు

ముంబయి : ప్రజల జీవితాలకు, వారి జీవనోపాధులకు వాతావరణ మార్పులు తీవ్రమైన హాని కలిగిస్తున్నాయి. గతేడాది కాలంలో 71 శాతం మంది భారతీయులు తీవ్ర వడగాలుల ప్రభావాన్ని ఎదుర్కొన్నట్లు ఒక అంతర్జాతీయ సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. యేల్ ప్రోగాం ఆన్ క్లైమేట్ చేంజ్ కమ్యూనికేషన్ (వైపిసిసిసి), సి-ఓటర్ గతేడాది డిసెంబర్ 5వ తేదీ నుండి ఈ ఏడాది ఫిబ్రవరి 18వ తేదీ వరకు దాదాపు పది వేలమందికి పైగా ప్రజలపై సర్వే చేశాయి. ఇటీవల కాలంలో భారతీయులు తీవ్రమైన వడగాలులు, వరదలు, నీటి కొరతలు, అకాల రుతుపవనాలను ఎదుర్కొన్నట్లు సర్వే వెల్లడించింది. ఈ సంఘటనలు ప్రజల జీవితాలకు, వారి జీవనోపాధులకు తీవ్రమైన హాని కలిగించడమే కాకుండా వాతావరణ మార్పులు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు చూసే దృష్టిని, దృక్పథాన్ని మారుస్తున్నాయని అధ్యయన నివేదిక పేర్కొంది.క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొన్న వారిలో చాలా మంది గత 12 నెలల్లో తీవ్రమైన వాతావరణ ప్రభావాన్ని అనుభవించినట్లు తెలిపారు. 71శాతం మంది తీవ్రమైన వేడి గాలులను ఎదుర్కొన్నామని చెప్పగా, 60 శాతం మంది వ్యవసాయ తెగుళ్లను, 59 శాతం మంది విద్యుత్ అంతరాయాలను, 53 శాతం మంది నీటి కాలుష్యాన్ని, 52 శాతం మంది తీవ్రమైన వాయు కాలుష్యాన్ని ఎదుర్కొన్నట్లు చెప్పారని రీసర్చ్ స్కాలర్ మారిజా వెర్నర్ తెలిపారు.ఎక్కువ మంది తీవ్రమైన వాతావరణం, సంబంధిత ప్రభావాలు స్థానికంగా తలెత్తే ముప్పుల గురించి ఆందోళన చెందుతున్నారని సర్వే పేర్కొంది. సగం కంటే ఎక్కువ మంది ప్రజలు వృక్ష, జంతు జాతుల అంతరించిపోయే పరిస్థితులు, తీవ్రమైన వేడి గాలులు, వ్యవసాయ తెగుళ్లు, వ్యాధులు, కరువులు, నీటి కొరత, నీటి కాలుష్యం, తీవ్రమైన వాయు కాలుష్యం, కరువులు, ఆహార కొరత గురించి చాలా ఆందోళన చెందుతున్నట్లు ఆ సర్వే వెల్లడించింది. దేశంలో తీవ్ర వాతావరణ పరిస్థితులపై గ్లోబల్ వార్మింగ్ ప్రభావం చాలావుందని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారని మరో రీసెర్చ్ స్కాలర్ జగదీష్ థాకర్ అన్నారు. అదనంగా, గ్లోబల్ వార్మింగ్ విద్యుత్ అంతరాయాలపై ప్రభావితం చూపుతోందని 43 శాతం మంది భావిస్తున్నారు.తీవ్రమైన వాతావరణం, సంబంధిత ప్రభావాలనేవి దేశంలోని చాలామందికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని మరో పరిశోధకులు ఎమిలీ రిచర్డ్ తెలిపారు.ఈమార్పులనేవి దైనందిన జీవితంలో భాగంగా మారిపో తున్నాయన్నారు. దాంతో ఎక్కడికక్కడ స్థానికంగా వీటిగురించి ఆందోళన విస్తృతంగా నెలకొందన్నారు. అదే సమయంలో భారతదేశంలో 32శాతం మంది ప్రజలు గ్లోబల్ వార్మింగ్ గురించి ఎప్పుడూ వినలేదని కూడా నివేదిక పేర్కొంది. వాతావరణ మార్పులు, స్థానిక వాతావరణ ప్రభావాల గురించిప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తమ పరిశోధ నల్లో తేలిందని స్కాలర్ జెన్నిఫర్ మార్లన్ అన్నారు. కార్బన్ కాలుష్యాన్ని తగ్గించాలని, లేని పరిస్థితుల్లో భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాల ముప్పు మరింతగా వుంటుందని నివేదిక హెచ్చరించింది.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎల్ఐసీ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కింది. 24 గంటల్లో 5,88,107 జీవిత బీమా పాలసీలు జారీ చేసి ఎల్ఐసీ ప్రపంచ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా తాజాగా ఎల్ఐసీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సంవత్సరం జనవరి 24న దేశవ్యాప్తంగా 4,52,839 మంది ఎల్ఐసీ ఏజెంట్లు కలిసి 24 గంటల్లో మొత్తం 5,88,107 జీవిత బీమా పాలసీలను జారీ చేశారని, ఇది ఓ ప్రపంచ రికార్డు అని జీవిత బీమా సంస్థ తెలిపింది. ఈ ఘనత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైని పేర్కొంది. ఈ ఘనత తమ ఏజెంట్ల అంకితభావం, నైపుణ్యం, అవిశ్రాంత కృషికి నిదర్శనమని ఎల్ఐసీ పేర్కొంది.ఈ గొప్ప ప్రయత్నం కేవలం 24 గంటల్లోనే జీవిత బీమా పరిశ్రమలో కొత్త ప్రపంచ ప్రమాణాన్ని నెలకొల్పిందని.. ఈ విజయం మా కస్టమర్లకు, వారి కుటుంబాలకు కీలకమైన ఆర్థిక భద్రతను కల్పించాలనే మా లక్ష్యం పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని పేర్కొంది. ఈ రికార్డు కోసం ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ్ మొహంతి చొరవ చూపారు. ఈ ఏడాది జనవరి 20న 'మ్యాడ్ మిలియన్ డే' రోజున ప్రతి ఏజెంట్ కనీసం ఒక పాలసీని పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మ్యాడ్ మిలియన్ డే'ని చారిత్రాత్మకంగా మార్చినందుకు కస్టమర్లు, ఏజెంట్లు, ఉద్యోగులకు మొహంతి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం..

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 25) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు కరీంనగర్ మెడి కవర్ ఆసుపత్రి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి బిపి, షుగర్, ఈసీజీ, మరియు 2%ణ% సిఈఓ మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు.ఆస్పత్రి డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా 24/7 సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిల్ల మల్లేశం,ప్రధాన కార్యదర్శి మ్యాన కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శి బిల్ల సత్యం, పద్మశాలి సంఘ



సభ్యులు,ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ , శ్రీకాంత్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ డాక్టర్ల కి మరియు సిబ్బంది కి మా మండల గ్రామ పద్మశాలి సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# సభ్యుల పరస్పర సహకారంతో ఆర్థిక అభివృద్ధి

**- పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు నరాల తిరుపతిరెడ్డి**

భీమదేవరపల్లి మండల ప్రతినిధి ,మే 25: (తెలంగాణ పత్రిక) ఆదివారం ములకనూరులోని స్వతంత్ర సమరయోధుల భవనంలో ముల్కనూర్ పురుషుల పొదుపు సంఘం 4ఆరవ వార్షిక మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బొజ్జపురి మురళీకృష్ణ సభ్యులకు వార్షిక నివేదికను చదివి వినిపించారు.



# గుంతలమయంగా కొప్పునూర్ రోడ్డు

వనపర్తి జిల్లా,మే25చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక:చిన్నంబావి మండలంలోని కొప్పునూర్ గ్రామంలో గల చిన్నంబావి కి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది గా మారింది.గతంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో వేసిన సి.సి రోడ్డు నేడు పాక్షికంగా దెబ్బతిని చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి.చిన్నంబావి మండల కేంద్రం కావడంతో ఎప్పుడూ రద్దీగా



వాహనాలు తిరుగుతుంటాయి.అదే విధంగా గ్రామంలో గల ప్రధాన రహదారి వెంబడి సైడు కాలువలు సరిగ్గా లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకు రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయి..గుంతలలో నీళ్లు ఉండడంతో వాహనాదారులు ఒకరిద్దరూ కింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయి.ప్రధాన రహదారి వెంబడి సైడ్ కాలువలు నిర్మించి,రోడ్డును కూడా బాగు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

# పావని ఆత్మహత్యకు కారకులు ఎవరు?

**- రెండు నెలలు గడుస్తున్న మిస్టరీగానే మారిన పావని ఆత్మహత్య!**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 25 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన సంతోష్ భర్త రంగగళ్ళ వెంకటయ్య లకు ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు, రెండవ కూతురు పావని కొత్తకోట ఎస్సీ హాస్టల్లో ఉండి 10వ తరగతి రాసి, వేసవి సెలవులు కావడంతో అమ్మమ్మ వాళ్ళ ఊరు జగతిపల్లిలో ఉంటుంది. అదే గ్రామానికి చెందిన మాదిగట్ల కొండయ్య తిరుపతమ్మల కొడుకు రాఘవేందర్ యాదవ్, 17-04-2025 నాడు 9381479153 అనే నెంబర్ నుంచి అమ్మాయి పావనికి అనేకసార్లు ఫోన్ చేసినట్టు కాల్ రికార్డింగ్'లో తేలింది. ఎలాంటి ఇబ్బందులు లేని మా అమ్మాయి ఆకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకుని చనిపోవడం తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఆశ్చర్యం వేసింది. రాఘవేందర్ యాదవ్ నుండి మా కూతురుకు ఫోన్'కు కాల్స్ ఎందుకు చేశాడు. వాళ్ళిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ ఆ తర్వాతనే మా అమ్మాయి చనిపోయింది. కనుక మా అమ్మాయి చావుకు కారణం రాఘవేందర్ యాదవ్, వెంటనే అరెస్టు చేసి




విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని పావని తల్లి రంగగళ్ళ సంతోష డిమాండ్ చేశారు. 24/05/2025 నాడు కొత్తకోట సిఐ కలిసి వివరాలు తెలియజేశారు. కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, వనపర్తి జిల్లా కన్వీనర్ ఈ గోవిందు, సావిత్రి బాయి పూలే మహిళ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చైతన్య బారతి, బలిశ్వరమ్మా, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం పేరుతో వికృత చేష్టలా..!?

**- ఆ ఆర్ఎంపి వైద్యుడి అసభ్య ప్రవర్తనపై చర్యలు ఏవి..!?**

గజ్వేల్ ప్రతినిధి, మే 25, (తెలంగాణ పత్రిక):డాక్టర్ అంటే ప్రాణం పోసేవాడు... ప్రజలు దేవుని తర్వాత ఎక్కువగా నమ్మేది డాక్టర్లనే... అలాంటి డాక్టర్ తన వికృత బుద్ధిని ప్రదర్శించడం అంటే వైద్య వృత్తికే అవమానం.. ఆర్ఎంపిలు వైద్యం కోసం ఎవరైనా వస్తే కేవలం ఆ రోగికి గోళీలు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. కానీ ఆర్ఎంపి హాస్పిటళ్ళు మాత్రం రోజుకొక్కటి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఆయన జిల్లా వైద్యాధికారులు మాత్రం తనిఖీ లు సందర్భాలు చాలా తక్కువ. గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఒక ఆర్ఎంపి తన దగ్గరకు వైద్యం కోసం వచ్చిన పేషెంట్ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. మహిళల భద్రత విషయంలో పోలీసులు, ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికి బాధితులు బయటకు రాకపోవడం గమనార్హం.



ఇంతవరకు సదరు ఆర్ఎంపి పై జిల్లా వైద్య అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కళ్లకు గంతలు కట్టుకున్నట్టు వ్యవహరించటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇంతకు ఆ ఆర్ఎంపి ఎవరు, ఆ హాస్పిటల్ పేరేమిటో తెలియాలంటే మరికొంత సమయం వేచి చూడాల్సిందే.

# మిర్యాలగూడలో బాలుడు మిస్సింగ్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 25: ఈ ఫోటో లో ఉన్న వ్యక్తి పేరు వి జగదీష్, వయసు: 15 సంవత్సరాలు, గ్రామం: బొర్రైపాలెం, అన్నారం. 2025 మే23వతేదిన శుక్రవారం బంధువుల పెళ్లికి మిర్యాలగూడ వెళ్లాడు. పెళ్లి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత 23 వ తేదిన న సాయంత్రం ఐదు గంటల నుండి



కనిపించడం లేదు. ఈ ఫోటోలోని వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లయితే కింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సమాచారం అందించగలరని మిర్యాలగూడ వన్ టౌన్ సిఐ వివరాలు తెలిపాడు.సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8712670149 9010663785, 9966791996, 9908782408, 9347563691.

# కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి



**- మార్కెట్ అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తా**

**- పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయిస్తా**

**-మంత్రులు తుమ్మల,ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి**

కోదాడ : మే 25 ( తెలంగాణ పత్రిక )రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని అంగులు కొత్త టెక్నాలజీ తో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు.ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ తో మార్కెట్ అభివృద్ధిపై కోదాడ చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.మరొక చోట అనువైన ప్రాంతంలో ప్రత్యేకంగా పశువుల సంత ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు.మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని పొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.మండలానికి ఒక గోడౌన్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రులను ఎమ్మెల్యేను చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులు కోరారు.రైతుల సమస్యల పరిష్కారాన్ని మంత్రులు ఎమ్మెల్యే కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,వైస్ చైర్మన్ బషీర్,జిల్లా మార్కెటింగ్ అధికారి శర్మ,సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ రాహుల్,సభ్యులు సిహెచ్ సూర్యం,వెంకట్ రెడ్డి,వీరబాబు,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,వేణు,శ్రీనువాసు తదితరులు ఉన్నారు.

# హరిత హెూమ్స్ కాలనీ సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే కి వినతి

**- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**

మే 25 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తులసి నగర్ పల్లి గ్రౌండ్ కు చెందిన హరిత హెూమ్స్ అసోసియేషన్ కాలనీవాసులు జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు.హరిత హెూమ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం జరిగింది.అనంతరం కాలనీలో డ్రైనేజీ,సిసి రోడ్లు,కరెంట్ పోల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపగా తప్పక త్వరలోనే మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువా పుష్పగుచ్ఛంతో కాలనీవాసులు సత్కరించారు.కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఆరుముళ్ళ



పవన్,కాలనీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించిన మాజీ సర్పంచ్ కాసరపు అరవింద్ గౌడ్

గొల్లపల్లి మే 25(తెలంగాణా పత్రిక) గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు మాజీ సర్పంచ్ కాసరపు అరవింద్ గౌడ్ వాలీబాల్ మరియు నెట్ అందజేశారు ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని రాబోయే రోజులలో మండల స్థాయి జిల్లా స్థాయి క్రీడల్లో రాణించి రాఘవపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాసారపు ప్రవీణ్ గౌడ్, డా ,తిరుపతి గౌడ్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ,నిరుద్యోగ సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తాం

**- విద్యార్థి సంఘాలు.**

సంగారెడ్డి మే 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... నిరుద్యోగ సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయి బాషా అన్నారు. సంగారెడ్డిలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ గవర్నమెంట్ నోటిఫికేషన్లను వేయకుండా ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేలా కృషి చేయాలని ఆయన కోరారు. బిసి విద్యార్థి సంఘాలకు బీసీ విద్యార్థి నిలకు తెలంగాణ గవర్నమెంట్ చేస్తున్న పని ఏమీ లేదని వాళ్లకి ఇచ్చే స్కాలర్షిప్ కూడా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రతి దాంట్లో సమస్యలు ఉంటాయి కానీ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి, విద్యార్థులకు ఒక నిర్దేశిత చూపించి విద్యార్థులను ఆదుకోవాలని ఆయన తెలిపారు. నోటిఫికేషన్లు వేస్తారు ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తారు తప్ప నోటిఫికేషన్



వెయ్యక మొదలు చెప్పాలి నిరుద్యోగులు మోసపోరు కాబట్టి ప్రతి దానికి ప్రభుత్వం నుంచి విద్యార్థులు మోసపోతూనే ఉన్నారని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా విద్యార్థుల బాధను చూసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేయాలని ఆయన కోరారు.

# కుటుంబ సమేతంగా పుణ్యస్నానం ఆచరించిన తరంగిణి బాధ్యులు అడ్వకేట్ రంగనాథ్ కుటుంబ సభ్యులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మే 25 (తెలంగాణపత్రిక) శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర త్రివేణి సంగమ శ్రీ సరస్వతీ నది పుష్కరాల్లో ఆదివారం రోజు కుటుంబ సమేతంగా పుణ్యస్నానం ఆచరించిన తరంగిణి బాధ్యులు లాయర్ రంగనాథ్ కుటుంబ సభ్యులు శనివారం ఆదివారాములు భక్తుల సందడి లక్షల్లో పెరిగింది, రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు నదిలో పుణ్య స్నానాలు చేశారు ఉదయము నుండి మధ్యాహ్నము సుమారు



6 కిలోమీటర్లు మేర ట్రాఫిక్ అంతరాయం కలిగింది, వి ఐ పి మంత్రులు, ఎమ్మెల్యే లు, పాస్ ల వల్ల సామాన్య భక్తులు ఇబ్బంది పడ్డారు సాయంత్రం దీప హారతి పుష్కర విశేష అర్చకులు చెప్పారు, దక్షిణ కాశి గా పేరొందిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం కోసం 3 గంటలు పట్టింది, నర్సంపేట వికాస తరంగిణి బాధ్యులు రంగనాథ్, వెంకెట్టి శ్రీనివాస్, రామాదేవి, రూపావతి విశ్వ శాంతి క్రై అందరికి శుభములు కలగాలని దీప హారతి పూజాదికాలు చేశారు

# ఆర్థిక సహాయం అందించిన ఎస్ఐ సత్యనారాయణ



దుబ్బాక ప్రతినిధి, మే25(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో కడుపేదరికంతో, జీవనం సాగిస్తున్న యండి.బిబాబి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ బాధిత కుటుంబానికి 6000వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.వారి ఆదేశాల మేరకు ఇనుప రవి, తౌడ ముత్యాలు, గండికోట దేవరాజు, ఇనుప రాజశేఖర్ బాధిత కుటుంబానికి అందించారు.

# ప్రజా ప్రభుత్వం అని చెప్పడం కాదు చిత్తశుద్ధితో పేదల విద్యపై దృష్టి సారించాలి

**- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 25: (తెలంగాణ పత్రిక)ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలివిద్యా హక్కు చట్టం అమలు చేయాలిభీమదేవరపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరిట పాలన సాగిస్తున్నామని పేరుకే చెప్తున్నారు కానీ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలో అనేక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయి వర్షాకాలం వస్తే భవనాల స్లాబు పెచ్చులు ఊడిపోతాయని విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు టాయిలెట్స్ సౌకర్యాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు ఇలాంటి అద్వాన్న పరిస్థితి మూలంగా గ్రామీణ విద్యార్థులు ప్రతి ఏటా చదువుకు దూరమయ్యే వారి సంఖ్య పెరుగుతున్నది ప్రభుత్వం తక్షణమే పాఠశాల భవనాల పునరుద్ధరణ మౌలిక వసతుల కల్పన చేయాలని అన్నారు భవిష్యత్ తరాలకు నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను అందించే ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్య పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం ఆధునిక టెక్నాలజీ అంది పుచ్చుకునే స్థాయిలో విద్యాబోధనను ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలి అప్పుడే ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అవుతుందని అన్నారు ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు అనేక రకాల ఫీజుల పేరిట ఎల్కేజీ స్థాయిలోనే వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో నోట్ బుక్స్ యూనిఫామ్స్ ఆఖరికి బూట్లు సాక్షులు మొదలగు వాటిని అన్నిటిని వారే అధిక ధరలకు విద్యార్థులకు విక్రయిస్తూ వ్యాపార కేంద్రాలుగా అవతారం ఎత్తుతున్నాయి ఈ విధానాలపై ప్రభుత్వం సరైన పర్యవేక్షణ చేసి ఇలాంటి చర్యలు పాల్పడిన పాఠశాలను సరైన రీతిలో శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణపై దృష్టి సారించి విద్యారంగంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఆధిపత్యాన్ని తగ్గించాలని అన్నారు విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు అందేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి పేద విద్యార్థులకు శాపంగా మారుతుంది అందుకు నిదర్శనమే బడ్జెట్లో సైతం విద్యకు నామమాత్రపు కేటాయింపులు చేయడం తెలంగాణ ప్రభుత్వం పేదల



విద్యపై వివక్షపూరిత వైఖరి మార్చుకొని విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి పేదలకు న్యాయం చేయాలి రాష్ట్రవ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలన్నారు లేదంటే రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థ పై ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి వస్తుందని ఈ విద్యా సంవత్సరం నుండి ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో విద్య అందే విధంగా కృషి చేయాలని బొంకూరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మునీర్ పాషా పార్థివదేహానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ నివాళులు



మందమర్రి టౌన్ మే 25 (తెలంగాణ పత్రిక)సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ ఉద్యమకారుడు మునీర్ పాషా నిన్న హఠాత్ మరణించిన సంగతి తెలిసి, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ ఈరోజు ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశి మాట్లాడుతూ మునీర్ తో మా కుటుంబానికి చాలా రోజులుగా అనుబంధ ఉంది చిన్నప్పటినుంచే మేము ఆయనను ప్రేమగా 'మునీర్ బాయ్' అని పిలిచేవాళ్లం. ఆయన మా ఇంటికి వచ్చేవారు, మాతో ఆప్యాయంగా ముచ్చటించేవారు. ఆయన మృతి నాకు వ్యక్తిగతంగా ఎంతో బాధ కలిగించింది," అని భావోద్వేగంగా స్పందించారు. పత్రికా రంగంలో ఆయన చూపిన నిబద్ధత తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమ ని పేర్కొన్నాడు వంశీ మునీర్ సేవలు ఈ తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు



# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల పరీక్ష



**- పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ**
**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 25:ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసింది .పరీక్ష ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కలిసి గ్రామ పాలనాధికారుల పరీక్షను తనిఖీ చేశారు . పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ఇన్విజిలేటర్లతో పరీక్ష తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పరీక్షకు హాజరైన వారు, గైర్హాజరైన వారి వివరాలను, పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, బందోబస్తు ,తదితర అన్ని అంశాలను పరిశీలించారు.కాగా నల్గొండ జిల్లా నుండి గ్రామ పాలన అధికారుల పరీక్షకు 276 మంది హాజరు కావలసి ఉండగా 241 మంది పరీక్షకు హాజరయ్యారు. 35 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు . గ్రామ పాలనాధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అధనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ హరిబాబు, తదితరులు ఉన్నారు.

# భారత ఆత్మగౌరవాణి ట్రంప్ ముందు తాకట్టు పెట్టిన మోడీ

**- పి.ఓ.డబ్ల్యూ.జాతీయ నాయకురాలు సంధ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక)యుద్ధం వద్దని,యుద్ధంలో గెలుపోటములు ఉండవని,యుద్ధం కేవలం మనుషుల శవాలనే మిగులుస్తుందని,యుద్ధం వల్ల పాలక వర్గాల ప్రయోజనాలు తప్ప ప్రజలకు,ఇరు దేశాలకు ఏమీ మిగలదని,ఈ దేశ ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఎంతమంది చెప్పిన వినకుండా వారిని దేశ ద్రోహులు, పాకిస్తాన్ ఏజెంట్లు అని చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వం,అమెరికా అధ్యక్షుడు ట్రంపు యుద్ధం ఆగిందని ఎలా ప్రకటించాడు,అందుకు మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడు,ఆ తర్వాత యుద్ధం ఆపడం దేశ ద్రోహం కాదా అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) జాతీయ నాయకురాలు వి.సంధ్య ప్రశ్నించారు.అమెరికా వాడు ఆజ్ఞ వేయగానే యుద్ధం ఆపడం అనేది భారత దేశ ఆత్మ గౌరవాన్ని అమెరికా అధ్యక్షుని దగ్గర తాకట్టు పెట్టడమేనని సంధ్య స్పష్టం చేశారు.పహల్గాం ఘటన భద్రత వైఫల్యాలు,ఆపరేషన్ సింధూర్ లో దాగిన నిజాలు,మధ్యభారతంలో చేస్తున్న ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపాలనే అంశాలపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 మే 25 న ఆలేరు కె బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సు కు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.అనంతరం సంధ్య మాట్లాడుతూ..ప్రహల్గాం కాశ్మీర్లోయని చూడడానికి వెళ్లిన 4000 మంది పర్యాటకులకి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహించిందని, పహల్గాం ఘటనలో 26 మందిని చంపిన ఉగ్రవాదులు దేశం దాటి వెళ్తుంటే రక్షణ శాఖ ఏం చేసిందని,ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని,దాని తర్వాత ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చడం కోసం యుద్ధం చేస్తామని,పాకిస్తాన్ ని లేకుండా చేస్తామని,దేశం మొత్తాన్ని యుద్ధం పేరుతో అల్లకల్లోలానికి గురిచేస్తే,ఈ దేశంలో ఉన్న ప్రజా స్వామిక వాదులు శాంతికాముకులు యుద్ధమనేది ఇరువైపులా నష్టం చేస్తుందని యుద్ధం చేయడమనే నిర్ణయం మానుకోవాలని చెప్పినందుకు వారిని దేశద్రోహులుగా పాకిస్తాన్ చైనా ఏజెంట్లుగా బిజెపి ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియా యూనివర్సిటీతో ట్రోలింగ్ జరిపించిన నరేంద్ర మోడీఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు ఆపుతున్నట్లుగా ప్రకటించడం దానికి మోడీ మౌనంగా ఉండడం దేశ ద్రోహానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.ఈ దేశ విదేశాంగ విధానంలో అమెరికా అధ్యక్షుడు జోక్యం చేసుకోవడం భారతదేశం కంటే ముందే యుద్ధం ఆగిందని ప్రకటించడం అంటే,పూర్తిగా భారత దేశ ఆత్మగౌరవాన్ని అమెరికా ముందు తాకట్టు పెట్టడమేనని,ఎలాంటి బీ జే పీ నేడు తిరంగ్ యాత్రకు పిలుపు నివ్వడం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని స్పష్టం చేశారు.పహల్గాం ఘటనకి మూడు రోజుల ముందు బిజెపి ఎంపీ అయిన ప్రజ్ఞా ఠాగూర్ కి ఎం.ఐ.ఏ. కోర్టు ఉగ్రవాద నేరం కింద శిక్ష ఖరారు చేసింది,ప్రజ్ఞ ఠాగూర్ 45 మంది ముస్లింలను అతి



కిరాతకంగా బాంబు దాడిలో చంపింది,అలాంటి ఉగ్రవాదికి బిజెపి ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపించుకుంది, ఒకవైపు ఉగ్రవాదులకు తమ పార్టీలో అత్యున్నత స్థానాన్ని కల్పిస్తూ మరోవైపు ఈ దేశంలో ఉగ్రవాదాన్ని తుడిచివేస్తామని చెప్పడం బిజెపి ద్వంద్వవిధానానికి నిదర్శనమని,యుద్ధం పేరుతో బిజెపి చేసిన హడావిడి అంతా కేవలం బీహార్ ఎలక్షన్ల కోసం అని, దేశంలో ఎక్కడ ఎలక్షన్లు జరిగిన దానికి ముందు సరిహద్దుల్లో ఉగ్రవాద దాడిలో దేశ ప్రజలు, సైనికులు చనిపోతూనే ఉన్నారని పహల్గామైనా,పుల్వామా అయిన,దేన్నైనా బిజెపి ఎన్నికల కోసమే వాడుకుంటుందని,ఈ ఘటనను కూడా బీహార్ ఎన్నికల ఎజెండాగా వాడుకుంటుందని, అందులో భాగంగానే యుద్ధాన్ని ఆపడానికి కారణాలు చెప్పకుండా దేశమంతా తిరంగా యాత్ర పేరుతో బిజెపి విజయ యాత్ర చేస్తుంది,ఉగ్రవాదడిలో భర్తలను కోల్పోయిన భార్యలను వారి కుటుంబాలను పరామర్శించని మోడీ వాళ్ళ అంత్యక్రియలు కాకముందే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని,ఈ దేశ ప్రజల ప్రాణాలకు మోడీ ఇచ్చే విలువ ఇదేనా అని సంధ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు ఈ దేశ పౌరులపైనే ఆపరేషన్ కగార్ పేరుతో అంతర్యుద్ధాన్ని మోడీ అమిత్ షా కొనసాగిస్తున్నారని,వందల మందిని చంపి వేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని,మధ్యభారత అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి మావోయిస్టుల పేరుతో ఆదివాసులను,గిరిజనులను కిరాతకంగా చంపుతున్నారని, ఈ నరమేధాన్ని తక్షణమే ఆపివేయాలని,చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి మాట్లాడుతూ..ఆర్ ఎస్ ఎస్ ఎజెండా యే బీ జే పీ ఆచరణ అని,అందులో భాగమే నేడు దేశంలో నరమేధం కొనసాగుతున్నదని,రైతులు, కూలీలు అందరూ అవస్థలకు గురవుతుంటే మోడీ మాత్రం బడా కార్పోరేట్ ల సౌకర్యాలే ముఖ్యమని దేశ సంపదను లూటీ చేసి దోచి పెడుతున్నాడని ఆరోపించారు.సీపీఐ, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు ఎం.డీ.జహంగీర్ లు మాట్లాడుతూ..దేశ ద్రోహులు రాజ్యాం ఎలుతున్నారని,అందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా లేకపోవడం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించకపోవడమే అందుకు కారణమని అన్నారు.సైన్యాధికారిణి కల్నల్ ను ఉద్దేశించి మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి టెర్రరిస్టుల సోదరిని అని సంబోధిస్తూ మాట్లాడం



ఎంత దుర్మార్గం,ఇదేనా దేశ భక్తి అంటే అని నిలదీశారు.విప్లవకారుల పై, ప్రజా ఉద్యమాలకు మోడీ బీ జే పీ ప్రభుత్వ దమనకాండ ను తీవ్రంగా ప్రయోగించి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు.ముస్లింలు, క్రైస్తవులు ఇదేశస్తులు కారు అనే విధంగా బీ జే పీ విధానాలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ను నిర్మించి,మతోన్మాద బీ జే పీ మోడీ ప్రభుత్వం సాగిస్తున్న దేశ విద్రోహకరమైన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా నాయకులు మామిడాల సోమయ్య,ఆర్.సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు,చిర బోయిన రాజయ్య,సాదుల శ్రీకాంత్, బర్మ బాబు, మారుజోడు సిద్దేశ్వర్, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్,సమర సింహారెడ్డి,పద్మ శశిరేఖ,మాలోత్ సుగుణ, తమ్మడి మాధవి,సుంకే సుగుణ,దార సుగుణ,చిర బోయిన భద్రమ్మ, చిర బోయిన లక్ష్మి, బోయిన లక్ష్మి,గడ్డం ధనూజ,ఎర్ర మైసమ్మ,గడం లక్ష్మి,గడ్డం పద్మ, కొమ్మిడి లత,మాలోత్ మోతీలాల్,గడ్డం మంకయ్య,తమ్మడి రమేష్,ఎర్ర మల్లేష్, ఉచ్చంతల మల్లేష్,శికిలం కుమార స్వామి,షికిలం వెంకటేష్,బాలరాజు,ఎం. మధు,ఎం.బానుచందర్,ఎం.మహేష్, ఊరడి రామ చంద్రు,ఎస్.కె.లతీఫ్, చెక్క వెంకటేష్,ఎం. ఏ. ఎగ్ బాల్, దూపటి వెంకటేష్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, వడ్డేమాన్ బాలరాజు, దార యాదగిరి, దార భాస్కర్, కుర్రి మార్కండేయ, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కల్లెపు చంద్రయ్య,కల్లెపు నిశాంత్, కల్లెపు నరసింహులు, సిద్ధంకి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఉద్యోగ భద్రత సంక్షేమం సీఐటీయూ తోనే సాధ్యం

సదాశివపేట, మే 25, (తెలంగాణ పత్రిక) ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమలో ట్రేడ్ యూనియన్ నాయకత్వాన్ని ఆదరించండి. బి ఎం ఎస్, కేపీస్ సంఘాలు కార్మికులకు చేసింది ఏమీ లేదు.సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్దాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో కార్మికుల ఉద్యోగ భద్రత సంక్షేమం యాజమాన్యంపై పోరాడాలంటే కార్మిక చట్టాల పట్ల అవగాహన ఉన్న అపార ట్రేడ్ యూనియన్ అనుభవం ఉన్న చుక్కా రాములు గారి నాయకత్వాన్ని బలపరచాలని కార్మికులను మోసం చేస్తే బిఎంఎస్ కెపిఎస్ సంఘాలు పరిశ్రమలో కార్మికులకు చేసింది ఏమీ లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈరోజు సదాశివపేట పట్టణం గురు నగర్ కాలనీ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన జరిగే ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో సిఐటియు చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ పరిశ్రమలో కార్మికులకు అనేక రకాల సౌకర్యాలు సాధించి పెట్టడంలో సిఐటియు ముందంజలో ఉంది అన్నారు.2007 అగ్రిమెంట్లో దసరా కామన్ హాలిడే ,స్వీట్ బాక్స్ ,గ్రేడ్ల చేంజులు మొట్టమొదటిసారిగా వీడియో అమౌంట్ పెంచడం, అనేక అంశాలు చుక్క రాములు గారు సాధించారు . యాజమాన్యంపై నికరంగా నీతిగా నిజాయితీగా పోరాడే ఏకైక సంఘం సిఐటి అని ఆయన అన్నారు పరిశ్రమలో బిఎమ్ఎస్ కెపిఎస్ సంఘాలు కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారికి చేసింది ఏమీ లేదు అన్నారు ఏ రోజు కూడా ఈ సంఘాలు యజమానియం పై పోరాడిన చరిత్ర లేదు అని అన్నారు ఎంఆర్ఎఫ్ కార్మికులు ఈ సంఘాల మాటలు నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు . ఎంఆర్ఎఫ్ కార్మికులు అపారమైన ట్రేడ్ యూనియన్ అనుభవం ఉన్న చుక్కా రాములు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు భవిష్యత్తులో మంచి అగ్రిమెంట్ సాధించాలన్న మంచి



సౌకర్యాలు రావాలన్నా చుక్క రాముల తోనే సాధ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జయరాజ్ సిఐటి ఎంఆర్ఎఫ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నర్సింలు కృష్ణమూర్తి రమేష్ రెడ్డి శ్రీనివాస్ హాజీ మనోహర్ రాములు పరశురాం గౌడ్ లక్ష్మయ్య వెంకటేశం నవాబ్ అంజిరెడ్డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# సింధు హాస్పిటల్ హెల్త్ క్యాంప్



**- బిజెపి విజయేంద్ర సింగ్ ఆధ్వర్యంలో,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 25,మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ శ్రీ నాగసాయి దేవాలయంలో బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సింగ్ ఆధ్వర్యంలో సింధూ హాస్పిటల్ వారు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది,లక్ష్మీ నగర్ , ఓంకార నగర్ బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని , రక్త పరీక్షలు , ఇతర ఆరోగ్య పరీక్షలు చేసుకొని, డాక్టర్ నీ సంప్రదించి , వారి సూచన మేరకు హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేస్తామని వారు తెలిపారు, ముఖ్యంగా నీరుపేదలకు ఈ హెల్త్ క్యాంప్ ఎంతగానో తోడ్పాటును ఇచ్చింది ,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాచమళ్ల నాగులు గౌడ్ , మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , దేవాలయ కమిటీ చైర్మన్ పర్నంది నాగులు , బీజేపీ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు , బీజేపీ నాయకులు గణేష్ ముదిరాజ్ , రత్నకుమార్ , ప్రభాకర్ , భాషా , శ్రీనివాస్ , రాము , మల్లేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా బాధితుల సంగం సమావేశం

మందమర్రి టౌన్ మే 25 (తెలంగాణ పత్రిక) మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన సహారా ఇండియా బాధితుల సంఘం సమావేశమై ఈ క్రింద పేర్కొనబడిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సహారా బాధితుల సంఘం సభ్యుడు చిలుక సంజీవ్ మాట్లాడుతూ సహారా డబ్బులు విషయంపై మందమర్రి ఏజెంట్ డి. శ్రీనివాసరావు, మేనేజర్ ఎస్. టి. రావు ను నిలదీయగా గత ఐదు నెలల క్రితం లీగల్ నోటీసులు జారీ చేశారు.. అంటే అడిగితే న్యాయానికి సంకెళ్లు వేస్తారా మీరు?? ఇది ఎక్కడి న్యాయం?? చట్టానికి కళ్ళు ఉన్నాయని నిరూపిస్తాం. వందమంది దోషులు తప్పించుకున్నా పరవాలేదు గాని ఒక నిర్దోషికి మాత్రం శిక్ష పడకూడదు భారతీయ శిక్ష స్మృతి ప్రకారం అని పేర్కొన్నారు. ఈ విషయం పై త్వరలో జిల్లా కలెక్టర్, రామగుండం సిపి పోలీస్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వినతి పత్రం అందజేసి. అనంతరం ధర్నాలు రాస్తారోకలు గ్రామాల నుంచి మండలాల వరకు మండలం నుంచి జిల్లా వరకు జిల్లా నుంచి రాష్ట్రం వరకు పోరాడి మా డబ్బులు మాకు తెచ్చుకునే దిశగా ఎంత దూరమైనా వెళ్తామని పేర్కొన్నారు. అలాగేసింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జల్లి వెంకటయ్య మాట్లాడుతూ సహారా ఇండియా సంస్థలో కాలపరిమితి పూర్తి అయిన ఖాతాదారులకు వెంటనే సహారా సంస్థ డబ్బులు చెల్లించాలి. అలాగే బెల్లంపల్లి మంచిర్యాల నస్పూర్ కాలనీలో ఉన్నటువంటి సహారా ఇండియా మేనేజర్లకు బాధితుల డిపాజిట్లు వెంటనే చెల్లించే విధంగా కృషి చేయాలని వినతి పత్రాలు ఇవ్వడానికి తీర్మానం చేయనైనది.సంవత్సరాల తరబడి సహారా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ డిపాజిట్లు చెల్లించకపోవడం వలన వృద్ధులు వితంతువులు సీనియర్ సిటిజల్లు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు మరియు ఇతరులు చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇట్టి విషయంపై కూడా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి అదేవిధంగా బెల్లంపల్లి చెన్నూరు మంచిర్యాల శాసనసభ్యులకు కూడా సహారా బాధితుల పక్షాన వినతి పత్రాలు సమర్పించి బాధితులను ఆదుకునే విధంగా కృషి చేయాలని కోరుతూ తీర్మానించడమైనది.ఇట్టి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సహారా బాధితుల సంఘం సభ్యుడు చిలుక సంజీవ్, సింగరేణి విశ్రాంత



ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, డి. రాజమౌళి నస్పూర్, డి. కొమురయ్య గంగారం, వెంబడి రాజేందర్ బెల్లంపల్లి, బొల్లు రాంబాబు మందమర్రి, దండు మల్లయ్య, యాదన్న, రాజమల్లు, సదానందం, నోముల వెంకన్న, సత్యనారాయణ, అజారుద్దీన్, ఓదేలు తదితరులు మరియు మహిళా సహారా బాధితులు పాల్గొనడం జరిగింది.

# శాఖాహారం తిందాం ఆరోగ్యంగా ఉందాం...

**- పిఎస్ఎస్ఎమ్ ఊరుకొండ పేట**

ఊరుకొండ మే 25 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట పిఎస్ఎస్ఎమ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఊరుకొండ పేట, ఊరుకొండ, ముచ్చర్లపల్లి, తిమ్మనపల్లి, రేవల్లి లో అహింసపై ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం రేవెల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ పిరమిడ్ మాస్టర్లచే ధ్యాన సందేశం అందించడం జరిగింది.ర్యాలీలో శాఖాహారం తిందాం ఆరోగ్యంగా ఉందాం అంటూ నినాదాలు చేస్తూ, ప్రజలకు ధ్యానం పై అవగాహన కలిగిస్తూ, శాఖాహార భోజనంతో ఆయురారోగ్యాలతో ఉండొచ్చని, అహింస గురించి గురువులు ప్రముఖులు శాస్త్రవేత్తలు మరియు వివిధ మతాల సందేశాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ గురు మహారాజ్ శ్రీశ్రీశ్రీ సదానంద మహాయోగ్య ఆశీస్సులతో, పితామహ బ్రహ్మర్శీ సుభాష్ పత్రీజీ దివ్యస్ఫూర్తితో ఊరుకొండపేట పీఎస్ఎస్ఎమ్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించామని, ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, డబ్ల్యూహెచ్ఓ ప్రకారం 159 రోగాలు కేవలం మాంసాహారం తినడం వల్లనే వస్తాయని అన్నారు. అహింస గురించి గౌతమ బుద్ధుడు బ్రహ్మర్శీ పత్రీజీ అలాగే మహాభారతంలో కూడా అహింస గురించి ఉందని అన్నారు. అలాగే ఉరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి శనివారం సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు ఉచిత ధ్యాన శిక్షణ నిర్వహించబడునని మరియు కుర్వగడ్డ పల్లి మీనాంబరం పరుషవేధిశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి సోమవారం సాయంత్రం 7 గంటల నుండి 10 గంటల వరకు ఉచిత ధ్యాన శిక్షణ, రుద్రాభిషేకం, భజన, అన్నదానం వసతి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ పిరమిడ్ ధ్యాన మందిరం ఊరుకొండ పేట చింతల మధుసుదన్ రెడ్డి, పవనపుత్ర పిరమిడ్ ధ్యాన మందిరం ఊరుకొండ పేట చింతల రవీందర్ రెడ్డి,



చంద్ర బాగమ్మ. అలాగే బి.గోపాల్ పి పర్వతాలు, ఓర్సు యాదయ్య, బీ జంగయ్య, కొండా రవీందర్, జి శ్రీనివాసులు, ఎం బుచ్చయ్య, పి కృష్ణయ్య అలాగే ముఖ్య అతిథులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# సంగారెడ్డి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లో 14 మంది డిబార్



సంగారెడ్డి మే 25 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...... సంగారెడ్డి జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు ఆదివారం 14 మంది డిబార్ అయినట్లు జిల్లా ఇంటర్ అధికారి గోవిందరావు తెలిపారు. మాల్ ప్రాక్టీస్కు పాల్పడిన తొండగా ఫ్లయింగ్ స్క్వేర్ సిబ్బంది డివైన్మెంట్ చేసినట్లు తెలిపారు. ఎగ్జామ్లో హాజరైన వారు 4. 492 మందికి. 4.213 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. 93.79 శాతం విద్యార్థులు హాజరైనట్లు గోవిందరావు వివరించారు. విద్యార్థులకు మొదలే మంచిగా చదువుకోవాలని చెప్పామని ఇలాంటి డిపార్ కాకుండా చదువుకొని ముందున్న పరీక్షలను మంచిగా రాయాలని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ప్రతిభ కనబరిస్తే మంచిగా రాస్తారని ఆయన తెలిపారు.

# రెడ్ క్రాస్ భవన నిర్మాణం, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ అభ్యర్థన మేరకు రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయం,బ్లడ్ బ్యాంక్ భవనాల నిర్మాణం కోసం ఆదివారం రోజున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేయడం జరిగింది.జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్.గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ.రెడ్ క్రాస్ సంస్థకు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సొంత భవనాలు ఉన్నాయని.పలుచోట్ల బ్లడ్ బ్యాంకులు కూడా ఉన్నాయన్నారు.మన జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ కు కార్యాలయంతో పాటు బ్లడ్ బ్యాంక్ లేక అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి,తలసేమియా బాధితులకు సహాయ, సహకారాలు అందించడంలో చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.ప్రభుత్వం గనక స్థలం కేటాయించినట్టయితే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యాలయ భవనం,బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కోరారు.ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి మాట్లాడుతూ.బ్లడ్ బ్యాంక్ జిల్లా ప్రజలకు చాలా అవసరమని త్వరలోనే అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని చూసి బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి స్థలం కేటాయించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ,జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మహేందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి డి.అంజయ్య,రెడ్



క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్.షేక్.హమీద్ పాశ,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్,పక్కిర్ కొండల్ రెడ్డి,మహమ్మద్ ఇలియాస్,చల్ల గురుగుల రఘుబాబు,లయాక్ అహ్మద్,పట్టణ కమిటీ చైర్మన్ ఎల్లంకి పురుషోత్తం రెడ్డి,కె.చంద్ర శేఖర్,బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం



**- తెలంగాణ రాష్ట్రంలో రైతుల గోస...!**
**- కొనుగోళ్లు ఆలస్యం చేయడమే నష్టానికి కారణమా...?**

వనపర్తి జిల్లా పెబ్బేరు మే 25 తెలంగాణ పత్రిక: పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్ల కల్లాల్లోకి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం, మండల అధ్యక్షులు వనం రాములు ఆద్వర్యంలో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం, ప్రభుత్వం తమ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోగా కవర్లు కూడా అందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు. ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం. చేతికి అందేలోగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసి ముద్దైందనీ గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులను, ప్రభుత్వాన్ని కోరుతోన్న అన్నదాతలు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్, వడ్డే ఈశ్వర్, సాయి, రామకృష్ణ, వేణు విశ్వరూపం, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, నాగిరెడ్డి, మోహన్, మధు, మొగులయ్య, మూర్తి, వీరస్వామి, రఘు, మల్లికార్జున, కొండల్ ఓంకారీ హర్షవర్ధన్ వేణు, మన్యం రైతులు పాల్గొన్నారు

# సిపిఐ 23వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

**- సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 25: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహాసభ కరపత్రాన్ని ఆదివారం ఇందిరానగర్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని బ్రిటిష్ వలసవాదుల నుండి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్రోద్యమంలో పాల్గొని కీలక భూమిక పోషించిన పార్టీ సిపిఐ అని దేశం కోసం దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను ముందుండి నడిపిందని పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన ఘనమైన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు.దున్నేవాడికే భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసంవెట్టి చాకిరి,విముక్తి కోసం, బానిసత్వం పోవాలని విరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాట రహితంగానికి సిపిఐ నాయకత్వం వహించిందని 10 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచిన పార్టీ అని 4,500 మంది అమరవీరుల ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. మహాసభలు ఈనెల 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ లోని మధు గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రారంభమవుతాయని ఈ యొక్క ప్రారంభానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ లు హాజరవుతారని అన్నారు.ఈనెల 27, 28 తేదీలలో జరిగే మహాసభల్లో 300 మంది జిల్లాలో ఎంపిక కాబడ్డ ప్రతినిధులు పాల్గొంటారని ఈసభలలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు రెండు రోజులపాటు సుదీర్ఘంగా



చర్చించి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తారని మహాసభల జయప్రదం కి కార్యకర్తలుకృషి చేయాలని బోయిని తిరుపతికోరారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో గంగిపల్లి శంకర్ ఇంద్రనగర్ గ్రామ శాఖ కార్యదర్శి అల్వాల మనోజ్ ఏ సతీష్ నరసయ్య నరేష్ నవీన్ అల్వాల శేఖర్ లు పాల్గొనడం జరిగింది

# నల్లగొండ ఆరెంజ్ క్రికెట్ జట్టు ముందంజ

.యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక ) భువనగిరి పట్టణం లోని స్థానిక ఎస్ ఎన్ ఎల్ ఎస్ కాలేజ్ లో నిర్వహిస్తున్న నల్లగొండ క్రికెట్ అసోసియేషన్ ఇంట్రా డిస్టిక్ 2 డే లీగ్ మ్యాచ్ లో ఆదివారం జరిగిన నల్లగొండ ఆరెంజ్ - నల్లగొండ ఎల్లో క్రికెట్ జట్ల మధ్యలో మొదట బ్యాటింగ్ చేసిన నల్లగొండ ఏళ్లో క్రికెట్ జట్టు 141 పరుగులు చెందించడం జరిగింది.తదుపరి నల్లగొండ రెడ్ తన మొదటి 209 పరుగులు చేసింది 68 పరుగుతో ముందంజలో వుంది.ఈ జట్టులో మనీష్ 93 పరుగులు చేయగా, జష్వంత 17 బల్ లో 50 పరుగులు సాధించారు.వీరిని ఎన్ డి సి ఏ సెక్రెటరీ అమీన్ బాబా,అసోసియేషన్ సభ్యులు షఫీ ఉద్దీన్,బుచ్చి బాబు,సతీష్ కుమార్ కోచ్ సతీష్ మరియు ఇంచార్జి సతీష్,అబోతుల కేతన్ అభినందించారు.రేపు రెండవ ఇన్నింగ్స్ ఉదయము 9 గలకు ఎస్ ఎన్ ఎల్ ఎస్ డిగ్రీ కాలేజ్ భువనగిరిలో కొనసాగును అని తెలిపారు



# రక్తదానం చేద్దాం- ప్రాణదాతలుగా నిలుద్దాం



**- 4కే ఫిట్నెస్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**
**- రక్తదానం గొప్ప సేవ అంటున్న మధుకర్ రెడ్డి**
**- యువత, సంఘసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం**

షాద్‌నగర్, మే 25 (తెలంగాణ పత్రిక): రక్త కొరతతో అమూల్యమైన ప్రాణాలు నష్టమవుతున్న పరిస్థితిని మార్చేందుకు షాద్‌నగర్‌లోని 4కే ఫిట్నెస్ క్లబ్ ముందుకొచ్చింది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి శిబిరం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ%ో% "ఒక్కొక్కరము ఏడాదిలో ఒక్కసారి రక్తం ఇచ్చినా రాష్ట్రంలో రక్త కొరత సమస్య తీరుతుంది. ఒకరి జీవితం నిలబెట్టడం కంటే గొప్ప పని మరొకటి లేదు" అన్నాడు. శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసీమియా బాధితులు, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్ర చికిత్సలు చేయించుకునే వారికి అందజేయనున్నారు. యువ నాయకుడు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ%ో% "ఇలాంటి కార్యక్రమాలు యువతకు ప్రేరణ కలిగిస్తాయి. 4కే ఫిట్నెస్ క్లబ్ తలపెట్టిన ఈ రక్తదాన శిబిరం అభినందనీయం" అన్నాడు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: రఘువీర్ రెడ్డి, ముక్తేశ్వర, వంశీ గౌడ్, వేణు గోపాల్, కోట భరత్, హాజిపల్లి నవీన్, కుర్వగడ్డ భాను, మధుసూదన్ రెడ్డి, ఉదయ్ గని, పీకేపీ, సాయి, అజ్మీర్, రఫీక్, సాత్విక్, సురేష్, చరణ్, కృష్ణమోహన్, సతీష్ తదితరు

# వారం రోజులు గడుస్తున్న ఇంటికి చేరని వంట గ్యాస్..




**- హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం... పండుగ పూట పస్తులున్న వినియోగదారులు..**

వీణవంక ప్రతినిధి,మే 25( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా వీణవంక గ్రామంలో వారం రోజులు గడుస్తున్న ఇంటికి చేరని గ్యాస్ బండ. వీణవంక మండల కేంద్రంలో గత నాలుగు రోజులు నడుస్తున్న బీరన్న ఉత్సవాల భాగంగా గొల్ల,కురుమ ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొనగా, చుట్టాల రాకతో గ్యాస్ వినియోగం పెరగగా, గత మూడు రోజుల క్రితం బుక్ చేసినప్పటికీ, క్యాష్ మెమో వచ్చినప్పటికీ వినియోదారుడికి గ్యాస్ అందించని దుస్థితికి హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ చేరుకుంది. పండుగ పూట తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని వినియోదారులు వాపోతున్నారు. గ్యాస్ ఏజెన్సీ ని ఎన్నిసార్లు సంప్రదించిన గ్యాస్ రాలేదని, ప్లాంట్లో ప్రాబ్లం ఉందని అబద్ధాలు చెప్పడం తప్ప, గత రెండు సంవత్సరాలుగా గ్యాస్ ఏజెన్సీ ని సరిగ్గా నడపలేక, వినియోగదారులకు, బుక్ చేసిన గ్యాస్ కొరకై ప్రతినిత్యం నరకం చూపిస్తున్నారు. కానీ, బ్లాక్ దందాకు తెరలేపి,1300 గ్యాస్ బండ విక్రయించడం జరుగుతుందని వినియోగదారులు గుసగుసలాడుతున్నారు. మూడు రోజులైనా గ్యాస్ అప్లై చేయని, ఏజెన్సీ పై జిల్లా అధికారులు చర్య తీసుకుని, ప్రతినిత్యం గ్యాస్ అందుబాటులో ఉండేలా చర్య తీసుకుని, సామాన్యుడికి సైతం గ్యాస్ అందించే దిశగా ప్రయత్నం చేయాలని, వెంటనే బుకింగ్ అయిన గ్యాస్ డెలివరీ చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

# తల్లాడ మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / తల్లాడ మే 2తల్లాడ పట్టణానికి చెందిన షేక్ మస్తాన్ మరోసారి నూతన కమిటీ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. ఆదివారం తల్లాడ మసీదు లో జరిగిన కమిటీ సమావేశంలో ముస్లిం సోదరులు మరోసారి ఏకగ్రీవంగా మస్తాన్ ను ఎన్నుకున్నారు. ముస్లిం సోదరులకు అందుబాటులో ఉంటూ ముస్లింలకు సేవలందించడంలోనూ నమ్మకంగా పనిచేస్తున్న షేక్ మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, కమిటీ సభ్యులుగా షేక్ మెహారాజ్, రోబో,డాక్టర్ సైదా, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.

# మామిడిమడ శివారు భూముల్లో సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి

**- భూ పోరాట సాధన కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం.**



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 25 తెలంగాణ పత్రిక: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నాయకత్వంలో సిపిఎం జిల్లా బృందం ఖిల్లా గణపురం మండలం షాపూర్ శివారు, మామిడిమడ శివారు భూముల్లో సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని భూ పోరాట సాధన కమిటీ ,మరియు వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో న నాలుగు నెలలుగా ఆందోళన నిర్వహిస్తున్న పాదయాత్రలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైనది కాదని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ గారు పర్యటించడం జరిగింది. భూ పోరాట కేంద్రాలైన వినికితాండ, కర్నే తండాల్లో సభలు జరిపి దాదాపు రెండు వందల యాభై సంవత్సరాలుగా సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని సీలింగ్ చట్టం ప్రకారం రాజ బహదూర్ కు ఉన్న పట్టాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. దున్నేవారికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దున్నేవాడికి భూములు దక్కాలి రాజా బహదూర్ బినామీలను తరిమికొట్టాలి, ఒక వ్యక్తి పేరా 480 ఎకరాలు ఉండడం సీలింగ్ యాక్ట్ కు విరుద్ధం. భూ అక్రమాల వెనక పెద్దల హస్తం ఉన్నది. జిల్లా కలెక్టర్ గారికి, ఆర్డిఓకి, సీసీఎల్ఏకి ఫిర్యాదు చేసిన స్పందించడం లేదు. భూ అక్రమదారులకు అండగా ఉన్నారా? సీలింగ్ చట్టాన్ని అమలు జరిపి గిరిజనులకు భూములు ఇస్తారా తేల్చాలి. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్, సిసిఎల్ఏ, ఆర్డీవో, వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి స్పందించి గత 250 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని లేనిచో దశలవారి ఉద్యమాలు సమశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఉద్యమాల ద్వారానే భూముల హక్కులను సాధించుకోవాలి జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి. దున్నేవాడికే భూములు దక్కా లని డిమాండ్ చేశారు. కొందరు ఆక్రమణదారులు గిరిజనుల భూములపై కన్నేశారు. ఒక వ్యక్తి పేరు 480 ఎకరాల భూమి ఉండడం సీలింగ్ యాక్ట్ కు విరుద్ధం. ఖిల్లా ఘనపూర్ ప్రాంతంలోని రాజా బహదూర్ బినామీలను తరిమికొట్టి గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములను సాధించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల పరిధిలోని 8 గిరిజన తండాలకు చెందిన 800 గిరిజన కుటుంబాలవి 480 ఎకరాల భూములను రాజా బహుదూర్ బినామీలు వచ్చి భూములు కబ్జా చేసుకునే ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, భూ పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సిపిఎం సంపూర్ణ మద్దతిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గిరిజన కుటుంబాలను కలిసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాల అడిగి తెలుసుకున్నారు. కుటుంబాలతో ఆయన మాట్లాడుతూ ఐదు తరాలుగా ఈ ప్రాంతంలోని 800 గిరిజన కుటుంబాలు 480 ఎకరాలను సాగు చేసుకుని జీవిస్తుంటే కొంతమంది భూములను కబ్జా చేసుకోవడానికి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల పోరాటం తీవ్ర రూపం దాల్చకముందే సాగు చేస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏండ్ల తరబడి గిరిజన కుటుంబాలు కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వోల చుట్టూ పట్టా కోసం తిరిగి డబ్బులు ఖర్చు చేసుకున్నారు. తప్ప భూములు సొంతం కాలేదని ఆయన అన్నారు. కలెక్టర్ గిరిజనుల విన్నపాన్ని సీసీఎల్ ఎ కు పంపినా అక్కడి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం చూస్తుంటే ఈ పాలకులు ఎవరి పక్షాన ఉంటున్నారో తెలుస్తుందని ఆయన మండిపడ్డారు. గిరిజనులు ఐక్యమత్యంతో ఉండి పట్టాలు సాధించుకునే దాకా సిపిఎం వారికి అండదండలు ఇస్తుందని అన్నారు. సాగు భూములు తప్ప ఇతర ఆస్తులు లేని అమాయక గిరిజనులను చూసి బడా భూస్వాములు ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. కబ్జాదారుల పక్షమే పాలకవర్గాలు ఉండడం విచిత్రమన్నారు. వందల కుటుంబాలు సాగు చేసుకుని జీవిస్తున్న వీరి బతుకులపై భూస్వాములు కుట్రలు పన్నుతున్నారని ఆయన అన్నారు. గుట్టలు లోయలుగా ఉన్న భూములను తమ రక్తం చెమట తీసి చదును చేసి సాగుభూములుగా మార్చుకున్న గిరిజనులకు పట్టాలు అంటే ఏమిటో తెలియక పోవడం వల్లే ఇన్నాళ్లు గుడ్డిగా బతికారని ఆయన అన్నారు. గిరిజనుల కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొంతమంది వీరి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజావారి పేరా రికార్డు లేనప్పటికీ దొంగ పత్రాలు సృష్టించి భూములపై హక్కులు పొందే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ కాగితాలు సృష్టించక ముందే రైతులు మేలుకొని ఉద్యమాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఎండోమెంట్ భూదాన్ ఉద్యమాలనే టార్గెట్ చేస్తూ భూ బకాసురులు భూములను ఆక్రమించుకుంటున్నారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా సీలింగ్ యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ బడా భూస్వాములయైన రాజా బహదూర్ బినామీలకు ఇంత పెద్ద మొత్తంలో భూములు ఉండడం విచిత్రమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న గిరిజన తండా వాసులకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దున్నే వాడికి భూమి కావాలనీ తండావాసులంతా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎరుపులోనే మెరుపు ఉన్న త్యాగాల ఎర్రజెండా తమ భూముల హక్కుల కోసం చేస్తున్న పోరాటాలకు ఎల్లప్పుడు అండదండలు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

# రసమయి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం...

**- తిమ్మాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 25:ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యాలని, అవాస్తవాలని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఎల్ఎండి కాలనీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయంపై వివరణలు ఇచ్చారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, గ్రామసభల సమక్షంలోనే అర్హులైన వారిని ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు. ఇళ్ల మంజూరు పేరిట ఎవరి వద్దనూ ఏవిధమైన అనవసరమైన డబ్బులు తీసుకోలేదని బలంగా నొక్కి చెప్పారు. "ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చెప్పడం రసమయి బాలకిషన్ రాజకీయ పద్ధతి. ఇది ప్రజలను భ్రమింపజేసే ఒక మహత్తర ప్రయత్నం మాత్రమే" అని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం సమయంలో కొందరు ప్రత్యేక వర్గాల వారికి మాత్రమే ఫార్మ్ హౌస్లు మంజూరు కాగా, ప్రస్తుతం అర్హత కలిగిన నిజమైననిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని వివరించారు. "గోసి గొంగడి ఉండి ఉంటే వారికి కూడా ఇల్లు వచ్చేది. కానీ గత ప్రభుత్వం వారు వారికి , కొందరు పెద్దలకు ఫార్మ్ హౌస్లు ఇచ్చారు" అని ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. రామకృష్ణాపూర్ కాలనీలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల గురించి రసమయి ఇప్పుడు మాత్రమే మాట్లాడటం విచిత్రమని, పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి కూడా ఆ ఇళ్లను ఎందుకు పూర్తి చేయించలేకపోయారని ఆయన విమర్శించారు. మానకొండూర్ కు పట్టిన ఈ దయ్యం సీసాలో బంధించినా, సీసా నుంచే వేదాలు వినిపిస్తున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళల ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి ప్రజాహిత పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస పథకాలు కూడా త్వరలో పూర్తిస్థాయిలో అమలవుతాయని ఆయన చెప్పారు. ధాన్య కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుసంఘటితంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతోందని, తరుగు, కోత, తూకాల్లో మోసాలు జరగకుండా కఠినంగా పర్యవేక్షిస్తున్నామని, జాప్యం లేకుండా చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, పోలు రాము, మాచర్ల అంజయ్య, ఎలకపల్లి సంపత్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు... ఎంపికైన గట్ల మల్యాల విద్యార్థిని

**- రూ.6 వేలు రవాణా ఖర్చుకు అందించిన పూర్వ విద్యార్థులు**
**- ఈనెల 27 నుంచి చండీఘర్ లో పోటీలు**




నంగునూరు, మే 25 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షణ్ముఖ ప్రియ సాఫ్ట్ బాల్ జాతీయ పోటీలకు ఎంపికైంది. ఈనెల రెండవ తేదీ నుంచి నాలుగవ తేదీ వరకు జగిత్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ క్రీడా పోటీలలో గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షణ్ముఖప్రియ, బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, ఎస్.కిరణ్మి, బానోతు షణ్ముఖ ప్రియ, డి.అను, బి.అశ్విని బి.హరిణి ప్రియ, బి.అఖిల అనే విద్యార్థులకు సాఫ్ట్ బాల్ క్రీడలో ఫిజికల్ డైరెక్టర్ పాఠశాల దర్శనాల రాజకుమార్ శిక్షణ ఇచ్చారు. దీంతో వీరంతా ఏప్రిల్ 26వ తేదీన గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరితో పాటు సిద్దిపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులందరికీ ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే ఒకటవ తేదీ వరకు గట్ల మల్యాలలో శిక్షణ శిబిరం నిర్వహించారు. వీరంతా ఈనెల రెండవ తేదీ నుంచి నాలుగవ తేదీ వరకు జగిత్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వీరిలో అత్యంత ప్రతిభ కనబరిచిన షణ్ముఖ ప్రియ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈనెల 27వ తేదీ నుండి చండీఘర్ లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో షణ్ముఖ ప్రియ తెలంగాణ రాష్ట్రం తరపున ఆడుతుంది. షణ్ముఖ ప్రియ ప్రతిభను గుర్తించిన గట్లమల్యాల ఉన్నత పాఠశాల 1999-20 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆమె జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు చండీఘర్ వెళ్లి రావడానికి అవసరమైన రవాణా ఖర్చులకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దీంట్లో భాగంగానే పూర్వ విద్యార్థులు అయిన సతీష్, ప్రవీణ్, రాజేశం, రవీందర్, యాదగిరి, సంపత్ తదితరులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేశ్, ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల రాజకుమార్, ఉపాధ్యాయుడు నోముల లింగం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బి.సరోజన సమక్షంలో షణ్ముఖ ప్రియకు ఆదివారం రూ.6,000 సహాయం అందించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా వారు షణ్ముఖప్రియను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో గట్లమల్యాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించి సహాయం చేసిన యువకులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు పాఠశాలకు, గ్రామానికి కు మంచి పేరు తెస్తారని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారిన దోమకొండ ఎంపీడీవో కార్యాలయం



కామారెడ్డి , మే 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యాలయంగా మార్చేస్తున్న అధికారులు శుక్రవారం దోమకొండ మండల పరిషత్ కార్యాలయానికి తెలంగాణ పిసిసి కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి రాగా స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మండల ప్రత్యేక అధికారిని జ్యోతి లు ఇంద్రకరణ్ రెడ్డి కి ఎంపీడీవో చాంబర్లో శాలువాతో ఘనంగా సన్మానించారు మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకునికి శాలువలతో సన్మానం చేయడం ఏమిటని మండలంలోని మేధావులు యువకులు ప్రశ్నిస్తున్నారు ఇకముందైన ఇలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని వారు బస్ కోరుతున్నారు

## శ్రీ లక్ష్మీ గణపతి ( కొత్త బస్టాండ్ ) ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు



కామారెడ్డి, మే 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీని ఆదివారం ఉదయం 11 గంటలకు కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ధర్మకర్త రాజన్న గారి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుడి అభివృద్ధి తో పాటు గుడికి వచ్చే భక్తులకు పలు సౌకర్యాలు కల్పించేందుకు ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఈ కమిటీలో ఆమెతోపాటు రాజన్న గారి శ్రీకాంత్, ఆబోతుల పద్మ, సోమ దత్త చాటో ఉపాధ్యాయ, రాజన్న గారి వరాలు, రాజన్న గారి వెంకటేష్, జక్కుల వనిత, మగ్గిడి శ్రీనివాస్, తోకల రమ, డాకూరి మోహన్, కనకంటి హరీష్ ( చిన్న ) , జొన్నల వేణు, విట్టల్ ముదిరాజ్ ( ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ) నరసవ్వ, రాజన్న గారి అండాలు, కే ఉష, ఎం రమేష్, ఎం శ్రీనివాస్, మణి ప్రసాద్, సంతోష్ శర్మ, పోత గోని నారా గౌడ్, రాచర్ల నవీన్ కుమార్ చాట్ల వేణుగోపాల్, లక్ష్మీకాంత్, వడ్నాల శంకర్ తదితరులతో కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష ప్రశాంతంగా జరిగింది



**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, మే 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో గ్రామ పాలన అధికారుల ఎంపిక పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గ్రామ పాలన అధికారుల స్క్రీనింగ్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ పరీక్షలో 401 మంది అభ్యర్థులకు గాను 377 మంది హాజరయ్యారని, 24 మంది ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు: పూల రవీందర్**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 25) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర పేరిట నామకరణం చేసి కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక,ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా జూన్ 8న జరగబోయే మాలల ఆత్మీయ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాల తో, ఆటపాటలతో, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సంతోషంగా పాల్గొనాలని,రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, మాలల హక్కులను కాపాడుకొనుటకు భవిష్యత్తులో ముందుకు ఏ విధంగా పయనిద్దామని, భవిష్యత్తు కార్యాచరణ కూడా అందరూ కలిసి నిర్దేశించుకోవాలని, దాని కొరకు మాల లు అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, ఈ జిల్లా వ్యాప్త ఆత్మీయ సమ్మేళనం మనందరికీ ఒక వేదిక అని, సమ్మక్క సారక్క జాతర, మహా కుంభమేళాలను తలపించేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాలల మహా జాతర జరగాలని, ఈరోజు ఆవిష్కరించిన కరపత్రం ప్రతి ఇంటి తలుపు తట్టాలని, జిల్లాలో ఉన్న మాల కుటుంబాలు ప్రతి ఒక్కరూ జూన్ 8న జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం. కల్పన, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు వాసు మల్ల.గౌతమ్, కొత్తగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బెజ్జం. స్వర్ణలత, కొత్తగూడెం



నియోజకవర్గం అధ్యక్షులు పగిడిపల్లి.శ్రీకాంత్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ పిల్లి. రవివర్మ, పిఎన్ మూర్తి, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దేగల. శివ, బడికల.శ్రవణ్, పొక్కిలి. నారాయణ, రాజు తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- గురువులను సన్మానించిన విద్యార్థులు**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మే 25) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని శనిగరం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం,గత స్మృతులు,కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో శనిగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శనిగరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 25 తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు,ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు,ఉద్యోగాల్లో కొందరు,సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే తలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, తమ కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా



పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు, పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు గురువులకు పాదపూజ,ఆత్మీయ సన్మానం చేసి సాయంత్రం వరకు అక్కడే గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధ్యానం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం

**- తెలంగాణ రాష్టంలో రైతుల గోస...!**
**- కొనుగోళ్లు ఆలస్యం చేయడమే నష్టానికి కారణమా...?**

వనపర్తి జిల్లా పెబ్బేరు మే 25 తెలంగాణ పత్రిక: పెబ్బేరు పట్టణంలోని చెలిమిళ్ల కల్లాల్లోకి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం, మండల అధ్యక్షులు వనం రాములు ఆద్వర్యంలో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దైన ధాన్యం, ప్రభుత్వం తమ ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోగా కవర్లు కూడా అందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు. ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన ధాన్యం. చేతికి అందేలోగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో తడిసి ముద్దైందనీ గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు. రైతుల ధాన్యాన్ని



కొనుగోలు చేయాలని సెంటర్ నిర్వాహకులను, ప్రభుత్వాన్ని కోరుతోన్న అన్నదాతలు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్, వడ్డే ఈశ్వర్, సాయి, రామకృష్ణ, వేణు విశ్వరూపం, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, నాగిరెడ్డి,



మోహన్, మధు, మొగులయ్య, మూర్తి, వీరస్వామి, రఘు, మల్లికార్జున, కొండల్ ఓంకారీ హర్షవర్ధన్ వేణు, మన్యం రైతులు పాల్గొన్నారు

# రోడ్డెక్కిన అన్నదాతలు...

**- రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు**

కామారెడ్డి, మే 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ తో భిక్కనూర్ అన్నదాతలు శనివారం తడిసిన ధాన్యాన్ని రహదారిపై పోసి రాస్తారోకో నిర్వహించారు. రైతులు టిఆర్ఎస్ నాయకుడు రవీందర్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. దాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే గల వర్షాలు కు తమ ధాన్యం తడిసి మొలకలు రావడం జరిగిందని వెంటనే తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అప్పటివరకు ఇకనుంచి వెళ్లే ప్రసక్తి లేదని రోడ్డుపై కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ అధ్యక్షుడు భూమయ్య ,ఎస్సై ఆంజనేయులు చేరుకొని దాన్నే వెంటనే కంట చేయడం



జరుగుతుందని రైతులు ఆందోళన విరమించాలని కోడంతో వారు ఆందోళన విరమించారు ఈ కార్యక్రం లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారిన దోమకొండ ఎంపీడీవో కార్యాలయం

కామారెడ్డి , మే 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యాలయంగా మార్చేస్తున్న అధికారులు శు క్రవారం దోమకొండ మండల పరిషత్ కార్యాలయానికి తెలంగాణ పిసిసి కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి రాగా స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మండల ప్రత్యేక అధికారిని జ్యోతి లు ఇంద్రకరణ్ రెడ్డి కి ఎంపీడీవో చాంబర్లో శాలువాతో ఘనంగా సన్మానించారు మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకునికి శాలువలతో సన్మానం చేయడం ఏమిటని మండలంలోని మేధావులు యువకులు ప్రశ్నిస్తున్నారు ఇకముందైన ఇలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని వారు బస్ కోరుతున్నారు



## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో కేటీఆర్ కీలక సమావేశం

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన కేటీఆర్, ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు, రాబోయే కార్యక్రమాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల ఎమ్మెల్సీ కవిత, తన తండ్రి కేసీఆర్‌కు రాసిన అంతర్గత లేఖ బయటకు రావడం, ఆ తర్వాత ఆమె మీడియా సమావేశంలో "కేసీఆర్ దేవుడు.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి" అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లోనూ, రాజకీయంగానూ తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ లేఖ, కవిత వ్యాఖ్యలు, తదనంతర పరిణామాల నేపథ్యంలో కేసీఆర్ ను కేటీఆర్ కలవడం ప్రాధాన్యంత సంతరించుకుంది. పార్టీలోని ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై వీరిద్దరూ సమీక్షించుకున్నట్లు

# న్యూ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం..

**- ప్రొప్రైటర్ నల్ల వెంకట నరసింహా లలితా రెడ్డి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 25. వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామం సమీపంలో న్యూ బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ని నల్ల వెంకట్ నర్సింహారెడ్డి స్థాపించిన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అదేవిధంగా అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన యంత్ర సామాగ్రిని సమకూర్చిన ఏజీఐ మిల్ టెక్ కంపెనీ సీఈఓ రంజన్అగర్వాల్ , ఈవీపీ రాజేష్ బాలచంద్రన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో రైస్ మిల్లులు స్థాపించడం వలన చుట్టుపక్కల మండల రైతులకు ధాన్యం ఎగుమతికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈ ధాన్యం రైస్ మిల్లుని వినియోగించుకోవాలని ఈ రైస్ మిల్లులో రోజుకు 100 టన్నుల ధాన్యాన్ని మిల్లు చేయడానికి



అవకాశం ఉందని ఈ రైస్ మిల్లు సరి కొత్త టెక్నాలజీతో స్థాపించడం జరిగిందని ఆయన కేజీ ఐ మిల్ టెక్ యజమాన్యం మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షులు రైస్ మిల్లర్లు రైతులు అధికారులు నాయకులు పులి బల్బుల రాములు గాడు సామరామిరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ వంగాల అశోక్ గౌడు పలుసం సతీష్ గౌడ్ బోళ్ల శ్రీను గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి ఉక్కుర్తి స్వామి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైస్ మిల్లు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులకు రైతులకు అధికారులకు మిల్లర్ యజమానులకు న్యూ బాలాజీ ఆగ్రోస్ ఇండస్ట్రీ యజమాని నల్ల వెంకటనరసింహారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ఇంకా రోడ్డు పైనే ధాన్యం



**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కూలచారి**

నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25అందాల పోటీలునిర్వహిస్తున్నామని గొప్పగా చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం ఎందుకు కొనుగోలు చేయడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి ప్రశ్నించారు.ఇందల్వాయి తడిసిన ధాన్యాన్ని ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు.కేసీఆర్ పాలనలో పదేళ్లు ఇబ్బందులు పడ్డ రైతుల పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మరీ ఘోరంగా తయారైందన్నారు.ఓ వైపు వర్షాలు కురుస్తుండగా,మరోవైపు రోడ్లపైనే ధాన్యం రాశులు ఉన్నాయని,బోనస్ పేరు చెప్పి రైతులను ఆగం చేస్తున్నారని విమర్శించారు.జిల్లాలో పన్నెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని అధికారులు చెబుతున్నారని,కానీ శనివారం సాయంత్రం వరకు ఎనిమిది లక్షల అరవై వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా.. మిగతా ధాన్యం రోడ్లపై ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం లోడ్ తో వెళ్తున్న ఒక్కో లారీ రైస్ మిల్లుల వద్దే 15 నుంచి 20 రోజులు ఉంటోందని, క్వింటాల్ కు 8 కిలోల కడ్తా తీస్తున్నారని అన్నారు.

# నిజామాబాద్ నగరంలో ఉత్కంఠగా పద్మశాలీ సంఘం ఎన్నికలు.



**- రెండు ప్యానళ్ల హెూరాహెూరీ ప్రచారం..**
**- విచ్చలవిడిగా ప్రలోభాలు..**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25నిజామాబాద్ నగర పద్మ శాలీ సంఘం ఎన్నికలు ఉత్కంఠంగా సాగుతున్నాయి. నగరంలోని సూర్య నగర్ పాఠశాలలో ఆదివారం పోలింగ్ సాగుతోంది.ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగనుంది.రెండు ప్యానళ్ల మధ్య పోటీ ఉత్కంగా సాగుతోంది. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ గత నెల రోజులుగా ప్రచార పర్వాన్ని ఊపందించారు. నిజామాబాద్ నగరంలో 65 తర్పలకు గాను 5230 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల తరపున ప్రచారం జోరందుకుంది.

# చోరీకి గురైన ఫోన్లు కొరియర్లో తిరిగొస్తున్నాయి..

దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల చోరీలను అరికట్టి, పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు చేరవేయడంలో కేంద్ర ప్రభుత్వ 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' ( పోర్టల్ కీలకపాత్ర పోషిస్తోంది. ఐఎంఈఐ (%×%నంబర్ ఆధారిత ఈ వ్యవస్థ ద్వారా, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న లక్షలాది ఫోన్లు వాటి అసలు యజమానులను చేరుతున్నాయి. ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ పోలీసులు ఈ విధానంతో వేల ఫోన్లను రికవరీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసుకోవాలి

**- పెట్టుబడి లేని నిరుపేదలకు మెప్మా నుంచి రుణం మంజూరు**
**- ఇండ్ల నిర్మాణాలకు ఇసుక ఉచితం**
**- మంజూరు పత్రాలు ఇవ్వడం ఆనందంగా ఉంది**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- సిరిసిల్లలో 764 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్**





సిరిసిల్ల, మే25,(తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారంతా త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత కింద 764 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు సిరిసిల్ల జూనియర్ కళాశాల మైదానం ఆవరణ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సిరిసిల్లలో 764 మందిని పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులహెూలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ వెల్లడించారు.మంజూరు పత్రాలు ఇవ్వడం సంతోషంజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతి వారం నిర్వహించే ప్రజావాణికి ప్రజలు వచ్చి తమకు ఇండ్లు ఇప్పించాలని కోరేవారని కలెక్టర్ గుర్తు చేశారు. అలాంటి పేదలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని పొంది తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఆకాంక్షించారు.పురోగతి ప్రకారం నిధుల విడుదల ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని, ఎక్కడా పైరవీ చేయాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలోహెూప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం సంబంధిత వార్డ్ ఆఫీసర్లు తహసిల్దార్‌హెూదృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో మెప్మా నుంచి రుణం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వెలుముల స్వరూపారెడ్డి, సెస్ ఛైర్మెన్ చిక్కాల రామారావు, హౌసింగ్ పీడీ శంకర్,హెూఆర్డిఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ వాణి,సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# పేదల కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల భరోసా

**- పెట్టుబడి లేని నిరుపేదలకు ఎస్ హెచ్ జీ ల నుంచి రుణం మంజూరు:**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- ముస్తాబాద్ మండలంలోహెూ491 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్**

ముస్తాబాద్, మే 25(తెలంగాణ పత్రిక)పేదవారి సొంత ఇంటి కల సాకారానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం భరోసా నిలుస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆదివారం రెండో విడత క్రింద 491 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు ముస్తాబాద్ లో కలెక్టర్, కే కే మహేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.హెూఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.ముస్తాబాద్ మండలంలో 491 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులహెూలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే ఫోన్ చేయాలనిహెూసూచించారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలోహెూప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్‌హెూదృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.హెూనిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్



అంజిరెడ్డి, పిడి హౌసింగ్ శంకర్,హెూ ఆర్ డి ఓ శేషాద్రి,ఎంపీడీఓ బీరయ్య, తహసీల్దార్ సురేష్, సంబంధితహెూఅధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామమంతా జన సందోహంతో ఊరడమ్మ పండు

కామారెడ్డి ,మే 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా తాడ్వాయి లో ఊర పండగ గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీంతో ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఊరడమ్మ తల్లి ఆలయం భక్తుల కోలాహలంతో మారుమోగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో గ్రామం జనసంద్రంగా మారిందిఊరడమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పోతురాజుల విన్యాసాలు,చిన్నారుల కేరింతలు, యువత ఉత్సాహం పండుగ శోభను మరింత పెంచాయి. అలాగే సర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ సంప్రదాయ పద్ధతులతో గ్రామస్తులు పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. ఊరడమ్మ ఆలయం దగ్గర అంగరంగ వైభవంగా నిర్వహించే కార్యక్రమాలను గ్రామస్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారుఊరడమ్మ పండుగ కేవలం ఒక వేడుక కాదు, ఇది గ్రామానికి శ్రేయస్సు, ఆరోగ్యం, శాంతిని ప్రసాదించే ఒక బలమైన నమ్మకం. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారం ప్రకారం, ఊరడమ్మ గ్రామ దేవత. గ్రామ ప్రజలందరికీ అండగా నిలిచి, అంటువ్యాధుల నుండి, ప్రకృతి వైపరీత్యాల నుండి పాడి పంటలను రక్షిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ పండుగ నిర్వహణతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని నమ్మ కంతో గ్రామస్తులు ఈ ఊర పండగ నిర్వహిస్తున్నఈ పండుగలో భాగంగా తయారు చేసిన "సరి" (పండుగకు సంబంధించిన ప్రత్యేక పదార్థం) ను గ్రామమంతా చల్లారు. దీని వల్ల గ్రామ ప్రజలు అన్ని రోగాల నుంచి సురక్షితంగా రక్షించబడతారని గ్రామస్తులు భావిస్తున్నాం

# వీర మరణం పొందిన సైనికుని కుటుంబానికి రూ.1.52 లక్షలు అందజేత

**- దేశం కోసం పోరాడే వారికి ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారన్న సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్....**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక)భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల కుటుంబాలకు దేశం ప్రజలు ఎప్పుడు అండగా ఉంటూ వారి కీర్తిని ఖ్యాతిస్తారని సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ సభ్యులు అన్నారు. ఆదివారం వారు వివరాలు చెబుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల చేత ఏర్పాటు అయిన "సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ వారు సామాజిక స్ఫూర్తి తో ఆపరేషన్ సింధూర్ లో దేశ రక్షణ కోసం అశువులు బాసిన" అమర జవాన్ మురళి నాయక్" కుటుంబానికి బాసటగా నిలవడానికి గ్రూప్ సభ్యుల నుండి, వారి ఇతర మిత్రుల నుండి సేకరించిన డబ్బును చెక్కుల రూపంలో అందజేసారు.మురళి నాయక్ కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి ఆదివారం సాయంత్రం 4 గంటలకు అశోక్ నగర్ లో మేజర్ ఎస్. పి.ఎస్. ఒబెరాయ్ కు 1,52,119 రూపాయలకు గాను 2 చెక్కులు అందజేసారు. 2,3 రోజుల్లో సత్యసాయి జిల్లాలో ఉన్న మురళి నాయక్ కుటుంబసభ్యులకు చెక్కులను అందజేయనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా "దేశం కోసం ప్రాణాలు అర్పించే అర్పించిన వారికి ఈ దేశం ఎప్పుడూ అండగా ఉంటుందని



చెప్పడమే ముఖ్య ఉదేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ టీచర్స్ తెలంగాణ గ్రూప్ అడ్మిన్ వంచ కొండల్ రెడ్డి తో పాటు గ్రూప్ సభ్యులు బచ్చు లక్ష్మీనారాయణ, ఏకు విజయ్ కుమార్ రెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కంచర కుంటల వీరా రెడ్డి,బసిరెడ్డి అమృతం,బుస్సా రమేష్,విష్ణు బాశెట్టి,మూల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.దేశం కోసం,వీర జవాన్ల కోసం సూపర్ టీచర్స్ తెలంగాణ వాట్సాప్ గ్రూప్ చేస్తున్న కార్యక్రమాల పట్ల మండలం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి అభినందనలు చెప్పారు.

# గంభీరావుపేట లో నూతనంగా మై గ్రోమోర్ షాప్ ఏర్పాటు...





గంభరావుపేట తెలంగాణ పత్రిక మే 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున నూతనంగా మైగ్రోమోర్ షాపుకు ప్రారంభోత్సవం చేశారు అనంతరం జనరల్ మార్కెట్ మేనేజర్ వరద రాజేశ్వరరావు మాట్లాడుతూ, మండలంలోని రైతులకు, నాణ్యమైన విత్తనాలతో పాటు, మందులు, ఎమ్మార్పీ రేటు ప్రకారం ఇవ్వబడుతుందని, దీనివల్ల రైతులకు, మేలు జలగాలని సంకల్పంతో మండలంలో మై గ్రోమర్ షాప్ ను ఏర్పాటు చేశామని దీన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని చెప్పారు, మై గ్రోమోర్ యాప్ ద్వారా డోర్ డెలివరీ, ఇస్తామని , ఇందులో విత్తనాలు తీసుకున్న మందులు తీసుకున్న రైతులకు ఇన్సూరెన్స్ ఇస్తామని, తెలిపారు దీనితోపాటు మందు పిచికారికి డ్రోన్ సౌకర్యం కలదు ఎకరానికి 400 రూపాయలు చెల్లిస్తే రైతు పొలం దగ్గరికి వచ్చి పంటకు మందు పిచికారి చేస్తామని చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రోమోర్ జనరల్ మార్కెట్ మేనేజర్ వరద రాజేశ్వరరావు, ఏరియా మార్కెటింగ్ రూరల్ ఆఫీసర్ నరేష్, ఆర్ ఎ సి శ్రీనివాస్, స్టోర్ మేనేజర్ హరికృష్ణ, తో పాటు స్థానిక రైతులతో పాటు వివిధ గ్రామాలలోని రైతులు పెద్ద మొత్తంలో ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# ఉద్యోగం కాపాడేందుకు మాయల మరాఠీ.. మంతనాలు..!?






**మొదటి పేజీ తరువాయి**

**తెలంగాణ పత్రిక అశ్వరావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నందు ఓ ఉద్యోగి తాను చేసిన తప్పులు ఒప్పు చేసేందుకు భారీ స్థాయిలో మంతనాలు కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా సహ ఉద్యోగులను సైతం కూడబెట్టి ఉన్నత స్థాయి అధికారుల వద్దకు తీసుకువెళ్లి రకరకాల చర్చలు జరిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత మూడు రోజులుగా కొన్ని పత్రికలలో వరుస కథనాలతో ఉక్కురుబిక్కురు అవుతూ అధికారులను కలుస్తున్నాడని పాపం పండితే గాని సదర ఉద్యోగపై వేటపడే పరిస్థితి కనిపించడం లేదని ఉద్యోగాన్ని కాపాడేందుకు ఉన్నత స్థాయి అధికారులు ఉన్నారంటూ ధీమా సైతం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సివిల్ సప్లై విభాగంలో ఓ ఉద్యోగి అశ్వరావుపేట రెవెన్యూ కార్యాలయం నుండి అక్రమాలకు పాల్పడుతున్నాడని 2013 సంవత్సరంలో కలెక్టర్ ఆగ్రహించి జిల్లాకి బదిలీ చేయడంతో అంతటితో ఆగకుండా సదరు ఉద్యోగి అదనపు ఆదాయం కోసం కొత్త రకం దందాకు పాల్పడుతూ తాను కాని ఉద్యోగం లో చేరి మండలాలపై భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడుతున్న ఘటన గత మూడు రోజుల నుండి తెలంగాణ దినపత్రికలో పలు వరుస కథనాలు వెల్లడించడంతో సదర ఉద్యోగి జిల్లా నుండి స్టేట్ నాయకులను సైతం జిల్లా కలెక్టర్ల కార్యాలయానికి పిలిపించి అధికారులతో సమావేశాలు మరియు భేటీ కార్యక్రమాలు ఏర్పాట్లు చేయటం పై పలు అనుమానాలకు దారి తీస్తుంది. తాను చేసిన తప్పులు తప్పుపుచ్చేందుకే ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని సామానం ప్రజలు తప్పులు చేస్తే కఠినంగా వ్యవహరించే ప్రభుత్వ అధికారులు ఓ ప్రభుత్వ అధికారి తన ఉద్యోగం కానీ ఉద్యోగంలో చేరి అనేక అక్రమాలకు పాల్పడుతున్న ఎందుకు స్పందించే పరిస్థితి కనిపించడం లేదో తెలియని పరిస్థితి ఉందని యావత్తు జిల్లా ప్రజలు ఆశ్చర్యకరానికి గురవుతున్నారు.

**పై స్థాయి అధికారులతో నాయకులు భేటీ మరియు చర్చ**

ఒకరు ఉద్యోగం బదులు మరొక విధి నిర్వహణలో కొనసాగిస్తూ అక్రమాలకు పాల్పడిన సదరు ఉద్యోగి విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే సమయం ఆసన్నమైందని గ్రహించిన ప్రభుత్వ ఉద్యోగి జిల్లా నాయకులు తో పై స్థాయి అధికారుల ను శుక్రవారం ప్రధాన కార్యాలయం నందు భేటీ అయినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కొంతసేపు తమ విధి నిర్వహణ గురించి చర్చల సైతం కొనసాగించినట్లు విశ్వసనీయ సమాచారం కొందరు అధికారుల అండదండతో ఇలాంటి పాడు పనులు కొనసాగిస్తున్న ఉన్నత స్థాయి అధికారులే తమ దేవుళ్ళని వారు వీరిని రక్షిస్తారని ధీమా వ్యక్తంతోనే ఎలాంటి పనైనా సరే చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

**పాపం పండితే గాని సదర ఉద్యోగి పై వేట పడేది లేదా ?**

జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఇటువంటి అక్రమాలకు అండగా ఉన్నత స్థాయి అధికారులు ఉండటం వీరు చేసే పనులలో పాలుపంచుకోవడం వంటి సంఘటనలలో పాపం పండితే గాని సదర ఉద్యోగి పై వేటపడే పరిస్థితి కనిపించడం లేదని తెలుస్తుంది. జిల్లాలోని ఒక సివిల్ సప్లై విభాగం నందు ఏ సి ఓ హెూదాపై ఇద్దరు ఉద్యోగులు విధి నిర్వహణ చేయటం తప్పని తెలిసినప్పటికీ ఎవరు కాపాడాలో తెలియక ఉన్నత స్థాయి అధికారులు సైతం తికమక పడుతున్నారని వీరిని ఎక్కడికి బదిలీ చేయాలో తెలియని పరిస్థితి ఉందని ఇటువంటి రహస్యం కార్యాలయం నుండి మీడియా చేతికి ఎలా వెళ్లిందో ఉన్నత స్థాయి అధికారులకు తలనొప్పిగా మారింది. జిల్లా ప్రధాన కార్యాలయంలో ఇటువంటి ఘోరాలు జరుగుతున్న జిల్లా కలెక్టర్ దృష్టి పడలేదా! అంటూ ప్రజలను సందేహాలు సైతం వెంటాడుతున్నాయి. జిల్లాలోని అధికారులు పనితీరు పై ఆరా తీసే జిల్లా మేజిస్ట్రేట్ తమ ఇలాక లోని ఇంతటి ఘోరానికి పాల్పడుతున్న మాయల మాంత్రికుడు పై ఎందుకు దృష్టి పెట్టలేదు. ఆ దేవుడికే ఎరుక ! ఏది ఏమైనా పాపం పండితేనే కానీ సదరు ఉద్యోగి పై వేట పడేది లేదని తేటతెల్లమవుతుంది.

**సదరు ఉద్యోగి విధి నిర్వహణలో అతని రూటే సపరేటు !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సదరు ఉద్యోగి విధి నిర్వహణలో భాగంగా అశ్వరావుపేట పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం నందు కొన్ని సంవత్సరాలుగా విధి నిర్వహణలో కొనసాగించారు. అప్పటిలో వారి అవసరాలు తీర్చేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఓ ఉన్నత స్థాయి అధికారిని సైతం అశ్వరావుపేట పట్టణానికి పిలిపించి కారు కిరాయి మరియు అనేక రకాలుగా సదుపాయాలు ఏర్పాటులు చేసి అనేక రకాల పనులను సక్కపెట్టినట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా 1130 సర్వే నెంబర్లు లోకొన్ని భూములను సైతం కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం నందు కన్వర్షన్ సైతం చేసి అధిక మొత్తంలో కాసులను దండుకున్నట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా అశ్వరావుపేట పట్టణానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ మాఫియా కి అన్ని సహకారాలు అందిస్తూ ప్రభుత్వం భూములను సైతం అనేక రకాలుగా మార్పులు చేర్పులు చేసినట్లు తెలుస్తుంది. అంతటితో ఆగకుండా భూముల విక్రయాలు కూడా జరిపి సొమ్ము చేసుకున్నట్లు ప్రజల్లో భారీ స్థాయిలో ప్రచారాలు సైతం కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి మాయల మాంత్రికుడు రెవెన్యూ శాఖకు ఎనలేని మచ్చ తెచ్చి పెట్టే విధంగా ఉన్నందుకు విధుల నుండి శాశ్వతంగా తొలగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటే జిల్లా వాసులు కోరుకుంటున్నారు.

# భారత ఆత్మగౌరవాని ట్రంప్ ముందు తాకట్టు పెట్టిన మోడీ

## పి.ఓ.డబ్ల్యూ. జాతీయ నాయకురాలు సంధ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక):యుద్ధం వద్దని,యుద్ధంలో గెలుపోటములు ఉండవని,యుద్ధం కేవలం మనుషుల శవాలనే మిగులుస్తుందని,యుద్ధం వల్ల పాలక వర్గాల ప్రయోజనాలు తప్ప ప్రజలకు,ఇరు దేశాలకు ఏమీ మిగలదని,ఈ దేశ ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఎంతమంది చెప్పిన వినకుండా వారిని దేశ ద్రోహులు, పాకిస్తాన్ ఏజెంట్లు అని చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వం,అమెరికా అధ్యక్షుడు ట్రంపు యుద్ధం అగిందని ఎలా ప్రకటించాడు,అందుకు మోడీ ఎందుకు మౌనంగా ఉన్నాడు,ఆ తర్వాత యుద్ధం ఆపడం దేశ ద్రోహం కాదా అని ప్రగతిశీల మహిళా సంఘం (పీ ఓ డబ్ల్యూ) జాతీయ నాయకురాలు వి.సంధ్య ప్రశ్నించారు.అమెరికా వాడు ఆజ్ఞ వేయగానే యుద్ధం ఆపడం అనేది భారత దేశ ఆత్మ గౌరవాన్ని అమెరికా అధ్యక్షుని దగ్గర తాకట్టు పెట్టడమేనని సంధ్య స్పష్టం చేశారు.పహల్గాం ఘటన భద్రత వైఫల్యాలు,ఆపరేషన్ సింధూర్ లో దాగిన నిజాలు,మధ్యభారతంలో చేస్తున్న ఆపరేషన్ కగార్ ని వెంటనే ఆపాలనే అంశాలపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2025 మే 25 న ఆలేరు కె బి ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సు కు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.అనంతరం సంధ్య మాట్లాడుతూ..ప్రహల్గాం కాశ్మీర్లోయని చూడడానికి వెళ్లిన 4000 మంది పర్యాటకులకి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహించిందని, పహల్గాం ఘటనలో 26 మందిని చంపిన ఉగ్రవాదులు దేశం దాటి వెళ్తుంటే రక్షణ శాఖ ఏం చేసిందని,ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే అని,దాని తర్వాత ఈ వైఫల్యాన్ని కప్పిపుచ్చడం కోసం యుద్ధం చేస్తామని,పాకిస్తాన్ ని లేకుండా చేస్తామని,దేశం మొత్తాన్ని యుద్ధం పేరుతో అల్లకల్లోలానికి గురిచేస్తే,ఈ దేశంలో ఉన్న ప్రజా స్వామిక వాదులు శాంతికాముకులు యుద్ధమనేది ఇరువైపులా నష్టం చేస్తుందని యుద్ధం చేయడమనే నిర్ణయం మానుకోవాలని చెప్పినందుకు వారిని దేశద్రోహులుగా పాకిస్తాన్ చైనా ఏజెంట్లుగా బిజెపి ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియా యూనివర్సిటీతో ట్రోలింగ్ జరిపించిన నరేంద్ర మోడీఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని అమెరికా అధ్యక్షుడు ఆపుతున్నట్లుగా ప్రకటించడం దానికి మోడీ మౌనంగా ఉండడం దేశ ద్రోహానికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు.ఈ దేశ విదేశాంగ విధానంలో అమెరికా అధ్యక్షుడు జోక్యం చేసుకోవడం భారతదేశం కంటే ముందే యుద్ధం ఆగిందని ప్రకటించడం అంటే,పూర్తిగా భారత దేశ ఆత్మగౌరవాన్ని అమెరికా ముందు తాకట్టు పెట్టడమేనని,ఎలాంటి బీ జే పీ నేడు తిరంగ్ యాత్రకు పిలుపు నివ్వడం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని స్పష్టం చేశారు. పహల్గాం ఘటనకి మూడు రోజుల ముందు బిజెపి ఎంపీ అయిన ప్రజ్ఞా ఠాగూర్ కి ఎం.ఐ.ఏ. కోర్టు ఉగ్రవాద నేరం కింద శిక్ష ఖరారు చేసింది,ప్రజ్ఞ ఠాగూర్ 45 మంది ముస్లింలను అతి కిరాతకంగా బాంబు దాడిలో చంపింది,అలాంటి ఉగ్రవాదికి బిజెపి ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపించుకుంది, ఒకవైపు ఉగ్రవాదులకు తమ పార్టీలో అత్యున్నత స్థానాన్ని కల్పిస్తూ మరోవైపు ఈ దేశంలో ఉగ్రవాదాన్ని తుడిచివేస్తామని చెప్పడం బిజెపి ద్వంద్వవిధానానికి నిదర్శనమని,యుద్ధం పేరుతో బిజెపి చేసిన హడావిడి అంతా కేవలం బీహార్ ఎలక్షన్ల కోసం అని, దేశంలో ఎక్కడ ఎలక్షన్లు జరిగిన దానికి ముందు సరిహద్దుల్లో ఉగ్రవాద దాడిలో దేశ ప్రజలు, సైనికులు చనిపోతూనే ఉన్నారని పహల్గామైనా,పుల్వామా అయిన,దేన్నైనా బిజెపి ఎన్నికల కోసమే వాడుకుంటుందని,ఈ ఘటనను కూడా బీహార్ ఎన్నికల ఎజెండాగా వాడుకుంటుందని, అందులో భాగంగానే యుద్ధాన్ని ఆపడానికి కారణాలు చెప్పకుండా దేశమంతా తిరంగా యాత్ర పేరుతో బిజెపి విజయ యాత్ర చేస్తుంది,ఉగ్రవాదడిలో భర్తలను కోల్పోయిన భార్యలను వారి కుటుంబాలను పరామర్శించని మోడీ వాళ్ళ అంత్యక్రియలు కాకముందే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని,ఈ దేశ ప్రజల ప్రాణాలకు మోడీ ఇచ్చే విలువ ఇదేనా అని సంధ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు ఈ దేశ పౌరులపైనే ఆపరేషన్ కగార్ పేరుతో అంతర్యుద్ధాన్ని






మోడీ అమిత్ షా కొనసాగిస్తున్నారని,వందల మందిని చంపి వేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని,మధ్యభారత అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడానికి మావోయిస్టుల పేరుతో ఆదివాసులను,గిరిజనులను కిరాతకంగా చంపుతున్నారని, ఈ నరమేధాన్ని తక్షణమే ఆపివేయాలని,చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి మాట్లాడుతూ..ఆర్ ఎస్ ఎస్ ఎజెండా యే బీ జే పీ ఆచరణ అని,అందులో భాగవే నేడు దేశంలో నరవేధం కొనసాగుతున్నదని,రైతులు, కూలీలు అందరూ అవస్థలకు గురవుతుంటే మోడీ మాత్రం బడా కార్పోరేట్ ల సౌకర్యాలే ముఖ్యమని దేశ సంపదను లూటీ చేసి దోచి పెడుతున్నాడని ఆరోపించారు.సీపీఐ, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు ఎం.డీ.జహంగీర్ లు మాట్లాడుతూ..దేశ ద్రోహులు రాజ్యాం ఎలుతున్నారని,అందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా లేకపోవడం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించకపోవడమే అందుకు కారణమని అన్నారు. సైన్యాధికారిణి కల్నల్ ను ఉద్దేశించి మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి టెర్రరిస్టుల సోదరిని అని సంబోధిస్తూ మాట్లాడం ఎంత దుర్మార్గం,ఇదేనా దేశ భక్తి అంటే అని నిలదీశారు.విప్లవకారుల పై, ప్రజా ఉద్యమాలకు మోడీ బీ జే పీ ప్రభుత్వ దమనకాండ ను తీవ్రంగా ప్రయోగించి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. ముస్లింలు, క్రైస్తవులు ఇదేశస్తులు కారు అనే విధంగా బీ జే పీ విధానాలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమం ను నిర్మించి,మతోన్మాద బీ జే పీ మోడీ ప్రభుత్వం సాగిస్తున్న దేశ విద్రోహకరమైన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా నాయకులు మామిడాల సోమయ్య,ఆర్.సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు,చిర బోయిన రాజయ్య,సాదుల శ్రీకాంత్, బర్మ బాబు, మారుజోడు సిద్దేశ్వర్, మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్,సమర సింహారెడ్డి,పద్మ శశిరేఖ,మాలోత్ సుగుణ, తమ్మడి మాధవి,సుంకే సుగుణ,దార సుగుణ, చిర బోయిన భద్రమ్మ, చిర బోయిన లక్ష్మి, బోయిన లక్ష్మి,గడ్డం ధనూజ,ఎర్ర మైసమ్మ,గడం లక్ష్మి,గడ్డం పద్మ, కొమ్మిడి లత,మాలోత్ మోతీలాల్,గడ్డం మంకయ్య, తమ్మడి రమేష్,ఎర్ర మల్లేష్,ఉచ్చంతల మల్లేష్,శికిలం కుమార స్వామి, షికిలం వెంకటేష్, బాలరాజు,ఎం. మధు,ఎం.బానుచందర్,ఎం.మహేష్, ఊరడి రామ చంద్రు,ఎస్.కె.లతీఫ్, చెక్క వెంకటేష్,ఎం.ఏ.ఎగ్బాల్, దూపటి వెంకటేష్,గొట్టి పాముల శ్రీనివాస్ రాజు, వడ్డేమాన్ బాలరాజు, దార యాదగిరి, దార భాస్కర్, కుర్రి మార్కండేయ, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కల్లెపు చంద్రయ్య,కల్లెపు నిశాంత్, కల్లెపు నరసింహులు, సిద్ధంకి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న.. ఈత సరదా

మహబూబ్ నగర్ : ఈత సరదాలు.. నిండు ప్రాణాలను తీస్తున్నాయి.. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వారం రోజుల్లో ఆరుగురు ఈతకు వెళ్లి ప్రాణాలను కోల్పోయారు. సోమవారం ఒక్కరోజే మహబూబ్ నగర్ మండల పరిధిలోని డీవీటిపల్లి గ్రామ శివారులో ఉన్న క్వారీల కోసం తవ్విన గోతిలో ఉన్న నీటిలో స్నానానికి వెళ్లి ఏకంగా ముగ్గురు ప్రాణాలను కోల్పోగా.. బాలనగర్ మండలం మూతి గణపురం గ్రామంలో పెద్ద చెరువు వద్ద ఇద్దరు వ్యక్తులు మునిగిపోయారు. ఈనెల 12వ తేదీన వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలో ఓ వ్యక్తి తన పిల్లలకు పెద్దచెరువు వద్దకు తన పిల్లలను తీసుకెళ్లాడు. చెరువులోతు గమనించడానికి నీటిలోకి దిగిన ఆ వ్యక్తి అందులోనే కూరుకుపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఫిబ్రవరి నెలలో జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రానికి చెందిన రఫీ అనే యువకుడు సుంకేసుల డ్యామ్ వద్దకు ఈతకు వెళ్లి నదిలో ఉన్న గుంతలను గమనించకుండా లోపలికి వెళ్లి ఈత రాక మృతి చెందాడు. ఇలాంటి సంఘటనలు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయి. ఈత సరదా.. విషాదం కాకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సలహాలు సూచనలు చేస్తున్నారు. ఈత బాగా వచ్చినవారే నేర్పించాలి..: నేటి యువతలో చాలా మందికి ఈత కొట్టడం రాదు. నేర్చుకోవడానికి చెరువులు, బావులు అందుబాటులో ఉండకపోవడం.. తదితర కారణాలతో ఈత నేర్చుకోలేని పరిస్థితిలో ఉంటాయి. కొంత మంది ఈత పై ఉన్న సరదాతో ఈ వేసవిలో చెరువులు, కుంటలు, బావుల వద్దకు వెళ్లి ఈత నేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అజాగ్రత్తగా వ్యవహరిస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈత వచ్చిన వారు తమ పిల్లలకు ముందే తగిన జాగ్రత్తలు, సలహాలు సూచనలు చేసి ఈత నేర్చుకోవడానికి సిద్ధం చేయాలి. పైకి తెలిపేందుకు తేలికగా ఉండే కర్రలతోతయారు చేసిన బెండు కానీ, గాలి నింపిన డబ్బాలను కానీ ఊడిపోకుండా జాగ్రత్తగా కట్టుకోవాలి.లోతు ఎక్కువగా లేని ప్రదేశంలో పిల్లలకు ఈత నేర్పాలి. అవసరమైతే పిల్లల నడుముకు తాడును కట్టి నేర్పితే ఇంకా మంచిది. ఈత వచ్చింది కదా అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణాలకు ఉప్పు వస్తోంది. లోతుకు వెళ్లాక ఈత నేర్చుకుంటున్న వారు.. నేర్పే వారిని గట్టిగా పట్టుకోవడం వల్ల ఇద్దరి ప్రాణాలకు ముప్పు సంభవిస్తుంది. అందుకే లోతు తక్కువ, బురద, కంపలేని నీళ్లలో ఈతను నేర్పితే ప్రమాదాలు ఉండవు. పిల్లలను ఒంటరిగా ఈతకు పంపకుండా పెద్దలు తప్పనిసరిగా వెనక వెళ్లాలి. మద్యం సేవించవద్దు..: కొంతమంది యువకులు మద్యం సేవించి ఈతకు వెళుతున్నట్లు సమాచారం. మద్యం సేవించడం విశాల్ లో ఉండి.. నేటి లోతు తెలియకపోవడం.. బురద, కంప చెట్లను గమనించకపోవడంతో అందులో కూరుకుపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించిన వారు ఈతకు వెళ్లకూడదని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈత ఆరోగ్యానికి మంచిది..: ఈత.. పెద్దలు, పిల్లలు అన్న తేడా లేకుండా ఆరోగ్యపరంగా మేలు చేస్తుంది. ఈత కొట్టడం వల్ల వ్యాయా మం చేసిన దానికన్నా ఎక్కువ మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.మధుమేహం, గుండె సంబంధం, తదితర అనేక రకాల వ్యాధులు ఈత వల్ల దూరం కావడంతో పాటు.. చురుగ్గా ఉండడానికి కూడా తోడ్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈతను నేర్చుకొని.. కొట్టడం చాలా మంచిది.. కానీ జాగ్రత్తలు పాటించకుంటే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వరుసగా జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయి. జాగ్రత్తలు పాటించండి..గాంధీ నాయక్, మహబూబ్ నగర్ రూరల్ సీఐ :వేసవిలో చాలా మంది ఈతకు ప్రాధాన్యతను ఇస్తారు. ఇది ఒకింత మంచిదే..కానీ తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకే ముప్పు వస్తుంది.

# భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగాలా.. వద్దా..

భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగవద్దని కొందరు చెబుతుంటారు. నీళ్లను తాగడం వల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావని, తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదని, దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటుంటారు. అయితే కొందరు మాత్రం భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని, ఇది ఆహారంతో సరిగ్గా కలుస్తుందని, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేందుకు నీళ్లు ఎంతగానో దోహదపడతాయని అంటుంటారు. అయితే వీటిలో ఏది నిజం, ఎవరు చెబుతున్నది అర్థం చేసుకోవాలి, దేన్ని పాటించాలి.. అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. అయితే ఈ విషయంలో డాక్టర్లు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. **అర గ్లాసు చాలు..:** భోజనం చేసేటప్పుడు నీళ్లను తాగితేనే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా పేగుల్లో కదులుతుంది. దీని వల్ల ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే మలబద్దకం అన్నది ఉండదు. అయితే భోజనం చేసేటప్పుడు మరీ ఎక్కువ నీటిని తాగకూడదు. అర గ్లాసు నీళ్లను మాత్రమే తాగాలని అంటున్నారు. దీని వల్ల మనం తినే ఆహారం పేగుల్లో సులభంగా కదులుతుంది. అలాగే గొంతు పట్టేయకుండా ఉంటుంది. కాస్త నీటిని తాగితే ఫర్వాలేదు. జీర్ణాశయం అందుకు అనుగుణంగా ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది. అయితే ఎక్కువ నీటిని మాత్రం తాగకూడదు. అలా చేస్తే కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు వస్తాయి. **30 నిమిషాల ముందు..:** ఇక భోజనం చేయడానికి 30 నిమిషాల ముందు నీళ్లను తాగితే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# నిజామాబాద్ జిల్లా కు చెందిన రిత్విక స్విమ్మింగ్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25 నిజామాబాద్ జిల్లాకు చెందిన మిట్టపల్లి రిత్విక స్విమ్మింగ్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించింది.ఆదివారం సికింద్రాబాద్ లో జరిగిన సీనియర్ నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రిత్విక 78వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. జూన్లో భువనేశ్వర్లో జరిగే నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్-2025 పోటీల్లో రిత్విక పాల్గొంటుందని రాష్ట్ర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.



# మీసేవ కేంద్రాలకు "పరీక్షా" కాలం..

**- మీసేవ కేంద్రాల ప్రస్తావన లేకున్నా మూసి ఉంచాలని నోటీసులు**

కామారెడ్డి ,మే 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని పోలీసు శాఖ జిరాక్స్ కేంద్రాల నిర్వాహకులకు నోటీ సులు జారీచేసింది. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నివారణకు మైక్రో జిరాక్సు తీయకుండా చర్యలు తీసుకోవడం సహజమే. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్న సమయంలో మీ సేవ కేంద్రా లను సైతం మూసి ఉంచాలని పోలీసులు నోటీసులు జారీచేశారు. నోటీసులో మీ సేవ కేంద్రాల ప్రస్తావన లేనప్పటికీ నోటీసులు జారీ చేశారు. దీంతో మండలంలో ఈ నెల 22 నుంచి మీ సేవ కేంద్రాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసి ఉంచుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మొదలు కొని సుమారు 350కి పైగా పౌర సేవలు అందించే మీ సేవ కేంద్రాలను మూసి ఉంచడం వల్ల ప్రజలు, దరఖాస్తుదారులు ఇబ్బందులు పడు తున్నారు. పూర్తి అయినా సర్టిఫికెట్లు ప్రింట్ అవుట్ ఇవ్వలేక సతమతమవుతున్నారు. అసలే విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలు పొందేకాలం కావడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అదే జరిగితే ఈ నెల 28 వరకు మీ సేవలు మూసి ఉంచాల్సి వస్తుందని నిర్వాహకులు వాపోతున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి జిరాక్స్ మిషన్స్ లేని మీ సేవ కేంద్రాలకు మిన హాయింపు ఇవ్వాలని మీ సేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సునిల్, తెలంగాణ మీ సేవ ఆపరేటర్ అసోసియేషన్ అధ్యకుడు బలవంతరావ్, ఉపాధ్యక్షుడు దేవరగట్టు రాజేశ్వర్ , మీసేవ నిర్వాహకులు కోరుతున్నారు.

# నిజామాబాద్ సాయి మెస్ టిఫిన్ సెంటర్ లో అగ్నిప్రమాదం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25 నిజామాబాద్ నగరంలో బస్ స్టాండ్ వద్ద గల సాయి మెస్ టిఫిన్ సెంటర్ లో అగ్నిప్రమాదంజరిగింది.ఆదివారం ఉదయం టిఫిన్ సెంటర్ కిచెన్ లో మంటలు అంటుకున్నాయి. సమయంలో కస్టమర్లు లేకపోవడం ప్రమాధం తప్పింది.టిఫిన్ సెంటర్, కిచెన్ ఇరుకు ప్రాంతంలో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ లు వచ్చి మంటలను అర్పుతున్నాయి.పక్కనే ఉన్న మరో టిఫిన్ సెంటర్ ను మూసివేశారుఆగ్నీ ప్రమాధంకు గల కారణాలు తెలియరాలేదు.సాయి టిఫిన్ సెంటర్ పైన మెస్ తో పాటు, లాడ్జీ వసతి ఉండటంతో అక్కడ ఉన్న వారిని ఖాళీ చేయించారు.



ప్రమాధం జరిగిప్పుడు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

# కమ్మర్ పల్లి మండలంలోని దేవుడి గుళ్ళల్లో దొంగల హల్ చల్...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25 కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దేవుని గుళ్ళల్లో తాళాలు పగులగొట్టి దొంగతనం చేసినట్లు ఏఎస్ఐ నరేందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి పెద్దమ్మ గుడి,పోచమ్మ గుడి తాళాలు పగులగొట్టి ఒక గ్రాము బంగారం, మూడు గ్రాముల వెండి ఆభరణాలు,పెద్దమ్మ గుడిలో గల హుండీని పగలగొట్టారు.గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘ పెద్దమనిషి జెల్ల సదానంద్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



# ఘనంగా సాగిన బీరన్న సుంకు బియ్యం కార్యక్రమం..

వీణవంక ప్రతినిధి,మే 25( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలో గత నాలుగు రోజులుగా నడుస్తున్న బీరన్న ఉత్సవాల భాగంగా ఆదివారం సాయంత్రం బీరన్న సుంకు బియ్యం కార్యక్రమాన్ని గొల్ల, కురుమ కులస్తులు ఒగ్గు పూజారుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బీరన్న, కామరతి వివాహ మహొత్సవానికి ముందస్తుగా, సుంకు బియ్యాన్ని గొల్ల కురుమ కుల పెద్దలు, గొల్ల,కురుమ కులస్తులు సంతోష సంబరాలతో పాల్గొన్నారు. సుంకు బియ్యం కార్యక్రమంలో బీరన్న పూజారుల హాస్య అల్లరి గొల్ల, కురుమ కులస్తులను సంతోషపరిచింది. బీరన్న లగ్గబోనానికి గొల్ల కురుమ ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. రాత్రి సరుగు చేసిన తర్వాత బోనాలు తయారు చేసి, సోమవారం లగ్నం బోనానికి తయారుగా ఉండాలని, బీరన్న ఒగ్గు పూజారులు తెలిపారు.



# శ్రీ తిరుమల హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో బాలింతరాలు మృతి...

**- తల్లి ఉగ్గిపాలు కూడా నోచుకోని పసికందు**
**- వైద్యుల నిర్లక్ష్యంతో తల్లి ప్రేమకు దూరమైన ఇద్దరు చిన్నారులు -**



కోదాడ : మే 25 ( తెలంగాణ పత్రిక )వైద్యుల నిర్లక్ష్యం వల్ల బాలింతరాలు మృతి చెందిన ఘటన శనివారం కోదాడ పట్టణంలోని శ్రీ తిరుమల హాస్పిటల్ లో చోటు చేసుకుంది. మృతురాలు హిమబిందు (31) అత్తగారిల్లు నల్గొండ అయిన ఆమెకు మొదటి సంతానంలో ఒక కుమారుడు ఉన్నాడు. పురిటి నొప్పులతో రెండవ డెలివరీ కొరకు తల్లిదండ్రుల స్వగ్రామమైన కోదాడలో శ్రీ తిరుమల హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వగా మొదటి సంతానం నార్మల్ డెలివరీ అవ్వడంతో రెండవ డెలివరీ నార్మల్ చెయ్యాలనే వైద్యుల ప్రయత్నంలో హిమబిందు మగ బిడ్డకు జన్మనివ్వగా నార్మల్ డెలివరీ చేయడం వల్ల వైద్యుల నిర్లక్ష్యంతో వైద్యం వికటించి మహిళ బాలింతరాలు మృతి చెందినదని స్థానికులు తెలిపారు.



# త్వరలోనే కల్యాణ మండపాల నిర్మాణం చేపడతాం

**- కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి**

కామారెడ్డి ,మే 25 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే కల్యాణ మండపాల నిర్మాణాలు పూర్తి చేస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జై భవానీ రూఫింగ్ ఇండస్ట్రీస్ రేకుల కంపెనీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేకుల తయారీ పరిశ్రమ కామారెడ్డి నియోజకవర్గంలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం సాధ్యమైనంత తొందరగా కళ్యాణ మండపాల నిర్మాణ ప్రక్రియ పూర్తి అవుతుందని తెలిపారు.'బుర్రమత్తడి' పనుల పరిశీలనకామారెడ్డి పట్టణంలోని బుర్రమత్తడి కాలువలో చెత్త తొలగించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేవీఆర్ పరిశీలించారు.



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న ఈ కాలువలో పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగిస్తున్నారు. కాలువల్లో చెత్త ఉండకుండా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

# కుక్క కాటుకు మహిళ మృతి

**- అధికారుల పర్యవేక్షణా లోపమే కారణమా?**
**- గ్రామంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలు**

కామారెడ్డి, మే 25,(విజయ క్రాంతి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో గత 15 రోజుల క్రితం ఉదయం లేచి తన ఇంటి ముందు వాకిలి ఊడుస్తూ ఉండగా ఊర కుక్కలు వచ్చి చింపాల రేణమ్మ భర్త రాజు (38) అనే మహిళను ముఖంపై కరవగా అక్కడికక్కడే స్పృహ కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రత్యేక కుక్కల దావకానకు తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం చింపాల రేణమ్మ భర్త రాజు మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆమెకు దేవిక, దివ్య అను ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సందీప్ ఉన్నారు. గ్రామంలో ఊర కుక్కలు బెడద ఎక్కువై ప్రతి వీధిలో స్వైర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ వీధిలో చూసిన కుక్కలు విహరిస్తూ ఉంటే గ్రామంలోని వీధులలో పిల్లలు వృద్దులు తిరగాలంటేనే భయం వేస్తుందని ప్రజలు గ్రామంలోని వాట్సాప్ గ్రూపులో, సోషల్ మీడియా వేదికగా చేసుకొని తెలియజేస్తూ ఆవేదన చెందుతున్నారు.



అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామంలో వీధి కుక్కల బెడద అధికమైందని, వీధి కుక్కల బెడదను నివారించి గ్రామంలో భయాన్ని తొలగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వీధి కుక్కల నివారణకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని, సమస్య నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ విషయమై పంచాయతీ సెక్రెటరీ అంజయ్యాను సంప్రదించగా కుక్కల నివారణ కోసం పై అధికారులకు సమాచారం అందించామని, వెటర్నరీ అధికారులకు సమాచారం అందించామని తెలియజేశారు. పై అధికారుల సూచనల మేరకు నివారణకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ విషయమై మండల వెటర్నరీ అధికారి శివ ను ఫోన్ లో సంప్రదించగా తను ఆనారోగ్య దృశ్య హైదరాబాదులో ఉన్నానని తెలియజేయడం సోషనీయం.

# టిఆర్జిఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్ ఎన్నిక

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 25:తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షునిగా ధీరావత్ శ్రీను నాయక్ ను టిఆర్జిఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ నియమించాడు.ఈ సందర్భంగా ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతం కు ముందుకు కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు అలాగే గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని అదే విధంగా ఈ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలి తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి గిరిజన గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగాలని అనేక అంశాలపై అధ్యయనం చేసి గిరిజన ఉద్యమానికి బలోపేతం కోసం కృషి



చేస్తానని వారు పేర్కొన్నారు. నా ఎన్నుకకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్ ఆంబోతు వెంకన్న నాయక్ జవహర్ నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుండి పడిన కల్లు గీత కార్మికుడు మంద వెంకన్న గౌడ్

**- తీవ్ర గాయాలతో ఖమ్మం ఆసుపత్రికి తరలింపు**



(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా : కూసుమంచి, మే 25: ). కల్లు గీత కార్మికుడు మంద వెంకన్న గౌడకోసం తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం కూసుమంచి తాటి వనంలో జరిగింది. మండల కేంద్రమైన కూసుమంచికి చెందిన కల్లు గీత కార్మికుడు మంద వెంకన్న గౌడ్ గత నాలుగు దశాబ్దాలుగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాడు. ఎప్పటి మాదిరిగానే కూసుమంచి పొలాల్లోని తాటి వనానికి వెళ్లి మోకు ముస్తాదుతో తాటి చెట్టు ఎక్కి గెల గీసి కల్లు తీసుకొని క్రిందకు దిగుతున్నాడు. మధ్యలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడ్డాడు. నడుముకు, తలకు, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తాటి చెట్టుపై నుండి వెంకన్న కింద పడటాని గమనించి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. వెంటనే 108కు ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెంకన్నను తరలించారు. అనంతరం %ణజ౹నూ% డాక్టర్ రాజశేఖర్ గౌడ్ గవర్నమెంట్ సూపరెండెంట్ డాక్టర్ కిరణ్ వెంకన్నకు మరుగైన చికిత్స అందించాలని సూచించారు, ఆసుపత్రిలో వైద్యులు అతనికి చికిత్స చేస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన గౌడ సంఘ నాయకులు జరిగిన సంఘటన వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులకు, పోలీసులకు కంప్లీట్ ఫిర్యాదు చేశారు

# అక్రమంగా గంజాయి తలుస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

జహీరాబాద్ ప్రతినిధి మే 25 (తెలంగాణ పత్రిక)ఆదివారం సాయంత్రం 5.00 గంటలకు డిఎస్పి సైదా నాయక్ మరియు ఇన్స్పెక్టర్ శివ లింగం ఆదేశాల మేరకు నేషనల్ హైవే-65 మీద ప్రిన్స్ ధాబ ముందర వాహనాలు తనికి చేస్తుండగా ఒక బ్లూ కలర్ ఆక్టివా మోటార్ సైకిల్ మీద ఇద్దరు వ్యక్తులు బీదర్ వైపు నుండి హైదరాబాద్ కు అక్రమంగా ఎండు గంజాయి ని తరలిస్తుండగా పట్టుకున్నాము ఆ ఇద్దరు వ్యక్తులు పేర్లు తెలుసుకొనగా1) షైక్ సల్మాన్ తండ్రి జబ్బార్ హైదరాబాద్2) మహమ్మద్ మొయిజుద్దీన్ తండ్రి సమీఉద్దీన్ హైదరాబాద్ ని తెలిపినారు వీరు ఇద్దరు బీదర్ లో ఇరానీ గల్లీలో గంజాయిని తక్కువ రేట్ కి కొనుగోలు చేసి హైదరాబాద్ లో ఎక్కువ రేట్ కు



అమ్ముకొనుటకు తీసుకుని వెళ్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన తరువాత మెజిస్ట్రేట్ గారి ముందర హాజరు పరుస్తాము

# నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం...

- 10 కిలోల లూజ్ నకిలీ విత్తనాలు, 26 నకిలీ విత్తన ప్యాకెట్ల స్వాధీనం.
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆపరేషన్.
- ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 25 :-కిలీ విత్తనాలను జిల్లాలో పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పడి ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఈరోజు జైనథ్ పోలీసులు బేల మండల కేంద్రంలోని సిరిసన్న గ్రామంలో అమాయక ఆదివాసి రైతులను ప్రజలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలను అమ్ముతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయగా సిర్సన్న గ్రామం నందు నిందితుడు ఎండి కుర్షిద్ ఎస్/ఓ ఎండి కాలిక్ సిర్సన్న గ్రామం బేల మండలం, వద్ద ఐదు కిలోల లూజ్ నకిలీ విత్తనాలు మరియు 23 నకిలీ విత్తన ప్యాకెట్లు లభించినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇతనిని విచారించగా ఇతను తన బావ మహారాష్ట్ర నందు నివసిస్తున్న నిందితుడు మహమూద్ వద్ద 10 కిలోల లూజు నకిలీ విత్తనాలు మరియు 26 ప్యాకెట్ల నకిలీ విత్తనాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. నిందితుని విచారించగా ఇతడు అమాయక రైతులైన బేల మండలం బాది గ్రామ లో జలపతి అని రైతుకి ఐదు కిలోల నకిలీ విత్తనాలను 13 వేలకు విక్రయించినట్లు అదే విధంగా జుగ్నకే శంభు అనే రైతుకు మూడు ప్యాకెట్ల నక్షత్ర 5జి అనే నకిలీ విత్తన పాకెట్లను 1200 ల రూపాయలకు విక్రయించినట్లు తెలిపారు. నిందితులిద్దరిపై బేల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇతని వద్ద లభించిన నకిలీ విత్తన పాకెట్లు నక్షత్ర 5గ్రామ్ అనే పేరుతో ఎటువంటి లేబుల్స్ లేకుండా, తయారీ, ఎక్స్పైరీ డేట్ లేకుండా, వివరములు లేకుండా ఉండటం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. అమాయక రైతులు మరియు ఆదివాసి రైతులను కాపాడడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తన మాఫియాను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్న టాస్ఫోర్స్ సిఐ 8712659965 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు సంప్రదించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. రైతులకు సూచనలు ఇస్తూ డీలర్ల వద్ద, గుర్తింపు పొందిన దుకాణాల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్, ఎక్స్పైరీ డేట్, తయారీ డేట్ ఉంటాయని అదేవిధంగా వ్యాపారి వద్ద నుండి బిల్లును తీసుకోవాల్సిందిగా సూచించారు. రైతులెవ్వరు కూడా లూస్ విత్తనాలను కొనకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానం ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, బేల జైనథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర,



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మే 25,శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి అనంతరం డ్రైనేజీ మరియు పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చుటకై సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కార్పొరేటర్ . అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్ధన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, దస్తగిరి, ఇమ్రాన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని



- ఎస్సై కృష్ణదేవ

ఊరుకొండ మే 25 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది.క్రీడలతో మానసిక ఉల్లాసం అని క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎస్సై కృష్ణదేవ పేర్కొన్నారు.టోర్నీలో దాదాపు 40 జట్లు పాల్గొనగా వెల్జాల,ఊర్కొండపేట జట్లు ఫైనల్ కు చేరాయి.ఫైనల్ మ్యాచ్ లో వెల్జాల జట్టు విజయం సాధించింది.బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మొదటి బహుమతి ప్రదాత అబ్దుల్ జబ్బార్ ఆర్టీసీ,ద్వితీయ బహుమతి ప్రదాత ప్రశాంత్ ముఖ్యఅతితులుగా, నాయకులు శ్రీనివాసులు,నాగోజీ,రాజు గౌడ్,టి అరవింద్ గౌడ్,లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన వెల్జాల్ జట్టుకు 30వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన ఊర్కొండపేట జట్టుకు 15 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్ లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు.క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో టోర్నీ షీల్డ్ దాత జహీర్, నిర్వాహకులు షబ్బీర్, గులాం రసూల్, జహంగీర్,ఇబ్రహీం,సీనియర్ క్రీడాకారులు మాస్,సిద్ధు, మహేష్ గౌడ్, శ్రీశైలం,శివ,తదితరులు పాల్గొన్నారు.

# భర్త ప్రైవేట్ పార్ట్ కోసిన భార్య.లిఆపై యాసిడ్ తాగి ఆత్మహత్యయత్నం.!

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సంభాల్ జిల్లా ఓ గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. వివాహిత ఒకరు గొడవల నేపథ్యంలో తన భర్తపై విచక్షణ లేకుండా దాడి చేసి అతడి ప్రైవేట్ పార్ట్ కోసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఆ తర్వాత ఆమె తానే యాసిడ్ తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం ఆ ప్రాంతాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అస్మోలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో ఈ ఘటన జరిగింది. భర్త భార్యల మధ్య పెద్దగా గొడవ జరుగగా, కోపంతో ఉన్న భార్య కత్తితో భర్తపై దాడికి దిగింది. ఆ సమయంలో భర్త ప్రైవేట్ భాగాన్ని కోసింది. తీవ్రంగా గాయపడిన భర్తను కుటుంబ సభ్యులు తొలుత స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మురాదాబాద్‌లో ఉన్న పెద్ద ఆసుపత్రికి తరలించారు. ఈ దాడి తర్వాత కేవలం కొద్ది నిమిషాల్లోనే భార్య ఇంట్లో ఉన్న యాసిడ్ తాగింది. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా విషమించడంతో ఆమెను జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం భార్య భర్త ఇద్దరూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇక వీరిద్దరికి నాలుగేళ్ల కిందంట వివాహం జరిగింది. ఇక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా.. తన భర్త, అత్తగారింటి వారు ఆమెను మానసికంగా వేధించారనీ.. అలాగే కట్నం కోసం అనేకసార్లు హింసించారనీ ఆరోపించింది.

# నిషేధిత భూములు వివరాలకు ప్రత్యేక పోర్టల్

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- జూన్ 2 నుంచి అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే25 తెలంగాణ పత్రిక : రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆస్తుల క్రయవిక్రయదారులకు పారదర్శకంగా అవినీతిరహితంగా మెరుగైన సేవలు అందించేందుకు స్లాట్ విధానాన్ని అమలు చేస్తున్నాం.ఏప్రిల్ 10న 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన స్లాట్ విధానంలో మంచి ఫలితాలు వచ్చాయి. ఈ నెల 12 నుంచి మరో 25 కార్యాలయాలకు విస్తరించాం. ఈ రెండు విడతల్లో 36 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి.హ94% మంది సంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో మిగిలిన కార్యాలయాల్లోనూ స్లాట్ నమోదుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పనిభారం అధికంగా ఉన్న 9 కార్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూముల వివరాలు ఉండే నిషేధిత జాబితాలోని ఆస్తుల రిజిస్ట్రేషన్లు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. దీనికోసం భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ఏర్పాటు చేస్తున్నాం. నిషేధిత ఆస్తులను పోర్టల్లో పొందుపరిచాం. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే హైదరాబాద్‌లోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ప్రధాన కార్యాలయంలో తెలిసిపోతుంది. వెంటనే కఠిన చర్యలు తీసుకుంటారు అని మంత్రి పొంగులేటి వివరించారు.



# ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు..

- నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...
- ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు..

చిగురుమామిడి,మే25 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000వ 10వ తరగతికి చెందిన దాదాపు 105మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు.చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని



శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దామని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు అంతయ్య,రమణయ్య, నారాయణ,ముని ప్రసాద్,రాము, పూర్వ విద్యార్థులు గుడికందుల సంపత్,ఆడెపు ఆంజనేయులు,తాజామాజీ ఉపసర్పంచ్ తోట సతీష్,దుస్స లక్ష్మణ్,కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,



చింతపూల సంపత్,బొమ్మగాని రాజశేఖర్ గౌడ్,గట్టు శ్రీనివాస్,బందేల శ్రీనివాస్,అప్పల వెంకటయ్య, చెప్పాల సంతోష్ కుమార్, మునిగంటి రమేష్,కనపర్తి నరేంద్ర చారి,బొల్లి మల్లేశం,కూన రామస్వామి,బండి మల్లేశం,అల్లంకి సంతోష్,మడ్డి శ్రీనివాస్,తాటిపల్లి మంగ,వేముల స్వప్న,జరీనా, మంతెన సునీత,రహమత్, రజిత స్వప్న,శ్వేత,స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను ఆపండి: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడీ శివరాజ్

కరీంనగర్ టౌన్,మే25(తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లాలలోఊటూరు,చల్లూరు, పోతిరెడ్డిపల్లి,కొండపాకఇతర గ్రామాల్లో ఇసుక తవ్వకాలు క్వారీలు ఏర్పాటును రద్దు చేయాలని, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాను వెంటనే ఆపేయాలని,ఇసుక అక్రమ రవాణానుఅడ్డుకుంటామని,మన ఊర్లల రోడ్లను కాపాడుకుందాంమని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అక్రమంగా ఇసుక తవ్వకాలు, క్వారీలను రద్దు చేయాలని, అక్రమ ఇసుకను తరిల్లిస్తున్న వారిని ప్రభుత్వం జైలులో వేయాలని,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేసి ఇసుక క్వారీలు ఏర్పాటు చేసి ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. కొన్ని పర్మిషన్ ఉన్న వరకు కాకుండా అనుమతులకు మించి ఇసుకను తరిల్లిస్తున్నారుని అన్నారు. ఇసుక లారీల వలన గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,రాత్రి, పగలు తేడా లేకుండా నిరంతరం ఇసుక మాఫియా ఇసుక తవ్వకాలు చేసి లారీలతో తరలిస్తు ఇష్టారాజ్యంగా ఇసుక లారీలు రోడ్లు ఇరువైపులా అపుతూ అగి ఉన్న ఇసుక లారీలతో గ్రామ ప్రజలు భయాందోళనతో ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని జీవిస్తున్న ప్రజలు బయటకు రాకుండా ప్రాణాలతో వణుకుతున్నారు. ఇసుక రవాణా చేస్తున్న లారీలు కావాలని లారీలా హారన్లతో గ్రామ ప్రజలుకు ఇబ్బందులు తెస్తున్నారు.ఇసుక అక్రమ రవాణా వల్లగ్రామ ప్రజలు ఇంత ఇబ్బందులు పడుతుంటే,సంబంధిత అధికారులు అవినీతి మత్తులో ఉన్నారని ఇసుక రవాణా మాఫియాకు వత్తాసు పలుకుతూచూసి చూడనట్లు వ్యవరిస్తున్నారని మండిపడ్డారు. కోట్లు రూపాలతో గ్రామాల్లో ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చింది ఇసుక అక్రమ రవాణా మాఫియా మాత్రం ఇసుక లారీలతో రోడ్లును ఇసుక లారీలతో ప్రజలను, రోడ్లను ధ్వంసం చేస్తున్నారని కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక అక్రమ రవాణా లారిల వల్ల గ్రామ ప్రజలు భయంతో జక్కుకుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణానురద్దుచేసిఅనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఇటు ప్రజాధనాన్ని, ప్రభుత్వం ప్రజల కోసం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన రోడ్లను ధ్వంసం చేస్తున్న వారిని లారీలతో ఇసుకను తరిల్లిస్తున్న ఇసుక రవాణా మాఫీయా చేస్తున్న వారిని వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా ప్రజలతో పార్టీ కార్యకర్తలతో ర్యాలీతో ఇసుక అక్రమ రవాణాను ఇసుక క్వారీలను ప్రజలతో ఆపుతామని హెచ్చరించారు.ప్రజాల కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నిరంతరం పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ తెలిపారు



# మాల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి

తెలంగాణ పత్రిక మే 25 మునిపల్లి మండలం తక్కడపల్లి గ్రామంలో మాల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి గారిని సన్మానించారు, ఇందులో పాల్గొన్న తక్కడపల్లి ఉప సర్పంచ్ సంగమేశ్వర్ ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సంగన్న మునిపల్లి రేగోటి నరేష్ కుమార్ గారు మరియు తక్కడపల్లి నాయకులుగ్రామ పెద్దలుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో అన్నదాతకు తీరని నష్టం ....

**- ప్రభుత్వం ఆదుకోవాలి:ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 25అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట ను కోల్పోయి రైతాంగం కష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేసారు.ఆదివారం ఎమ్మెల్యే మాట్లాడుతూ... వానలకు వడ్లు నానుతున్న పట్టించుకొని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతు రైతు ప్రభుత్వం అని మాటలకు మాత్రమే చేతులలో లేదని రైతు రుణమాఫీ గాని రైతు భరోసా కానీ ఏది కూడా సక్రమంగా అమలు చేయలేదని రైతులు అని పేరుకు మాత్రమే పలకడం అని ఎక్కడా కూడా రైతులకు మేలు చేసిన అనవాళ్ళు లేవని అందాల పోటీ పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు అని కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని పనిచేస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదు.అందాల పోటీ పై ఉన్న శ్రద్ధ పరిపాలనపై లేదు అని ఆదాయం లేదు అంటూనే విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఏమనలో అర్థం కావడం లేదని,సీనియర్ మంత్రులు ఉన్న పరిపాలన చేయడం చేతకాకపోవడం శోచనీయమని ఇకనైనా ప్రభుత్వం మాటలు ఆపి చేతల్లో చూపించాలని కోరారు.రాహుల్ గాంధీ దేశ భద్రత విషయంలో ఆర్మీ వాళ్ళని చులకనగా మాట్లాడడం తగదని, రాజకీయం పార్టీల వరకే అని దేశ భద్రత విషయంలో అందరు కలిసి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలేపు రాజు,ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,నూతల శ్రీనివాస్, జస్సు అనిల్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై భార్గవ్ ను సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి..

**- జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ సైదాపూర్ మండలంలోని పెర్కపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ చితక బాధడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎస్సై భార్గవ్ ఓ దళితుడిపై ఇష్టానుసారంగా దాడి చేశారన్నారు బత్తుల మహేందర్ అనే దళిత యువకుడు బైక్ పై వెళ్తుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా చెంపలపై విపరీతంగా కొట్టారని అన్నారు అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి సిబ్బంది సైతం 30 నిమిషాల పాటు మహేందర్ పై దాడి చేసి కులం పేరుతో దూషించారన్నారు చెవుల నుంచి రక్తం రావడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా రెండు చెవులు కర్ణబేరీలు పగిలిపోయాయని, వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి...





**- ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి...**

చిగురుమామిడి,మే25 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ గ్రామంలో గత వారం రోజులుగా జరుగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డితోపాటు మంత్రి పొన్నం అత్యంత సన్నిహితుడు పొన్నం సత్యం, మంత్రి పర్సనల్ పిఏ కటకం వెంకటరమణలు ఎల్లమ్మ తల్లి దర్శించుకుని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు అమ్మవారికి పట్టు వస్త్రాలను గౌడ సంఘం ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పైడిపల్లి చంద్రయ్య గౌడ్,ఉపాధ్యక్షుడు చిలువేరి శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,మాజీ జెడ్పిటిసి అందే స్వామి,మాచర్ల అంజయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి పైడిపేల్లి వెంకటేష్,మాజీసర్పంచ్ గోలి బాపిరెడ్డి,అందే చిన్నస్వామి,మాజీఉపసర్పంచ్ సాంబారి బాబు,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు మార్క రాజు గౌడ్,మండల కొమురయ్య,ఎనగదుల రాజు,గజ్జల రాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శారిఫంక్షన్ కు ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 25.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ ఆవుల స్వామి కుమార్తె శారి ఫంక్షన్ కు మాజీ ఎంపీపీ చిట్టే డి జనార్దన్ రెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, అరురు సింగల్ విండోచైర్మన్ చిట్టె డి వెంకట్రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులుతుమ్మల శ్రీనివాస్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, అరూరు మాజీ సర్పంచ్ జినకాల దానయ్య వలిగొండ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులుకళ్లెం బాల శంకర్, తదితరులు పాల్గొని ఆశీర్వదించారు,,



# తల్లిదండ్రులను వదిలేసే అంత హీనుడిని కాదు డాక్టర్ దశరథ్

కోదాడ : మే 25 ( తెలంగాణ పత్రిక ) ఉన్నత స్థానంలో ఉన్న తనపై బురద చల్లేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారు.ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండా నుండి వచ్చిన వార్తపై డాక్టర్ దశరథ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారికంగా ఉన్నత స్థానంలో ఉన్న తనపై పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి కనికరం లేని దశరథ కరుణించు అనే శీర్షికతో ఆదివారం ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్షద్వేషాలతో తల్లిదండ్రులతో ఈ ఆరోపణలు చేయించాడు అన్నారు. నేను దుబ్బ తండాలో ఎవరి భూములు అమ్ముకోలేదని తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పడును అందించానన్నారు. అందరూ తల్లిదండ్రుల మాదిరిగానే తన పిల్లలను చదివించడం మూలంగానే డాక్టర్లు అయ్యారని ఎవరికి అన్యాయం చేసి తాను ఉన్నత స్థాయికి ఎదగలేదన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన నేను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అని ఇప్పటికైనా తన తల్లిదండ్రులు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించి చూసుకుంటానన్నారు. సమాజంలో నన్ను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు సిద్ధమేనని వెల్లడించారు.



# లక్ష్మణ చందాలో ధాన్యం లారీ బోల్తా

**- తృటిలో తప్పిన ప్రమాదం**







నిర్మల్ జిల్లా:- ప్రతినిధి లక్ష్మణ చందా మండలంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారు అకాల భారీ వర్షాలతో రైతులు అల్లకల్లోలం అవుతున్నారు తమ గోడును వెళ్ళబోసుకునేందుకు ఎవరి ముందర చెప్పాలో తెలియడం లేదు చూసి చూడని అధికారులు ధాన్యం తడిసి మొలకలు ఎత్తుతున్న వాటిని ఎండబోసి మళ్లీ ధాన్యం బస్తాలలో మరలించి తూకం వేసి లారీలో నింపి పంపుతుండగా ఆకస్మాత్తుగా లారీ బోల్తా పడింది అలాగే లక్ష్మంచందాలో ఇంకా భారీగా రోడ్లపైనే ధాన్యం నిలువ ఉంది రైతులు వర్ణించని విధంగా వారి గోడను వెళ్లబోసుకుంటున్నారు అరచేతులో మొలకెత్తిన ధాన్యం పట్టుకొని రోధిస్తున్నారు ఇలాంటి రోజులు గతంలో ఎన్నడు రాలేవని గత ప్రభుత్వానికి కన్నా నేటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని లారీలు సకాలంలో రావడంలేదని రోజు రోజుకు పెరుగుతున్న వర్షాలకు ఆకాశం మెరువగానే ఉరుమగానే ఒక్కసారిగా రైతులు నిద్రలో లేచి భయభ్రాంతులకు గురవుతున్నారు రాత్రి వేళలో లైట్లు లేకుండా చీకటిలో తమ ధాన్యంపై ప్లాస్టిక్ పత్రాలు కప్పుతు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు రోజు వార్తలు రాస్తున్న రోజు అధికారులు చూస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా గాని ప్రింట్ మీడియా కానీ రాస్తున్న వార్తలు ప్రతి పత్రికలో చూస్తున్న అధికారులు అటు వ్యవసాయ అధికారులు గానీ ఇటు రెవెన్యూ అధికారులు కానీ ఏ ఒక్క అధికారులు కూడా రైతుల వద్దకు వచ్చి తమ పరిస్థితిలను తెలుసుకునే నాధుడే లేదని రైతులు వాపోతున్నారు దయచేసి ఇకనైనా మా గోడును చూడండి అని తగిన న్యాయం చేయండి అని పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ స్పందించమని వేడుకుంటున్నారు

# ఈ సెట్లో రంగజపేట వాసికి సీట్ లభ్యం

కామారెడ్డి ,మే 25,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ప్రభుత్వం ప్రకటించిన ఈసెట్ ఫలితాలలో కామారెడ్డి జిల్లా రంగంపేట గ్రామానికి చెందిన హరి ప్రియ ఠాగూర్ ఇంజనీరింగ్ సెకండ్ ఇయర్ లో ఉచిత సీటు సంపాదించారు వెయ్యిలోపు రాష్ట్ర ర్యాంకు ఉన్నవారికి మూడు లక్షల నాలుగు లక్షల ఫీజు ఉన్న ప్రభుత్వం చెల్లిస్తుంది ప్రైవేట్ కాలేజ్ అయినా గవర్నమెంట్ కాలేజ్ అయినా ఉచిత సీటు సంపాదించిన హరి ప్రియకు కృతజ్ఞతలు



# వీణవంక తహశీల్ ఆఫీసులో.. మళ్ళీ మొదలైన అవినీతి బాగోతం..

**- రేషన్ కార్డుల మార్పుల, చేర్పులకై పైసల్ వసూల్...**




వీణవంక ప్రతినిధి,మే25( తెలంగాణ పత్రిక).వీణవంక మండల కేంద్రంలో గత సంవత్సరం క్రితం ఓ ఫ్లాటు అక్రమ పట్టా విషయంలో ఇద్దరు అధికారులు సస్పెండ్ కాగా, సిబ్బందిని పూర్తిగా ట్రాన్స్ఫర్ చేసిన సంగతి పాఠకులకు విధితమే.. కానీ, ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన లో భాగంగా ఆరు గ్యారెంటీల అమలులో నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయగా, మార్పులు, చెరుపుల కోసం, ఆన్లైన్, ఆఫ్లైన్ లో స్వీకరించడం జరిగింది. కానీ, ప్రైవేట్ వ్యక్తుల దందా తో మళ్లీ తహసిల్దార్ కార్యాలయంలో వసుల్ల దందా కు శ్రీకారం చుట్టారు. కొత్త రేషన్ కార్డ్ దరఖాస్తు దారుల నుండి 1000 రూపాయల నుండి 4000 రూపాయి చేస్తున్నట్లు దరఖాస్తుదారులు గుసగుసలాడుతున్నారు. ఈ ప్రక్రియలో ఓ ఉన్నత అధికారి,ఓ జూనియర్ అసిస్టెంట్,ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఓ ప్రైవేటు వ్యక్తితో కుమ్మక్కై గత 15 రోజులుగా వసూలు పాల్పడుతున్నారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. డబ్బులు ఉన్నవారు త్వరగా మార్పులు చేర్పు చేయించుకుంటున్నారని, డబ్బులు లేని వారి పరిస్థితి ఏందని, తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తూ.. పేదవాడిని ఆదుకునే నాధుడే లేడా అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే ప్రజా పాలన పెట్టిందని, కానీ అధికారులు ఇదే అదునుగా తీసుకొని వసూళ్లకు పాల్పడడం న్యాయమా..? అని తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా వీణవంక తహసిల్దార్ కార్యాలయంలో మళ్లీ మొదలైన వాసుల దందాలు ఆపాలంటే, మరో మారు సిబ్బందిని ప్రక్షాళన చేయాల్సిందేనని, నిఘా వర్గాలు తెలుపుతున్నాయి.

# ఈ సెట్ లో రాష్ట్రస్థాయి 13వ ర్యాంక్

పాలకుర్తి మే25(తెలంగాణ పత్రిక)పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి వ్యవసాయ కుటుంబం కు చెందిన మాచర్ల సరస్వతి సదానందం ల ప్రథమ పుత్రుడు మాచర్ల గణేష్ ఆదివారం విడుదలైన ఈ సెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంక్ 08,ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 13 సాధించి గూడూరు కీర్తిని చాటాడు, మాచర్ల గణేష్ కుటుంబన్ని స్థానిక అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# హెూటల్లు యాజమాన్యలు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

బోథ్, మే 25,తెలంగాణ పత్రికసోనాల మండల కేంద్రంలో ని ధాబా లో చెడిపోయిన ఆహార పదార్థాలను ప్రజలకు అమ్మతున్న హెూటల్ యాజమాన్యనికి సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ శ్రీధర్ మెమో ఇచ్చి వారిని హెచ్చరించినట్లు తెలిపారు. వంట గది,పరిసరాలను శుభ్రంగా ఉండాలని, హెూటల్ నడపడానికి సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని వారంరోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోనిఆహార విక్రయ వ్యాపారస్తులు అందరూ కూడా తప్పనిసరిగా ఎఫ్ ఏ ఎస్ ఎస్ ఐ లైసెన్సు తప్పని సరిగా తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసినట్లయితే అండర్ సెక్షన్ 31 యాక్ట్ 2006 ప్రకారము 5 లక్షల రూపాయల దాకా జరిమానా విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు అలాగే వంటలలో నిషేధిత పదార్థాలను ఎవ్వరు కూడా వాడకూడదు. పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని తెలిపారు.



# ఇచ్చోడ మండలంలో నకిలీ విత్తనాల హల్ చల్

**- 39 నకిలీ విత్తన ప్యాకెట్లు స్వాధీనం.**
**- అమాయక ప్రజలు రైతులే టార్గెట్ గా విత్తనాలు అమ్ముతున్న వ్యక్తులు.**
**- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్.**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 25 :-నకిలీ విత్తనాలను ఆదిలాబాద్ జిల్లాలో పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పడి ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తుందని అందులో భాగంగానే అంటే 24.05.2025 సాయంత్రం 7.00 గంటలకు, భగత్ రమేశ్ కుమార్ ఎస్/ఓ. భగత్ నామదేవ్, వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: మండల వ్యవసాయ అధికారి, చిరునామా: ఆర్ %డ% బి గెస్ట్ హౌస్, విద్యానగర్, ఆదిలాబాద్ నివాసమైన వారు ఇచ్చట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా 24.05. 2025 మధ్యాహ్నం 5.00 గంటల సమయంలో విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా పోలీసు శాఖ బృందం జాధవ్ గజానంద్ ఇంటిపై దాడి నిర్వహించగా, అక్కడ తొమ్మిది తిలక్ 5జీ నకిలీ విత్తన ప్యాకెట్లు కనుగొన్నారు. నకిలీ విత్తనాల విక్రయంపై అడగగా, జాధవ్ గజానంద్ నకిలీ విత్తనాలు కోకస్మన్నూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు విక్రయించినట్లు వెల్లడించారు.అనంతరం టాస్క్ ఫోర్స్ బృందం జాధవ్ గజానంద్‌తో కలిసి కోకస్మన్నూర్ గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. విచారణలో ఆ ఇద్దరు వ్యక్తుల వివరాలు ఇలా ఉన్నాయి:

1. కె. శివ కుమార్ ఎస్/ఓ భోజన్న, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు %-% ఇతనిది 06 విక్రాంత్-44 నకిలీ విత్తన ప్యాకెట్లు (మొత్తం 27 నకిలీ విత్తనాలు, అంచనా విలువ రూ. 32,400/-).
2. కొతపల్లి రవీందర్ ఎస్/ఓ నర్సింలు, వయస్సు: 32 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు %-% ఇతనిది 12 విక్రాంత్-44 నకిలీ విత్తన ప్యాకెట్లు.

తరువాత జాధవ్ గజానంద్‌ను మరింతగా ప్రశ్నించగా, అతను ఈ నకిలీ విత్తనాలను ఆదవ్ రవికాంత్ ఎస్/ఓ గంగాధర్, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఆరే మరాఠా, నివాసం: ముక్రా-బి (తప్పించుకున్నాడు) వద్ద నుండి కొనుగోలు చేసి రైతులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, ఆదవ్ రవికాంత్ మహారాష్ట్ర నుండి నకిలీ విత్తనాలను తీసుకువచ్చి, జాధవ్ గజానంద్ ద్వారా అమాయక రైతులకు విక్రయిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నలుగురిపై ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయిందని తెలిపారు. అమాయక రైతులు మరియు ఆదివాసి రైతులను కాపాడడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తన మాఫియాను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమాచారం ఉన్న టాస్కోఫోర్స్ సిఐ 8712659965 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు సంప్రదించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. రైతులకు సూచనలు ఇస్తూ డీలర్ల వద్ద, గుర్తింపు పొందిన దుకాణాల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్, ఎక్స్పైరీ డేట్, తయారీ డేట్ ఉంటాయని అదేవిధంగా వ్యాపారి వద్ద నుండి బిల్లును తీసుకోవాల్సిందిగా సూచించారు. రైతులెవ్వరు కూడా లూస్ విత్తనాలను కొనకుండా ఉండడం శ్రేయస్కరమని సూచించారు. ఎలాంటి అనుమానం ఉన్న జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# తెలంగాణ పత్రిక కథనానికి స్పందన

వేములవాడ రూరల్, మే, 25, తెలంగాణ పత్రిక. తెలంగాణ పత్రిక లో ప్రమాదకరంగా మర్రిపల్లి బ్రిడ్జి అనే వార్త ప్రచురితం కాగా హుటాహుటిన అధికారులు.మర్రిపల్లి వంతెన పరిసరాల్లో తాత్కాలిమరమ్మత్తు లు చేపట్టారు.వేములవాడ రూరల్ మర్రిపల్లి గ్రామం లో వంతెన వద్ద రహదారి అసంపూర్తి పనులపై తెలంగాణ పత్రిక కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. తాత్కాలిక మరమ్మత్తులను చేపట్టినందుకు మర్రిపల్లి గ్రామ ప్రజలు, వేములవాడ కోరుట్ల రవాణా దారులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.మర్రిపల్లి వంతెన రహదారి అనేక గ్రామాలకు ముఖ్యమైన సంబంధ మార్గంగా ఉండటంతో, గత కొన్ని వారాలుగా ఈ ప్రాంత ప్రజలు తీవ్ర రవాణా సమస్యలు ఎదుర్కొంటున్నారు. పరిష్కార చర్యల్లో వేగం పెంచి, శాశ్వత రహదారి నిర్మాణానికి పునాది వేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి...

**- పెద్దరాంపురం లో అలుముకున్నా విషాధచాయలు.**



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /కొణిజర్ల మే 25ఆనారోగ్యంతో బాధపడుతున్న పెద్ద కూతురు ని వైద్యం కోసం ఖమ్మం హస్పిటల్ పరీక్షలు చేయించి హస్పిటల్ ల్లో అడ్మిషన్లో ఉండాలని వైద్యులు సూచించడంతో వెంట తీసుకొని వెళ్లిన డబ్బులు అయిపోవడంతో తిరిగి డబ్బులు కోసం ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరి వెళుతుండగా కొణిజర్ల పోలీసు స్టేషన్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు.ఈసంఘటన ఆదివారం కొణిజర్ల పోలీసు స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెద్దరాంపురం గ్రామానికి చెందిన ఇనుపనూరి నాగేశ్వరరావు 33 పెద్ద కూతురు ప్రియ ఆనారోగ్యానికి గురౌవడంతో ఖమ్మంలో ఓ ప్రవేట్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లాడు పరీక్షలు నిర్వహించిన వైద్యులు హస్పిటల్ ల్లో ఉండాలని సూచించడంతో డబ్బులు కోసం ఇంటికి తిరిగి వస్తుండగా మధిర డిపో కి చెందిన బస్సు మధిర నుంచి ఖమ్మం వెళుతుండగా ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుంచి ఇంటికి వెళుతున్న నాగేశ్వరరావు ని బస్సు ఎదురుగా ఢీకొనడంతో నాగేశ్వరరావు తల నుజ్జునుజ్జు అయి సంఘటన స్థలంలోనే ప్రాణాలు విడిచాడు. మ్రుతుడు నాగేశ్వరరావు కి భార్య సుష్మా ,ప్రియ, ప్రసన్న లు అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. నాగేశ్వరరావు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.కుటుంబానికి పెద్దదిక్కైనా నాగేశ్వరరావు మరణించడం తో భార్య పిల్లలు కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. నాగేశ్వరరావు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# గ్రామ పాలన అధికారుల పరీక్ష విజయవంతం

**- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 25 (తెలంగాణ పత్రిక): గ్రామ పాలన అధికారుల పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. ఆదివారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్ష కేంద్రంను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. పరీక్ష గదులలో అభ్యర్థుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థుల పరీక్ష రాయడానికి ఎలాంటి ఇబ్బంది కలుగుకుండ చూసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పాలన అధికారుల పరీక్ష విజయవంతంగా నిర్వహించడం జరిగిందని 144 అభ్యర్థులకు గాను 14 మంది అభ్యర్థులు గైర్హాజర్ అవగా 130 మంది పరీక్ష వ్రాసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, సిద్దిపేట అర్బన్ తహసిల్దార్ సలీం మియా తదితరులు ఉన్నారు.

# గుండెపోటుకు గుర్రై కాంగ్రెస్ నాయకుడు మృతి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 25)బీ మధిర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల %ంఓ% సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు (52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుంచి కింద పడినట్లు సమాచారం. దీనిని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. తొలుత మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారు మధ్యాహ్నంలోగా మధిరకు రానున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ సంతాపం దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకట రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్లసత్యంబాబు, అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే పార్టీకి చెందిన నాయకులు శీలం వెంకటరెడ్డి, మిరియాల కాశి, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, కొన దనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

# బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ...

**- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి**
**- తెలంగాణ రాష్టంలో బాలల పరిరక్షణ కోసం నిరంతర కృషి**
**-మహిళల భద్రతయే పోలీసు మొదటి ప్రాధాన్యత జిల్లా ఎస్పీ**
**- బాలల సంరక్షణకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 ఆదివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీమతి సీతా దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ గార్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ తో కలిసి బాలల సంరక్షణ పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్చైర్మన్, శ్రీమతి సీతాదయాకర్ రెడ్డి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యురాలు బండి అపర్ణ గార్లు మాట్లాడుతూ.. 2005 సంవత్సరంలో బాల కార్మికుల నిషేధం నియంత్రణ చట్టం 1986 లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పిల్లలకు ఆరోగ్యంగా సురక్షితమైన వాతావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యా జ్ఞానం అందించడం బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పిల్లల శ్రేయస్సు సమాజం యొక్క శ్రేయస్సనీ, ముఖ్యంగా బాలలను రక్షించడంతో బాటు గౌరవించాలని, వాటిని కాపాడే అధికారాలు కమిషన్ కు ఉంటాయని అని తెలిపారు. అంతేకాక వనపర్తి జిల్లాల్లో బాలలకు అందుతున్న విద్య గురించి సీతా దయాకర్ రెడ్డి తోటి సభ్యురాలు బండి అపర్ణతో అడిగితెలుసు కున్నారు. అంతేకాక ఫోక్సో చట్టం అమలు తీరు, బాధితులకు అందుతున్న పరిహారం వంటి విషయాలను ఆమె సభ్యురాలు అపర్ణతో ఏకాంతంగా రెండు గంటల పాటు జరిగిన ముఖాముఖి చర్చలో చర్చించుకున్నారు. బాలల పరిరక్షణ తెలంగాణ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎక్కడ కూడా బాలలు వెట్టిచాకిరికి గురికాకుండా బాల్య వివాహాలకు, మానసిక రుగ్మతలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బాలల పరిరక్షణ అందరు బాధ్యత అనే సంకల్పంతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు బాలల హక్కులను కాలరాస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాటడుతూ.. బాలల విద్యార్థినిలు భద్రత సంక్షణకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫ పోలీసులనుసంప్రదించాలని,మహిళ భద్రతయే పోలీసుశాఖ మొదటి ప్రాధాన్యతని, వనపర్తి జిల్లాలో బాలల సంరక్షణకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏ హెచ్ టి యు.భరోసా, షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ఎంతో మందిని బాలలను సంరక్షించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ కమిషనర్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు రాష్ట్ర సభ్యురాలు బండి అపర్ణ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌తో దేశ రక్షణ




**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 25 జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాం మారణకాండకు ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అగ్రస్థానంలో దూసుకుపోవడాన్ని ఓర్వలేని ఇస్లామిక్ టెర్రరిస్ట్ రాజ్యాలు కుట్రపూరితంగా పెహల్గాంలో 28 మందిని ఊచ కోత కోసిన ఘటనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లామిక్ టెర్రరిస్టులకు వారికి ఆశ్రయం కల్పిస్తున్న సంస్థలను లక్ష్యం చేసుకుని ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య ద్వారా మే 7 ఉదయం కేవలం 20 నిమిషాల వ్యవధిలో పౌర సమాజానికి విఘాతం కలగకుండా 9 ఉగ్రస్తావరాలను పూర్తిగా నేలమట్టం చేసి వందలాదిమంది టెర్రరిస్టులను అంతమొందించి భారతదేశ రక్షణ వ్యవస్థ యొక్క శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు వారికి మద్దతుగా నిలుస్తున్న బంగ్లాదేశ్ టర్కీ సౌదీ అరేబియా తదితర దేశాల వాణిజ్య ఒప్పందాలను పూర్తిగా రద్దుచేసి వారి ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినేలా చేశాడని పేర్కొన్నారు. నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో తిరంగా ర్యాలీలో పార్టీలకతీతంగా విద్యార్థి యువజన కుల మరియు ప్రజా సంఘాలు రిటైర్డ్ ఆర్మీ జవాన్లు పెద్ద ఎత్తున పాల్గొని దేశ భద్రత విషయంలో దేశ జవాన్లకు నేను సైతం మద్దతుగా అంటూ తిరంగా ర్యాలీలో పాల్గొనడం ద్వారా మన ఐక్యతను పెంచారని కొనియాడారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి లోక్నాథ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం చిత్తారి ప్రభాకర్ గౌని హేమారెడ్డి విశ్రాంత ఆర్మీ జవాన్ల సంఘం వెంకటేశ్వర్ రెడ్డి రత్నాకర్ రెడ్డి కృష్ణారెడ్డి తపస్ ఉపాధ్యాయ సంఘం అమరేందర్ రెడ్డి విష్ణువర్ధన్ చేయూత శ్రీనివాస్ రెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం బోయిల్ల పిచ్చయ్య సూర్యనారాయణ రామ్మూర్తి హిందూ రాష్ట్ర మహాసభ జ్యోతి రమణ బచ్చు రాము కృష్ణ గౌడ్ సామాజిక నాయకులు పోచా రవీందర్ రెడ్డి బులియన్ మర్చంట్ బంగారు అనిల్ అయ్యప్ప ఆలయ కమిటీ ముత్తు కృష్ణ గురుస్వామి స్నేక్ సొసైటీ చీర్ల కృష్ణసాగర్ మెడికల్ అసోసియేషన్ వినోద్ రామన్ గౌడ్ భాషెట్టి శీను కుమారస్వామి సుమిత్రమ్మ తిరంగా ర్యాలీ కో కన్వీనర్ కదిరే మధు ఆగపోగు కుమార్ ఎండి ఖలీల్ అశ్విని రాధ వారణాసి కల్పన మని వర్ధన్ సాగర్ బోయల రాము రాజశేఖర్ గౌడ్ ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.